సమావేశము – IV
వాల్యూము – I
నెం. 2

వెల : రూ. 15-00
12 మార్చి, 2016
శనివారము,
(శక సం. 1937,
ఫాల్గుణం – 22)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభా సమక్షంలో ఉంచిన పత్రాలు | ... | 21 |
| 3. | సభా సమక్షంలో పెట్టిన పత్రాలు | ... | 21 |
| 4. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 21 |
| 5. | ప్రకటన : గవర్నరు ప్రసంగపు నిజప్రతిని సభాసమక్షంలో ఉంచడం గురించి | ... | 21 |
| 6. | గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాన ప్రతిపాదన (ప్రతిపాదించబడినది) | ... | 22 |
| 7. | గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై – చర్చ | ... | 22 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము – రెండవ రోజు)

## శనివారం, మార్చి 12, 2016

**(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR. SPEAKER: Please resume your seats. Now Question Hour. Question No.1562, Minister for Revenue…..

### రైతు రుణమాఫీ పథకం

L.A.Q.No.3 (1562)

Sri Tammannagari Ram Mohan Reddy (Pargi)- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

a) Whether it is a fact that several poor ryots are being harassed by private financiers and money lenders in various areas of the state;

b) If so, whether there are any proposals to safeguard the interest of the said ryots by enacting Debt Relief Act?

MINISTER FOR REVENUE (DEPUTY CHIEF MINISTER)(SRI Md. MAHMOOD ALI):- a) Yes Sir

B) Yes Sir.

శ్రీ టి.రామ్మోహన్ రెడ్డి: అధ్యక్షా, రైతులకు డెట్ రిలీఫ్ యాక్ట్ అమలుచేయాలని గత శాసనసభ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రిగారిని మేము కోరడం జరిగింది. ముఖ్యంగా ఎన్నికల మేనిఫెస్టోలో టిఆర్ఎస్ పార్టీ ఒకేసారి రైతాంగానికి రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, వాయిదాల పద్ధతిని తీసుకువచ్చారు. ప్రతి సంవత్సరం వాయిదాలు ఇవ్వడం మూలంగా రైతాంగం తీవ్ర సంక్షోభానికి గురై ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతోంది. నా నియోజకవర్గంలో సుమారు 25మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. నేను ప్రత్యక్షంగా ఇంటింటికి వెళ్లి వాళ్లను కలవడం జరిగింది. రెండు సంవత్సరాల నుంచి కరువు విలయతాండవం చేస్తున్నది. వర్షాలు పడడం లేదు. ఈ పరిస్థితి వలన ఏకకాలంలో రుణమాఫీ చేస్తే కనీసం వాళ్లు, సంక్షోభం నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నది. అదేవిధంగా వాళ్లకు సంబంధించిన మైక్రోఫైనాన్స్, వడ్డీ వ్యాపారానికి, ప్రభుత్వం నుంచి రుణమాఫీ రానందున బయటనుంచి అప్పులు తీసుకోవడం మూలంగా వాళ్ల తీవ్ర మానసిక సంక్షోభానికి గురవుతున్నారు. కాబట్టి మళ్లీ పంటలు పండే వరకు, రుణమాఫీ కాల పరిమితి పొడగించమని గతంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము కోరడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు గత శాసనసభ సమావేశాలలోనే ఈ యాక్ట్‌ను అమలుచేస్తామని చెప్పారు. కానీ, దానిని ఇంతవరకు చేయలేదు. కాబట్టి కనీసం ఈ శాసనసభ సమావేశాల్లో అయిన యాక్ట్‌ను అమలు చేయాలని కోరుతూ, అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల పేమెంట్స్ కూడా రానందున చాలా మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ రైతాంగాన్ని అదుకోవడానికి వెంటనే వీటన్నింటిని అమలు చేయవలసినదిగా మీ తరపున నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ: అధ్యక్షా, సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి గారు చెప్పిన విషయం వాస్తవం.

ہمارے سی ایم صاحب نے اس سے پہلے بات کی۔غریب کسان money lenders سے بہت پریشان ہیں۔جب بھی ان کو قرض کی ضرورت پڑتی ہے،تو وہ بہت high percentage of interest پر لون لے لیتے ہیں۔اور وہ لوگ ان سے سادے پیپرس پر دستخط بھی لے لیتے ہیں۔ادا کرنے کے لئے وہ لوگ ان کی زمینات کو transfer کر دیتے ہیں اور بہت پریشان کرتے ہیں۔کسانوں کے لئے جس طرح سے بھی سہولت ہو سکے،ہم اس کے لئے اسمبلی کے اسی سیشن میں ایک ایکٹ لے کر آرہے ہیں،ایک بل لے کر آرہے ہیں۔چھوٹے کسان land grabbers اور private money lenders سے جو قرض لیتے ہیں،اس کا ادا کرنا ان کے لئے بہت مشکل ہوتا ہے۔حکومت اس کے لئے اسمبلی کے اسی سیشن میں ایک بل لے کر آرہی ہے۔ان کے معاملہ میں جتنا بھی relief ہو سکے، حکومت ضرور ان کی مدد کرے گی۔

శ్రీ టి.రామ్మోహన్ రెడ్డిః రుణమాఫీ క్రింద ఉన్న చాలా మంది రైతులు చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ ఉపముఖ్యమంత్రి గారి దృష్టికి నేను తీసుకువచ్చాను. ఆ చనిపోయిన రైతు కుటుంబాలకు, వాళ్ల వారసుల పేరు మీద ఈలోన్‌ను కూడా ట్రాన్ఫర్ చేసి దానికి సంబంధించిన భూయాజమాన్య హక్కులు ఏవైతే ఉన్నాయో వాళ్ల పేర్లు కూడా మార్చాలని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. ఇవి కూడా చేయవలసినదిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ ఆలీః అధ్యక్షా, తప్పకుండా చేస్తాము.

## ఉద్యోగ ఖాళీల భర్తీ

L.A.Q.No.4 (1421)

Sri Ryaga Krishnaiah (L.B.Nagar), Sri K.P. Vivekan and (Quthbullapur), Sri Sandra Venkata Veeraiah (Sathupalli), Sri S. A. Sampathkumar (Alampur), Sri Ajay Kumar Puvvada (Khammam), Sri Challa Vamshichand Reddy (Kalwakurthi), Sri Tammannagari Ram Mohan Reddy, Sri Uttam Kumar Reddy Nalamada (Huzurnagar), Sri Nallamothu Bhaskar Rao (Miryalaguda), Dr. G. Chinna Reddy (Wanaparthi)- Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that more than one lakh posts are vacant in the State;

b) The number of posts for which notifications has been issued;

c) The time by which the remaining posts will be filled up.

MINISTER FOR FINANCE (SRI ETALA RAJENDER) (DEPUTIZING THE CHIEF MINISTER): a) 56,150 direct recruitment vacancies are reported to the State Government.

b) Government have issued orders for filling up 18,423 direct recruitment vacancies, out of which notifications are so far issued for 14,789 vacancies.

c) Government will notify vacancies from time to time based on requirement of man power with reference to the nature of activities of different departments and also keeping in view of the overall financial implications on the state exchequer.

శ్రీ ఆర్. క్రిష్ణయ్యః అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో సరైన శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా నేను మీకు మనవి చేస్తున్నాను. ఒకవైపు నిరుద్యోగులందరూ కూడా తెలంగాణ వస్తే పెద్దఎత్తున ఖాళీలు వస్తాయని, తమకు ఉపాధి, ఉద్యోగం లభిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకొని అనేక త్యాగాలు చేసి పోరాటాలు చేశారు. కానీ, ఇంతవరకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని బాధపడుతున్నారు. దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ప్రభుత్వ లెక్కలు కూడా చెబుతున్నాయి. కానీ, ప్రభుత్వం మాత్రం 56,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెబుతోంది. అందులో 18423 ఖాళీలను మాత్రమే భర్తీ చేయడానికి ఉత్తర్వులు ఇచ్చారు. మొత్తం పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటి? రెండు లక్షల పోస్టులు కూడా మంజూరైన పోస్టులే, బడ్జెట్‌లో ఉద్యోగుల జీతభత్యాల క్రింద కేటాయించడం జరిగింది. వాటిని భర్తీ చేయడం వలన ప్రభుత్వానికి అదనంగా భారం కూడా పడదు. ఈ పోస్టులను భర్తీ చేయకపోతే ప్రభుత్వానికి బడ్జెట్ మిగులుతుందే తప్ప, ఖర్చయ్యేదేమి లేదు. కాబట్టి పోస్టులు భర్తీ చేయవలసిన అవసరం ఉన్నది. గ్రూప్2 పోస్టులకు 5,70,000 దరఖాస్తులు వచ్చాయి. కేవలం 439 పోస్టులు 5డిపార్టుమెంట్ల నుంచి ఇచ్చారు. సాధారణంగా 18 డిపార్ట్‌మెంట్లలో 3,500పైగా ఖాళీలు ఉన్నాయి. ఆ పోస్టులు ప్రభుత్వానికి అవసరం. డిప్యూటి తహాశీల్దార్ పోస్టు, అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ పోస్టు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వంటి అనేక పోస్టులు ప్రభుత్వానికి ఆదాయాన్ని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి చేసేవే. ఈ గ్రూప్2 పోస్టులను భర్తీ చేయమని చాలా ప్రభుత్వ డిపార్టుమెంట్లు ప్రభుత్వానికి లేఖలు పంపించారు. కానీ, ఆర్థిక శాఖలో ఆ ఫైల్ పెండింగ్‌లో ఉన్నది. ఈ పోస్టులు చాలా అవసరం కాబట్టి ఈ పోస్టులను వెంటనే భర్తీ చేయవలసినటువంటి అవసరం ఉన్నది. రెండవది డిఎస్సీ పోస్టులు, టీచర్ పోస్టుల గురించి 5లక్షల మంది బిఇడి, టిఇడి, టిఇటి, ప్రొఫిటన్ డ్రాయింగ్ టీచర్, లాంగ్వేజ్ పండిట్ చేసినటువంటి వాళ్లు చాలా కాలం తరబడి వేచి ఉన్నారు. వేల రూపాయలు పెట్టి కోచింగ్‌లు తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఈ పోస్టులను కూడా భర్తీ చేయడం లేదు.

**10.10 ఉ.** ఒకవైపు నిరుద్యోగ కోణంలోనే కాకుండా సమాజ హితం కోణంలో కూడా చూడవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ స్కూల్సులో డ్రాపవుట్సుకు కారణాలేమిటంటే. ఇంగ్లీషు, లెక్కలు, లాంగ్వేజెస్‌కు సంబంధించిన టీచర్ పోస్టులు ఖాళీలున్నాయి. అసెంబ్లీ ప్రారంభమైన రోజే 24వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీలున్నాయని అన్నారు. ఈ సంవత్సరం అనేక స్కూల్సులో పోస్టులు ఖాళీలు అయ్యాయి. మోడల్ స్కూల్సులో, రెసిడెన్సియల్ స్కూల్సులో, ఎయిడెడ్ స్కూల్సులో కూడా ఖాళీలున్నాయి. దాదాపు మొత్తం

40 వేల పైగా టీచరు పోస్టులు ఖాళీలున్నాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. రేషనలైజేషన్ పేరు మీద కొన్ని స్కూల్సును మెర్జ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మధ్యతరగతి పిల్లలు చదువుతారు. డిఎస్‌సి పోస్టులకు నోటిఫికేషన్ వేయలేదు. ఏదైనా ఇబ్బంది ఉంటే టెట్‌తో సంబంధం లేకుండా డిఎస్‌సి నోటిఫికేషన్ వేయండి. తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో ఆ విధంగా నోటిఫికేషన్ జారీ చేశారు.

టీచర్ పోస్టులు భర్తీ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచాలంటే ప్రభుత్వ పాఠశాలల్లోని పోస్టులు భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఇది ప్రజాసంబంధమైనది. ప్రజల అభిప్రాయాలను మీరు వినాలి. ఇది నిరుద్యోగ సమస్య. ప్రధానంగా తెలంగాణ పోరాటం అంతా నిరుద్యోగ సమస్య మీద జరిగింది. ఈ రోజు నిరుద్యోగులు ఉద్యమాలు చేస్తున్నారు. దీని మీద అవసరమైతే డిబేటు పెట్టండి. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. గ్రూప్ 1 అంటే కమల్‌నాథన్ కమిటీతో సంబంధం ఉంది. ఒప్పుకుంటాము. గ్రూప్–3కి, గ్రూప్–4కి ఏమి ప్రాబ్లమ్ ఉంది? జూనియర్ లెక్చరర్స్‌కి ఏమి ఉంది? కానిస్టేబుల్సు పోస్టులకు సరిపడా నోటిఫికేషన్ వేయలేదు. కానిస్టేబుల్ పోస్టులు 18000 పోస్టులు ఉన్నాయని డిజిపిగారు చెప్పినట్లుగా పేపర్‌లో వచ్చింది. కాని 9000 పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చారు. ఎస్ఐ పోస్టులు 1600 ఉన్నాయి, కాని 500 పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చారు. చాలా పోస్టులున్నాయి. కాబట్టి నిరుద్యోగుల సమస్యల మీద చర్యలు తీసుకోవాలి. మొత్తం పోస్టులు భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: 1969లో అధ్యక్షా, తెలంగాణ ఉద్యమ ప్రస్థానమే నియామకాల ప్రస్థానం అని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు పదే పదే 20 నెలల కాలంలో ఎన్ని ఖాళీలున్నాయి? వివరాలు ఖచ్చితంగా పంపమని చెప్పి అనేక సందర్భాలలో మమ్ములను ఆదేశించడం జరిగింది. దాని ప్రకారం రాష్ట్రం ఏర్పాటు అయిన నాటికి కాంట్రాక్టు ఉద్యోగాలు, గౌరవ వేతన రూపంలో ఉన్న ఉద్యోగాలు, పర్మినెంట్ ఉద్యోగాలు అన్నీ కలిపి తెలంగాణకు వారసత్వంగా వచ్చిన ఉద్యోగాలు మొత్తం 5 లక్షలు. అందులో 523670 ఉద్యోగాలలో మనకు ఆల్‌రెడీ 435940 మంది ఉన్నారు. 107740 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అన్ని డిపార్ట్‌మెంట్లలో ఉన్న ఖాళీ పోస్టుల జాబితాను పంపమని ముఖ్యమంత్రిగారు పదే పదే ఆదేశించినప్పుడు కేవలం మాకు 56150 మాత్రమే పోస్టులు ఖాళీలున్నాయని ప్రతిపాదన పంపించారు. అవి కాకుండా కార్పోరేషన్‌లలో సింగరేణి, ఆర్‌టిసికి కూడా పంపడం జరిగింది. దానిలో తక్షణమే చేయగలిగేవి వెంటనే చేస్తున్నాము. 3950 ఉద్యోగాలు ఆర్‌టిసిలో పర్మినెంట్ చేయడం జరిగింది. సింగరేణి కార్పొరేషన్‌లో 4500 ఉద్యోగాలు రిక్రూట్ చేయడం జరిగింది. 18423 ఉద్యోగాలకు పర్మిషన్ ఇస్తే ఇప్పటి వరకు 14789 ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు జారీ అయి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ మొదలైంది. వారన్నట్టుగా తెలంగాణ ప్రభుత్వం ఈ ఖాళీలుండడం వల్ల డబ్బులు మిగుల్చుకోవడం కోసమనే ఆరోపణ సత్యదూరమైంది. అది వాస్తవం కాదు.

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు గవర్నమెంట్ పరంగా కాకుండా నూటికి తొంబై అయిదు శాతం ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రయివేటు సెక్టారులో ఉంది. కాబట్టి దానికోసం ఏమి చేస్తున్నామో వారికి ఇప్పటికే అర్థం అయి ఉంటుంది. డబ్బుల కోణమనే కాకుండా మానవీయ కోణంలో మానవ సంపదను గొప్పగా ఉపయోగించుకోవాలి ప్రభుత్వపరమైన పాలన ప్రజలకు చేరువ చేయాలి. పారదర్శకత పెంచాలని తప్ప డబ్బుల కోణంలో తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేయదు. రకరకాల రెసిడెన్షియల్ స్కూల్సులో 2744 ఉద్యోగాల కోసం పర్మిషన్ ఇచ్చాము. మొత్తం రకరకాల రెసిడెన్షియల్ స్కూల్సు అన్నిటిలో (గిరిజన కార్పోరేషన్ క్రింద ఉన్నా, ఎస్‌సి డెవలప్‌మెంట్ క్రింద ఉన్నా, మహాత్మ జ్యోతిరావు పూలే క్రింద ఉన్నా, మోడల్ స్కూల్సు మొదలైన వాటిలో) రేషనలైజ్ చేసుకొని ఎన్ని అవసరాలుంటే అన్ని అవసరాల కోసం ఇప్పటికే ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. సభ్యులు పదే పదే ఆరోపణలు చేయడమనే పద్ధతి కాకుండా నియామకాలలో బ్యాన్ ఉన్న ప్రభుత్వం దాన్ని ఎత్తివేసి నియామకాలు చేస్తుంటే ఆరోపణలు చేయడం తగదు. తప్పకుండా అన్ని ఖాళీలను సంవత్సరం లోపల పూర్తి చేసే బాధ్యత తీసుకున్నాము. దానికి మైనారిటీ వెల్ఫేర్ స్కూల్సు 70 ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ అన్ని స్కూల్సు ఏర్పాటు చేయలేదు. అంతే మొత్తం సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో గొప్పగా నడుస్తున్న స్కూల్సు స్థానంలో ఇంకొన్ని కొత్త స్కూల్సును ఏర్పాటు చేయాలని చూస్తున్నాము. ప్రయివేటు పరమైన విద్యను గవర్నమెంట్ పరంగా విద్యను అందించి స్ట్రెంగ్తెన్ చేయాలని చూస్తున్నాము . తెలంగాణ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఆర్. కృష్ణయ్య: గౌరవ మంత్రిగారు ఖాళీలు భర్తీ చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉందని చెబుతున్నారు. దానిని మేము వెల్‌కమ్ చేస్తున్నాము. గ్రూప్–2లో 18 క్యాటగిరీ పోస్టులున్నాయి.

కాని 5 క్యాటగిరీలలో 439 పోస్టులకే నోటిఫికేషన్ వేశారు. ఇంకా రెవిన్యూ శాఖ, వెల్ఫేర్ శాఖలలో రకరకాల పోస్టులు కావాలని ఆర్థిక శాఖకు వ్రాశారు. ఎవిఎస్‌డబ్ల్యు, డిప్యూటీ తహశీల్దార్‌లు మొదలైన పోస్టులు కావాలని వ్రాశారు. అన్ని డిపార్ట్‌మెంట్సులో ఖాళీలున్నాయి. వాటిని భర్తీ చేయకుండా ఆర్థిక శాఖలో పెండింగు పెట్టారు. డైరెక్టు రిక్రూట్‌మెంట్ కోటాలో 30 శాతం పోస్టులు వస్తాయి. అవి ఎగ్జిక్యూటివ్ పోస్టులు. ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చే పోస్టులు. వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలేమిటి? డిఎస్‌సి గురించే నోటిఫికేషన్ వేస్తామంటూ జాప్యం చేస్తున్నారు. ఇప్పటికి 21 నెలలు గడిచాయి. విద్యార్థులు అందరూ రోడ్డు మీద ఉన్నారు. ఎంతో మంది గౌరవ శాసనసభ్యులున్నారు. వారంతా తమ తమ నియోజక వర్గాలకు వెళితే డిఎస్‌సి నోటిఫికేషన్ ఏమైందని, అన్ని పోస్టులు ఎప్పుడు ఫిలప్ చేస్తారని అడుగుతున్నారు. ప్రభుత్వంలో ఎక్కడ లోపం ఉంది? వాటిని శోధించి ఎలాంటి మార్పులు చేయాలనే ఆలోచన చేసి త్వరగా రిక్రూట్‌మెంట్ చేయాలని కోరుతున్నారు. మొదటి సమావేశంలో 107600 పోస్టులు ఖాళీలున్నాయని, ఒక నెలలో భర్తీ చేస్తామని చెప్పారు. ఇప్పటికి 21 నెలలు గడిచాయి. అసెంబ్లీలో ఒక్క సీటు ఖాళీ అయితే ఆరు నెలల్లో భర్తీ చేస్తున్నాము. ఆ విధంగా ఉద్యోగాలలో కూడా అటువంటి చట్టం తేవాలి. ఉద్యోగాలలో వచ్చే ఖాళీలను కూడా ఆరు నెలల్లో పోస్టులు భర్తీ చేస్తామని చట్టం చేయవలసిన అవసరం ఉంది. శాసనసభలో ప్రభుత్వం తప్పని సరిగా నిరుద్యోగులకు స్పష్టమైన హామీ ఇవ్వాలి. గ్రూప్–2లో ఎన్ని ఖాళీలున్నాయి? అవన్నీ భర్తీ చేయాలి. ఇంటర్వ్యూలు తీసి వేయమని ఎన్నో రోజులు పోరాటం చేశాము. తీసివేస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంలో నరేంద్రమోడీగారు కూడా చెప్పారు.

**10.20 ఉ.** గ్రూప్.2 పోస్టులకు మళ్లీ ఇంటర్వ్యూ సిస్టమ్‌ని పెట్టారు. అవినీతిని అరికట్టాలని గతంలో ఇంటర్వ్యూలను తీసివేశారు. గ్రూప్. 1 పోస్టులకు తప్ప అన్ని పోస్టులకు ఇంటర్వ్యూలు తీసి వేశారు. అన్ని పోస్టులను భర్తీ చేయవలసిందిగా అడుగుతున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

గ్రూప్.2 పోస్టుల విషయంలో, డీఎస్‌సి విషయంలో ప్రభుత్వానికి ఆర్థిక భారం పడదు. కాబట్టి పూర్తి స్థాయిలో మొత్తం పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య : అధ్యక్షా, ఆర్థిక శాఖ 2,54,000 పోస్టులను భర్తీ చేయాల్సిందిగా తేల్చి ప్రభుత్వానికి పంపించిన విషయం వాస్తవమేనా? ఇప్పటివరకూ ఏ శాఖలో, ఎన్ని ఖాళీలను మీరు గుర్తించారు? డీఎస్‌సికి సంబంధించి ఇరవై నెలల నుండి నిరుద్యోగ యువకులు ఎదురుచూస్తున్నారు. ఎప్పటి లోగా డీఎస్‌సి నియామకాలకు సంబంధించి స్పష్టమైన తేదీని మీరు ప్రకటించబోతున్నారు.

శ్రీ ఎస్.ఏ. సంపత్‌కుమార్ : అధ్యక్షా, పవిత్రమైన మన తొలి తెలంగాణ శాసనసభలో మనందరం, నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో మహోన్నత ఉద్యమం ద్వారా ఈరోజు శాసనసభలో కూర్చున్నాము. నియామకాల గురించి పెద్దఎత్తున స్పందన రావడం వల్ల, విద్యార్థులు, యువకులు పెద్దఎత్తున ఉద్యమం చేసిన విషయాన్ని గ్రహించిన తల్లి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని మనకు అందిస్తే ఈరోజు మనం సభలో ఉన్నాము. ఎన్నికల ముందు ఇంటికొక ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు, ఇప్పటికీ రెండు సంవత్సరాలు అయ్యింది. నేను కూడా ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థినే. నేనూ పీహెచ్‌డి చేస్తున్నాను. నా తోటి విద్యార్థులు లక్షల మంది ఉద్యమం చేస్తే మనం ఈరోజు శాసనసభలో కూర్చోగలిగాము. ఇంటికొక ఉద్యోగం అన్నారు. నిన్ననే టీఎస్‌పీఎస్‌సి ఛైర్మన్ on behalf of Government స్టాటిస్టిక్స్ ఇచ్చారు. ఫైనాన్స్ మినిస్టర్ గారు చెబుతున్నదానికి, టీఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ గారు ఇచ్చిన వివరాలకు పొంతన లేదు. ఫైనాన్స్ మినిస్టర్ గారు చెబుతున్న లక్ష ఉద్యోగాలకు, వేకెన్సీలున్న రెండు లక్షల ఉద్యోగాలకు ఏ మాత్రం పొంతన లేదని యువకులు ఆందోళన చెందుతున్నారు. ఏ పత్రికలో చూసినా, మీడియాలో చూసినా వేలాది మంది యువకులు, నిరుద్యోగులు రోడ్డు మీదకి వస్తున్నారనే కథనాలను మనం వింటున్నాము. మనందరం ప్రజాప్రతినిధులు. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని వేకెన్సీలున్నాయో గ్రహించండి. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో, ప్రతి హయరార్కీలో ఏఈ, డీఈ ఆవిధంగా టాప్ టూ బాటమ్ చాలా వేకెన్సీలున్నాయి. క్లియర్‌గా పబ్లిక్ డొమెయిన్‌లో లిస్ట్ ఉంది. అయినప్పటికీ ఇంకా వివరాలు తెప్పించుకుంటున్నామని, ఫిగర్స్‌లో క్లారిటీ లేదని డొంకతిరుగుడు సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు. యువకుల్లో, విద్యార్థులలో ఆవేశం కట్టలు తెంచుకొని ఉగ్రరూపం దాల్చకముందే ప్రభుత్వం దయచేసి సరైన రీతిలో స్పందించాలి. లెక్కలు పూర్తిగా తెలియకముందే ఆ రోజు రెండు లక్షల ఉద్యోగాలు అని ఎట్లా అన్నారు. ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని అన్నారు. స్టాటిస్టిక్స్ ఉన్నాయి. క్లారిటీ తీసుకొని వీలైనంత

త్వరగా మిగిలిన పోస్టులను భర్తీ చేసి యువకులను, విద్యార్థులను ఆదుకోవలసిన కనీస బాధ్యత ప్రభుత్వం పైన ఉందని మనవి చేస్తున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

డా.జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగినటువంటి రెండవ సమావేశంలో ఆర్థిక మంత్రి గారు ఇచ్చినటువంటి సమాధానం నా చేతిలో ఉంది. తెలంగాణ రాష్ట్రానికి 5,23,678 పోస్టులు కేటాయించడం జరిగింది ఇందులో 4,15,931 మంది పనిచేస్తున్నారు, 1,07,744 ఖాళీలున్నాయి అనే మాట సంవత్సరం క్రితం వారు చెప్పడం జరిగింది. ఈరోజు వారిచ్చిన సమాధానంలో కేవలం 56,150 పోస్టులు మాత్రమే రిక్రూట్‌మెంట్‌కు అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. మిగతా 50,000 పోస్టుల సంగతి ఏమిటి? వారు చెప్పిన సమాధానం ప్రకారం 56,150 పోస్టులుంటే, 21 నెలల్లో కేవలం 18,423 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. ఇప్పుడు14,789 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని చెబుతున్నారు. సంపత్ గారు చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నిరుద్యోగ యువకుల పాత్ర గొప్పగా ఉంది. వారి ప్రాణ త్యాగం వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. తెలంగాణ రాష్ట్రం వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగ యువకులు ఎదురు చూశారు. 1,07,744 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలంగాణ సర్వీస్ కమీషన్‌ను ఏర్పాటు చేసుకున్నాము. సర్వీస్ కమీషన్‌కి సభ్యులను కూడా నియమించుకున్నాము, పూర్తిస్థాయిలో సర్వీస్ కమీషన్ ఉన్నప్పుడు ఈ పోస్టులను ఫిలప్ చేయడానికి అభ్యంతరం ఏమిటి? ఇవన్నీ శాంక్షన్డ్ పోస్టులు, ఈ పోస్టులకు మనం బడ్జెట్ కేటాయించుకుంటున్నాము. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి ప్రాంతాలలో చాలా మంది బయట నుండి వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారనే మాట ప్రభుత్వం దృష్టికి వచ్చింది. 1,25,000 పోస్టులు ఇంకా అదనంగా ఉన్నాయి. మొత్తం రెండు లక్షల ముప్పై ఆరు వేల ఖాళీలున్నాయి. ప్రభుత్వం కేవలం 14,789 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పడం సిగ్గుచేటని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. 14 లక్షల మంది చదువుకున్న యువకులు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్‌లో వారి పేర్లను నమోదు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయని అనుకున్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏ మాదిరిగా ప్రతి సంవత్సరం వేకెన్సీలను రెక్రూట్‌చేస్తుందో ఆ విధంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కూడా చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా,

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : కృష్ణయ్య గారూ మీరు కూర్చోండి. మంత్రి గారు రిప్లై ఇవ్వాలి కదా.

10.30 ఉ. శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ప్రభుత్వం ఏర్పడిననాడు ఏం చెప్పామో ఇప్పుడు కూడా అదే చెబుతున్నాము తప్ప తప్పు దోవ పట్టించడానికి కాదని నేను విన్నవిస్తున్నాను. ఆనాడు కూడా ప్రభుత్వపరమైన ఉద్యోగాలు 3,01,289 మాత్రమేనని చెప్పాము, ఇప్పుడు కూడా అదే చెబుతున్నాము. మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్ధేశించి) ఆనాడు ఉద్యోగ నియామకాలు చేయకుండా వేధించిన కారణంగా కాంట్రాక్టు ఉద్యోగుల సంఖ్య 25,589.................

(డా. జి. చిన్నారెడ్డి నుంచి అంతరాయం)

MR.SPEAKER: Chinna Reddy Garu you may send your papers.

శ్రీ ఈటల రాజేందర్ : నేను సమాధానం చెప్పిన తరువాత మరలా మాట్లాడండి. మీరు మరొకసారి క్రాస్‌చెక్ చేసుకోండి.

(డా. జి. చిన్నారెడ్డి నుంచి అంతరాయం)

మీరు ప్రశ్న అడుగుతారని అనుకున్నాను కానీ రాజకీయాలు మాట్లాడతారని అనుకోలేదు. రాజకీయాలు మాట్లాడదామంటే నేనూ మాట్లాడతాను.

( అంతరాయం )

MR.SPEAKER: Let the House complete the business.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, 4,35,948 మందిలో 3,01,289 పర్మినెంట్ ఉద్యోగులున్నారు. అంతే కాకుండా కాంట్రాక్టు ఉద్యోగులు 25, 589 మంది ఉంటే ఈ మధ్య కాలంలోనే కాంట్రాక్టు వ్యవస్థను సవరించి రెగ్యులరైజేషన్ చేసే కార్యక్రమం చేస్తున్న విషయం మీకందరికీ తెలిసిందే.

NMR ఉద్యోగుల సంఖ్య 8,192, అంగన్‌వాడీలు మరియు హోంగార్డులు గౌరవ వేతనం కింద పనిచేస్తున్న వారి సంఖ్య 80,861. దీనికి తోడుగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య 20,017. మొత్తం కలిపితే 4,35,948 అని గతంలో చెప్పాం, ఇప్పుడు కూడా చెబుతున్నాం. తెలంగాణ ప్రభుత్వం నుంచి 56,000 ఉద్యోగాలు ఖాళీలున్నాయని వచ్చిన సమాచారం ప్రకారం ఇంకా సమాచారం రావలసిన అవసరమున్నదని భావిస్తున్నామో అవి కాకుండా గడచిన

20 నెలల కాలంలో ఏయే శాఖలలో ఎక్కడెక్కడ అవసరాలున్నాయో మేం గుర్తించి కొత్తగా 16వేల పైచిలుకు పోస్టులను క్రియేట్ చేయడం జరిగింది.

కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా వేధించింది ఎవరని అడుగుతున్నాను. కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా వేధించిన ఆ ఉద్యోగులకు మా ప్రభుత్వం రూ.6,000/- నుంచి రూ.12,000/- -లకు పెంచింది. గతంలో రూ.8,000/- మాత్రమే చెల్లించి వెట్టిచాకిరీ చేయించుకోగా మా ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ.15,000/-లకు పెంచిన చరిత్ర మాదేనని గుర్తు చేస్తున్నాను. రూ.8,000/- పైచిలుకు జీతం తీసుకుంటున్న ఉద్యోగులకు రూ.17,000/-లకు పెంచిన చరిత్ర కూడా మాదేనని గుర్తు చేస్తున్నాను.

కమల్‌నాథన్ కమిటీ ఉద్యోగుల విభజనకు సంబంధించి పూర్తి స్థాయిలో పనిచేయలేదని అందరికీ తెలుసు. కమల్‌నాథన్ కమిటీ ఉద్యోగుల విభజనకు సంబంధించి త్వరితగతిన పూర్తిచేయాలని అనేకసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని వేడుకున్నాం. గ్రూప్-Iకి సంబంధించి కూడా మేం వేడుకున్నాం. మార్చి నెల చివరి వరకు విభజన కార్యక్రమం పూర్తవుతుందని ఆశిస్తున్నాము. గౌరవ సభ్యులు సీనియర్ శాసనసభ్యులు కాబట్టి పూర్తి వివరాలు తెలుకొని వస్తే బాగుంటుంది. 1,07,000 ఉద్యోగాలు ఖాళీలుంటే మొత్తం డైరెక్ట్ రిక్రూట్‌మెంటు ఉండదు. డిపార్ట్‌మెంటల్‌పరంగా ప్రమోషన్‌లు ఇచ్చినప్పుడు ఆ డిపార్ట్‌మెంటు వారికే ప్రమోషన్‌లు ఇస్తారు తప్ప అన్ని పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంటుతో భర్తీ చేయరనే విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తించాలి. దాదాపు ముప్పై నుంచి నలభై శాతం ఉద్యోగాలు డిపార్ట్‌మెంట్‌పరంగా ప్రమోషన్‌లనిచ్చి భర్తీ చేసుకుంటారు తప్ప మొత్తానికి మొత్తం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేసుకోవడానికి ఆస్కారం లేదు. ప్రభుత్వపరమైన ఉద్యోగ నియామకాల విషయంలో రాజీ లేదని మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయమేమిటంటే MCA, MBA చదివిన విద్యార్థినీ, విద్యార్థులకు కూడా ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్‌ను జనరేట్‌చేసి నిరుద్యోగ యువతను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నది. కాబట్టి ప్రభుత్వాన్ని అభినందించే ప్రయత్నం చేయాలి తప్ప మీరు ప్రభుత్వాన్ని బుల్డోజ్ చేసే ప్రయత్నం చేయొద్దని కోరుతున్నాను.

MR.SPEAKER: Next question …………

(ఈ దశలో గౌరవ సభ్యులు డా.జి.చిన్నారెడ్డి, ఎస్.సంపత్ కుమార్, వంశీచంద్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ఏ.రేవంత్‌రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య గార్లు పోడియం దగ్గరికి వచ్చారు)

MR.SPEAKER: Chinna Reddy Garu you may send your papers. ఇప్పుడు టైం 10.30 అయింది. ప్రతి క్వశ్చన్ గురించి ఇలా సమయం వృథా చేస్తే ఎలాగండీ. మంత్రిగారికంటే ఆర్.కృష్ణయ్య గారు ఎక్కువ సమయం తీసుకున్నారు. నేను ఒక్క సభ్యుడికి మాత్రమే మాట్లాడటానికి అవకాశమిస్తాను.

(ఈ దశలో డా.కె. లక్ష్మణ్ నుంచి అంతరాయం )

డా.కె.లక్ష్మణ్ (మైకు లేకుండా ): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోరుకున్నదే ఉద్యోగాల గురించి.

మిస్టర్ స్పీకర్: లక్ష్మణ్ గారూ ఒక క్వశ్చన్‌కు ముప్పై నిమిషాల సమయం ఇచ్చిన తరువాత కూడా మీరు ఈ రకంగా మాట్లాడటం సరికాదు.

**10.40 ఉ.** శ్రీ ఆర్. కృష్ణయ్య: అధ్యక్షా, ఒక విజ్ఞప్తి. మంత్రి గారు తన సమాధానంలో 1,07,000 ఖాళీల రిక్రూమెంట్ డైరెక్ట్ కోటా కాదనీ చెప్పారు. ప్రమోషన్స్ ఇవ్వడమనేది వాస్తవమే. స్కూల్ అసిస్టెంట్‌కు ప్రమోషన్ ఇచ్చినప్పుడు ఆ ఎస్‌జిటీలో ఖాళీ ఏర్పడుతుంది. పై పోస్టుకు వెళ్లినప్పుడు కింద ఖాళీలు ఏర్పడుతాయి. కేటగిరి మారుతుంది కానీ వేకెన్సీలు మారవు. 1,07,000 పోస్టులను భర్తీ చేయవలసిందే. డిఎస్సీ టీచర్ పోస్టుల గురించి ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం రావడం లేదు. ఈ రోజు 5 లక్షల మంది నిరుద్యోగులు డిఎస్సీ గురించి పోరాడుతున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలవుతోంది. పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక పిల్లలందరూ ఆడుకుంటున్నారు. పేద పిల్లలు చదువుకునే పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోతే పిల్లలు ఎస్ఎస్‌సి పరీక్షలను ఏవిధంగా వ్రాస్తారు, వాళ్లలో స్టాండర్డ్ ఏవిధంగా పెరుగుతుంది. కాబట్టే ఈ రోజు ప్రైవేట్ స్కూళ్లల్లో రోజురోజుకు పర్సంటేజ్ పెరుగుతుంది. గ్రూప్–2 విషయంలో కూడా స్పష్టమైన సమాధానం లేదు. కేవలం 439 వేకెన్సీలను 5 డిపార్టుమెంటుల్లో ఇచ్చారు. దాదాపు 18 డిపార్టుమెంటుల్లో .....

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

( ఈ దశలో సభ్యులు శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన స్థానంలో నిలబడి తనకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ని కోరడం జరిగింది)

మిస్టర్ స్పీకర్: ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మీరు దయచేసి కూర్చోండి . మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తాను.

శ్రీ టి. హరీశ్ రావు : అధ్యక్షా, మీ ద్వార గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ సభ్యులు ఈ విషయంపై డీటేల్డ్‌గా డిస్కషన్ చేయాలనుకుంటే ఇంకో ఫామ్‌లో రమ్మనండి. చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒక గంట సేపు షార్ట్ డిస్కషన్‌ను పెట్టుకొని ఆ అంశాన్ని డిస్కస్ చేద్దాము. ఈ రోజు క్వశ్చన్ అవర్‌లో 10 ప్రశ్నలున్నాయి. మీరు మ్యాగ్నానిమస్‌గా సమస్య యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అరగంట సమయం ఇచ్చారు. ఇంకా 8 ప్రశ్నలు మిగిలి ఉన్నాయి. మిగతా సభ్యులందరూ మాట్లాడటానికి వేచి చూస్తున్నారు. I quote para 50 of page 21: " No discussion shall be permitted during the time for questions under Rule 38 in respect of any question or of any answer given to a question". మంత్రి గారు ఇప్పటికే సమాధానం చెప్పారు. దానిని డిస్కషన్‌గా మలిచే అవకాశం వారికి లేదు. ప్రొటెస్ట్ చెప్పాలనుకుంటే ఒక్క నిమిషంలో చెప్పొచ్చు, వెళ్లొచ్చు. They have right. దీనిని డిస్కషన్ గా మార్చే ప్రయత్నం చేస్తే మేము రెడీగా ఉన్నాము. ఈ రోజు ప్రభుత్వం దేనికి కూడా వెనకకు పోవడానికి సిద్ధంగా లేదు. వాళ్లకి అంతటి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే ఇంకో ఫామ్‌లో రమ్మనండి. Yes, we are ready for discussion. మీరు సభను బుల్‌డోజ్ చేసే ప్రయత్నం కానీ, సభలోని మిగతా సభ్యుల హక్కులని హరించే ప్రయత్నం కానీ, సభ యొక్క రూల్స్, రెగ్యులేషన్స్‌ని పాటించకపోతే ప్రభుత్వం చూస్తు ఊరుకోవడానికి సిద్ధంగా లేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, we are ready for short discussion అని మంత్రి గారు చెప్పారు. దీనినే short discussion లోకి కన్వర్ట్ చేయాలని మిమ్ముల్ని కోరుతున్నాను. 107000 ఉద్యోగాల వేకెన్సీలు ఉన్నాయని ప్రశ్న సంఖ్య 103కి రెండవ శాసన సభ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి గారు సమాధానం ఇచ్చారు. ఇదే మంత్రి గారు ఆరోజు 107744 పోస్టులు ఉన్నాయని, డిపార్ట్‌మెంట్స్ వారిగా వివరాలను శాసనసభలో ప్రవేశపెట్టారు. ఆర్థికశాఖ మంత్రి గారు ఈ రోజున ఆ సంఖ్యని తగ్గించి 56000 వేకెన్సీలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది breach of privilege of the House. వారు ఇచ్చిన జవాబుకే ఈరోజున అంకెలు పూర్తిగా తగ్గించారు. ఈ 56000 ఖాళీల్లో ఈ 20నెలల కాలంలో ఎన్ని పోస్టులను భర్తీ చేశారు. నిజంగా ఎన్ని వేల పోస్టులను భర్తీ చేశారనే విషయాలపై మంత్రిగారిని సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. 56000 పోస్టుల్లో కేవలం 14000పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు. In 20 months you have been able to give notifications for only 14,000 jobs. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రధానంగా .........

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

SRI T. HARISH RAO: No discussion Sir.

మిస్టర్ స్పీకర్ : ఉత్తమ్ కుమార్ గారు మీరు షార్ట్ డిస్కషన్ కావాలనుకుంటే వేరే ఫామ్‌లో రండి.

శ్రీ టి. హరీశ్‌రావు : అధ్యక్షా, వారు క్వశ్చన్ అడిగితే ప్రభుత్వం సమాధానం చెబుతుంది. గవర్నరు ప్రసంగంపై వారికి గంట సమయం ఉన్నది, మొత్తం ఇదే మాట్లాడమనండి. Government is ready, don't deviate. సూటిగా అడగండి సమాధానం చెబుతాము. ఇంకా 8 ప్రశ్నలు ఉన్నాయి. మిగతా ప్రశ్నలు కూడా జరగాలి. మిగతా సభ్యుల హక్కులను కూడా రక్షించాలి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: మేము ఎప్పుడు మాట్లాడాలనే అంశాన్ని గౌరవ శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి గారు చెప్పొద్దని వారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ ప్రశ్నకు ఆర్థిక శాఖ మంత్రి గారు, this is breach of privilege of the House. సెకండ్ సెషన్‌లో ఒక ఫిగర్‌ని ఇప్పుడేమో మరొక ఫిగర్‌ని ఇస్తారు. 21 నెలల్లో ఆ ఫిగర్‌ని కూడా నింపలేకపోయారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నది ఉద్యోగాల కోసమే, ఇంటికో ఉద్యోగమన్నారు, లక్షలాది ఉద్యోగాలన్నారు. ఈ రోజు మీరు లక్షలాది ఉద్యోగాలని చెప్పి తెలంగాణ యువకులను, విద్యార్థులను మోసం చేస్తూ, ఆ ఉద్యోగాలను మీరు భర్తీ చేయకపోవడం పై కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేస్తోంది.

శ్రీ ఈటల రాజేందర్ : మోసం చేసింది ఎవరు? మోసం చేసింది మీరు. 10 సంవత్సరాల పాటు పరిపాలనను కొనసాగించింది, వెలగబెట్టింది మీరే కదా, మీ ప్రభుత్వమే కదా, ఆరోజు మీ ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయలేదు. వెట్టి చాకిరి చేయించుకున్నది మీరే కదా, కాంట్రాక్టు సిస్టమ్‌ని పెట్టింది మీరే కదా, కాంట్రాక్టు ఉద్యోగులను వేధించింది మీరే కదా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కళ్ల నీళ్లు పెట్టించింది మీరే కదా, దొంగే దొంగా దొంగా అని అరిచినట్లుగా ఉంది. ప్రభుత్వం ఎంత కమిట్‌మెంట్‌తో, పారదర్శకంగా ఎన్నెన్ని చేస్తున్నామో తెలిసిన తరువాత కూడా మీరు ఈవిధంగా మాట్లాడం తగదు. నిద్రపోయే వాడిని లేపవచ్చు, నిద్రపోతున్నట్లుగా నటిస్తున్న వాడిని లేపలేము. రాజకీయ కోణం తప్పా, ప్రజా కోణం, ప్రజా సంక్షేమం ఏనాడు మీకు లేదు. మీకు రాజకీయాలపై ప్రేమ ఉంటుంది, మీకు సీట్ల మీద ప్రేమ ఉంటుంది

కానీ ప్రజల మీద ప్రేమ ఉన్నవాళ్లు కాదు. మీ వాలకం చెబితే గంటల తరబడి చెప్పిన సరిపోదు. ఆనాడు ఎన్నికలొచ్చాయంటే ఆదరాబాదర డిగ్రీ కాలేజీకి అనుమతి ఇచ్చి కనీసం స్యాంక్షన్ పోస్టులను కూడా చేయనటువంటి దుర్మార్గాపు పాలన. మీరు మాట్లాడుతారా, సత్తా ఉంటే రండి డిబేట్ పెట్టుకొని మీరేం చేశారో, మీమేమీ చేశామో మాట్లాడుకుందాం, మీకోణమేందో, మా కోణమేందో తెలుస్తుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న సంఖ్య 1628.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా,.......

డా.కె.లక్ష్మణ్ : అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. మొత్తం తెలంగాణ యువత, విద్యార్థులు ఎంతైతే ఉద్యోగాల కోసం ఆశలు పెట్టుకొని చూస్తున్నారో.......

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్‌లో ఒక అంశంపై ఏ మేరకు చర్చించాలో..........

డా.కె.లక్ష్మణ్ : ముఖ్యమంత్రి 107000 ఉద్యోగాల ఖాళీలున్నాయని, త్వరలో భర్తీ చేస్తామని స్పష్టంగా శాసనసభలో చెప్పారు. ఈరోజు ఆర్థిక శాఖ మంత్రి గారు వాటిలో 30 శాతం ఉద్యోగాలు ప్రమోషన్స్ రూపంలో పోతాయని, 56 వేల ఉద్యోగాలు ఉంటాయని చెబుతున్నారు. ఇది తప్పుడు సమాచారం. మంత్రి గారు చెప్పిన విధంగా ఈ సభలోనే ఈ అంశంపై పూర్తి స్థాయిలో షార్ట్ డిస్కషన్‌ను పెట్టండి.

మిస్టర్ స్పీకర్ : మీరు నోటీస్ ఇవ్వండి. We will include it in the agenda and discuss it.

డా.కె.లక్ష్మణ్ : దయచేసి వెంటనే మంత్రి గారు ఈ విషయంపై షార్ట్ డిస్కషన్‌కు అనుమతి ఇవ్వండి.

10.50 ఉ.

## ఏకీకృత చెక్ పోస్టులు

ప్రశ్న నెం :5 (1628)

సర్వశ్రీ/శ్రీమతి హనుమంత్ షిండే (జుక్కల్), కోవా లక్ష్మి (ఆసిఫాబాద్), గువ్వల బాలరాజు (అచ్చంపేట) – గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వస్తువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఏకీకృత చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతమున్న చెక్‌పోస్టులను నవీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇందు నిమిత్తం అవసరమైన నిధుల పరిమాణమెంత;

ఇ) ఆ పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

వాణిజ్య పన్నులు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్): అ) రెండు ఏకీకృత చెక్‌పోస్టులు ఇప్పటికే పనిచేస్తున్నాయి. అదనపు ఏకీకృత చెక్‌పోస్టులను ఏర్పాటు చేసే, ప్రస్తుతమున్న చెక్‌పోస్టులను నవీకరించే ప్రతిపాదన పరిశీలనలో వుంది. అయినప్పటికీ, ప్రస్తుతమున్న చెక్‌పోస్టులను మెరుగుపరచడానికి ప్రభుత్వం రూ.12.03 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది.

ఆ) చెక్‌పోస్టులు, మౌలిక సదుపాయాల స్వభావం, అమలు విధి విధానాలపై ఆధారపడి నిధుల పరిమాణాన్ని ఖరారు చేయడమవుతుంది.

ఇ) పనులను పూర్తి చేయడానికి దాదాపు ఒక సంవత్సరం పడుతుంది.

శ్రీ హనుమంత్ షిండే : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి సమక్షంలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రోడ్లు, నాణ్యమైన విత్తన సరఫరా, సంక్షేమ కార్యక్రమాలు అమలు పరుస్తూ, బ్రహ్మాండమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది.

రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నటువంటి చెక్ పోస్టుల దగ్గర సరుకుల రవాణా విషయంలో వచ్చే రాష్ట్ర ఆదాయానికి గండి పడుతుందేమో చూసుకోవలసిన అవసరం ఉంది. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను నిర్మించే ప్రతిపాదన ఏమైనా ఉందా? ఒకవేళ ఉంటే పూర్తి స్థాయిలో కావాల్సిన నిధులు ఎన్ని? వీటిని పూర్తి చేయడానికి పట్టే సమయం ఎంతో తెలియ జేయాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా మహారాష్ట్ర సరిహద్దుల్లో మా నియోజక వర్గం ఉంది అక్కడ గత 12 సంవత్సరాలుగా చూస్తున్నాము ఆర్‌టిఏ మరియు కమర్షియల్ ట్యాక్స్ చెక్ పోస్టులు ఉంటాయి. ఏసీబి దాడులు ఆర్‌టిఏ చెక్ పోస్టుల మీద ఉంటాయి కానీ, కమర్షియల్ ట్యాక్స్ చెక్ పోస్టుల మీద ఉండవు. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించాల్సిందిగా కోరుతూ, చెక్ పోస్టుల వద్ద కమర్షియల్ టాక్స్ వారు ఏసీటీఓలకు మూడు నెలల కాల పరిమితితో పోస్టింగ్‌లు ఇస్తున్నారు. ఈ కారణంగా ఎవరూ బాధ్యతాయుతంగా పని చేయడం లేదు. కాబట్టి, ఒకటి లేక రెండు సంవత్సరాల కాల పరిమితి నిర్ణయించి పోస్టింగులు ఇస్తే వారికి కూడా అకౌంటబిలిటి మరియు బాధ్యత ఉంటుందని తమరి ద్వారా మంత్రి

గారికి సూచిస్తూ, పై ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కోవా లక్ష్మి: అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి, ఈ సభలో ఉన్న మంత్రులందరికీ రామ్ రామ్ తెలుపుతూ, ఏకీకృత చెక్ పోస్టుల గురించి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల మధ్య ఉన్న చెక్ పోస్టులన్నీ ఏకీకృతం చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి, తెలంగాణ రాష్ట్రం నుండి సరుకులుగాని, టేకు, కలప గాని ఇతర రాష్ట్రాలకు సరఫరా జరుగుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్రానికి గండి పడుతుంది కాబట్టి, ఈ విషయమ్పై ఏ ఏ చర్యలు చేపడుతున్నారని సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా నా నియోజక వర్గం మహారాష్ట్ర బోర్డర్‌లో వాంకడి చెక్ పోస్టు, అదిలాబాద్ జిల్లా ఉన్నటువంటి బోధన్, భైంసా వంటి బోర్డర్‌లలో మా జిల్లా ఉంది కాబట్టి వీటిని కూడా ఆధునికీకరణ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు : అధ్యక్షా, రాష్ట్రం కొత్తగా ఏర్పడ్డ దగ్గర నుండి ముఖ్యమంత్రి గారి పని తీరు అభినందించదగ్గ విషయం. మన రాష్ట్రం కొన్ని రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తుంది, ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోతున్న తరుణంలో మహారాష్ట్రలో ఏ విధానాన్ని అవలంభిస్తున్నారో ఉదాహరణకు అచ్చంపేట అటవీ ప్రాంతం రాయలసీమ, ఆంధ్ర రాష్ట్రాల బోర్డర్‌లో ఉన్న నియోజక వర్గం నాది. అక్కడ అటవీ శాఖ అధికారులు తప్పితే మార్కెటింగ్ లేక వాణిజ్య శాఖకు సంబంధించిన అధికారులు లేకపోవడం వలన కొంత అవకతవకలు, అక్రమాలు జరుగుతున్నాయి. అక్కడ ఉన్నటువంటి అటవీ అధికారుల అకామిడేషన్ (టెంట్)కి సంబంధించి మరియు చెక్ పోస్టుల వద్ద ఉన్న వారందరికీ ఒక షల్టర్‌ని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను కాపాడాలి లేకపోతే ప్రక్క రాష్ట్రం నుండి గాని, మన రాష్ట్రం నుండి గాని దొంగతనాలు వంటివి జరుగుతాయి. ఈ విధమైనవి జరగకుండా ఉండాలంటే మహారాష్ట్రను ఆదర్శంగా తీసుకుని ఆధునిక సాంకేతి పరిజ్ఞానం కలిగిన అధికారులను ఏర్పాటు చేసి ఒక దగ్గర షెల్టర్ కల్పించి స్కానర్‌లను ఏర్పాటు చేసినట్లైతే చాలా వరకు రాష్ట్ర ఆదాయం పెరగడానికి అవకాశం ఉంటుంది. అక్రమాలను నివారించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టబోతోందో చెప్పాలని నేను కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు హనుమంత్ షిండే గారు, కోవా లక్ష్మి గారు, బాలరాజు గారు చెక్ పోస్టుల విషయంలో మాట్లాడారు. ప్రభుత్వం కూడా పటిష్టంగా వీటన్నింటిని అమలు చేయాలనే విధానంతో గతంలో ఉన్న రెండు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు గాని, వాణిజ్య శాఖకు సంబంధించిన చెక్ పోస్టులు గాని మన రాష్ట్రంలో 7 చెక్ పోస్టులు ఉన్నప్పటికీ రాష్ట్ర విభజన తర్వాత అదనంగా మరొక 7 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను నవీకరించడానికి 12 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. దానితోబాటు బార్డర్ చెక్ పోస్టుల్లో నానా రకాలుగా ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. జీరో వ్యాపారం కూడా పెద్ద ఎత్తున జరుగుతోందన్న సందర్భంలో పకడ్బందీగా ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. మేము, ఆర్థిక శాఖా మంత్రి గారు మహారాష్ట్ర వెళ్లి అక్కడ ఉన్న చెక్ పోస్టులను విజిట్ చేయడం జరిగింది. లేటెస్ట్ టెక్నాలజీతో ఈ చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆ దిశగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతే కాకుండా ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను వేగవంతం చేసే క్రమంలో రెవెన్యూ, అటవీ, అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, సివిల్ సప్లైస్, ట్రాన్స్‌పోర్ట్, మైన్స్ మరియు అనిమల్ హస్బండరీ శాఖలను కలిపి ఒక కమిటీ వేయడం జరిగింది. వీలైనంత తొందరలో తప్పకుండా చెక్ పోస్టులన్నీ పటిష్టం చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపడుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

11.00 ఉ.

## తెల్ల రేషన్ కార్డులు

LAQ.No. 61729(S)

Sri Akbaruddin Owaisi (Chandrayangutta), Sri Mumtaz Ahmed Khan (Yakuthpura), Sri Mohd. Moazam Khan (Bahadurpura), Sri Jaffar Hussain (Nampalli), Sri Syed Ahmed Pasha Quadri(Charminar), Sri Ahemed Bin Abdullah Balala (Malakpet)and Sri Kausar Moinuddin (Karwan) - Will the Minister for Finance & Planning & Civil Supplies be pleased to state:

a) whether it is a fact that the State Government is providing white ration cards under Food Security Scheme and PDS to BPl families;

b) whether it is a fact that thousands of applicants have applied for fresh ration cards in

Hyderabad District and other districts in Telangana State; and

c) if so, the mandal-wise details of the total number of fresh applications received for white ration cadres, number of applicants found eligible and number of cards issued as on date?

MINISTER FOR FINANCE & PLANNING (SRI EATALA RAJENDER):

a) Yes, Sir. The Government is going to provide ration cards to all BPL families.

b) Yes, Sir. and

c) Statement showing the mandal-wise details (separately for each district) is placed on the Table of the House. The eligible beneficiaries are being issued essential commodities as per the Dynamic Key Register. Cards will be issued after completing the process of verification.

**Mandal wise Applications - Karimnagar District**

| Sl.No | Mandal | Total number of applications received | Rejected Applications | No of applicants found eligible |
|---|---|---|---|---|
| 1 | BEJJENKI | 17867 | 1212 | 16655 |
| 2 | Bheemadevarpalle | 17890 | 1154 | 16736 |
| 3 | BOINPALLI | 13028 | 840 | 12188 |
| 4 | CHANDURTHI | 15708 | 1369 | 14339 |
| 5 | CHIGURUMAMIDI | 14344 | 1274 | 13070 |
| 6 | Choppadandi | 17263 | 1602 | 15661 |
| 7 | Dharmapuri | 27216 | 2754 | 24462 |
| 8 | DHARMARAM | 19634 | 2536 | 17098 |
| 9 | ELIGAID | 7521 | 1247 | 6274 |
| 10 | Elkathurthi | 13934 | 1039 | 12895 |
| 11 | Ellanthkunta | 17730 | 1189 | 16541 |
| 12 | GAMBHIRAOPET | 14731 | 522 | 14209 |
| 13 | GANGADHARA | 17037 | 1285 | 15752 |
| 14 | Gollpalli | 16087 | 1295 | 14792 |
| 15 | HUSNABAD | 25718 | 1577 | 24141 |
| 16 | Huzurabad | 23130 | 2244 | 20886 |
| 17 | IBRAHIMPATNAM | 17924 | 1267 | 16657 |
| 18 | Jagityal | 24603 | 1187 | 23416 |
| 19 | Jagityal URBAN | 26333 | 1690 | 24643 |
| 20 | Jammikunta | 33153 | 2655 | 30498 |
| 21 | JULAPALLY | 9031 | 381 | 8650 |
| 22 | Kamalapur | 21564 | 1249 | 20315 |
| 23 | KAMANPUR | 21398 | 2164 | 19234 |
| 24 | KARIMNAGAR | 34541 | 3023 | 31518 |
| 25 | KARIMNAGAR URBAN | 63185 | 12489 | 50696 |
| 26 | Kataram | 13121 | 1784 | 11337 |
| 27 | KATHLAPUR | 16515 | 2496 | 14019 |
| 28 | Kesavapatnam | 15322 | 666 | 14656 |
| 29 | Kodimial | 14951 | 751 | 14200 |
| 30 | KOHEDA | 15594 | 1271 | 14323 |
| 31 | KONARAOPET | 14754 | 975 | 13779 |
| 32 | KORUTLA | 13681 | 454 | 13227 |
| 33 | KORUTLA URBAN | 18004 | 1208 | 16796 |
| 34 | Mahadevpur | 12891 | 829 | 12062 |
| 35 | Malharrao | 10127 | 1343 | 8784 |
| 36 | MALLAPUR | 18741 | 1572 | 17169 |
| 37 | MALLIAL | 16958 | 1558 | 15400 |
| 38 | MANAKONDUR | 22489 | 1202 | 21287 |
| 39 | Manthani | 18415 | 1870 | 16545 |
| 40 | MEDIPALLI | 18163 | 1690 | 16473 |
| 41 | METPALLI | 11970 | 1112 | 10858 |
| 42 | METPALLI URBAN | 13490 | 1370 | 12120 |
| 43 | MUSTABAD | 15464 | 956 | 14508 |
| 44 | Mutharam Mahadevapur | 8807 | 497 | 8310 |
| 45 | Mutharam Manthani | 11125 | 566 | 10559 |
| 46 | ODELA | 16227 | 2174 | 14053 |
| 47 | PEDDAPALLI | 33881 | 4308 | 29573 |
| 48 | Pegadapalli | 16207 | 1064 | 15143 |
| 49 | Raikal | 22216 | 1277 | 20939 |
| 50 | RAMADUGU | 15923 | 469 | 15454 |
| 51 | RAMAGUNDAM | 16050 | 1589 | 14461 |
| 52 | RAMAGUNDAM URBAN | 54992 | 7844 | 47148 |
| 53 | Saidapur | 13609 | 743 | 12866 |
| 54 | Sarangapoor | 15844 | 1094 | 14750 |
| 55 | SIRCILLA | 21784 | 1270 | 20514 |
| 56 | SIRCILLA URBAN | 22575 | 971 | 21604 |
| 57 | SRIRAMPUR | 15295 | 1785 | 13510 |
| 58 | SULTHANABAD | 21255 | 1381 | 19874 |
| 59 | THIMMAPUR | 17119 | 2029 | 15090 |
| 60 | Veenavanka | 18115 | 2872 | 15243 |
| 61 | VELGATOOR | 17630 | 1166 | 16464 |
| 62 | VEMULAWADA | 25814 | 1629 | 24185 |
| 63 | YELLAREDDIPET | 21108 | 1628 | 19480 |
| | TOTAL | 1216796 | 108707 | 1108089 |

**Mandal wise Applications - Khammam District**

| Sl.No | Mandal | Total number of applications received | Rejected Applications | No of applicants found eligible |
|---|---|---|---|---|
| 1 | Aswapuram | 11620 | 465 | 11155 |
| 2 | Aswaraopeta | 20005 | 2842 | 17163 |
| 3 | Bayyaram | 14905 | 547 | 14358 |
| 4 | Bhadrachalam | 11230 | 586 | 10644 |
| 5 | Bonakal | 14424 | 545 | 13879 |
| 6 | Burgampadu | 17284 | 961 | 16323 |
| 7 | Chandrugonda | 16582 | 1896 | 14686 |
| 8 | Charla | 12712 | 578 | 12134 |
| 9 | Chinthakani | 17741 | 1440 | 16301 |
| 10 | Dammapeta | 17163 | 1457 | 15706 |
| 11 | Dummugudem | 13828 | 736 | 13092 |
| 12 | Enkuru | 10216 | 211 | 10005 |
| 13 | Garla | 11546 | 404 | 11142 |
| 14 | Gundala | 7565 | 246 | 7319 |
| 15 | Julurpahad | 9801 | 368 | 9433 |
| 16 | Kalluru | 20595 | 569 | 20026 |
| 17 | Kamepalle | 14326 | 827 | 13499 |
| 18 | Khammam (Rural)-1 (Urban) | 81105 | 7546 | 73559 |
| 19 | Khammam (Rural)-2 | 29392 | 1197 | 28195 |
| 20 | Konijerla | 20161 | 930 | 19231 |

| | | | | |
|---|---|---|---|---|
| 21 | Kothagudem | 49012 | 1796 | 47216 |
| 22 | Kusumanchi | 19526 | 813 | 18713 |
| 23 | Madhira | 20878 | 833 | 20045 |
| 24 | Manuguru | 17265 | 955 | 16310 |
| 25 | Mudigonda | 19851 | 619 | 19232 |
| 26 | Mulkalapalli | 11064 | 353 | 10711 |
| 27 | Nelakondapalle | 18072 | 742 | 17330 |
| 28 | Palawancha | 29358 | 1140 | 28218 |
| 29 | Penuballi | 17394 | 1137 | 16257 |
| 30 | Pinapaka | 14303 | 616 | 13687 |
| 31 | Sathupalli | 22926 | 2243 | 20683 |
| 32 | Singareni | 15786 | 494 | 15292 |
| 33 | Tekulapalle | 14061 | 417 | 13644 |
| 34 | Thallada | 17223 | 548 | 16675 |
| 35 | Tirumalayapalem | 20392 | 448 | 19944 |
| 36 | Vemsoor | 15724 | 1486 | 14238 |
| 37 | Venkatapuram | 10235 | 453 | 9782 |
| 38 | Wazeed | 8073 | 232 | 7841 |
| 39 | Wyra | 16232 | 476 | 15756 |
| 40 | Yellandu | 26108 | 1107 | 25001 |
| 41 | Yerrupalem | 16536 | 895 | 15641 |
| | TOTAL | 772220 | 42154 | 730066 |

**Mandal wise Applications - Hyderabad District**

| Sl.No | Mandal | Total number of applications received | Rejected Applications | No of applicants found eligible |
|---|---|---|---|---|
| 1 | Circle 1 | 93512 | 9958 | 83554 |
| 2 | Circle 2 | 122788 | 17578 | 105210 |
| 3 | Circle 3 | 149662 | 30835 | 118827 |
| 4 | Circle 4 | 68865 | 10530 | 58335 |
| 5 | Circle 5 | 176201 | 58657 | 117544 |
| 6 | Circle 6 | 82370 | 7333 | 75037 |
| 7 | Circle 7 | 113626 | 10194 | 103432 |
| 8 | Circle 8 | 94624 | 6530 | 88094 |
| 9 | Circle 9 | 70524 | 8983 | 61541 |
| | TOTAL | 972172 | 160598 | 811574 |

**Mandal wise Applications - Mahbubnagar District**

| Sl.No | Mandal | Total number of applications received | Rejected Applications | No of applicants found eligible |
|---|---|---|---|---|
| 1 | Achampeta | 18092 | 1079 | 17013 |
| 2 | Addakal | 16401 | 2440 | 13961 |
| 3 | Aiza | 26258 | 3208 | 23050 |
| 4 | Alampur | 15002 | 2729 | 12273 |
| 5 | Amangal | 16890 | 998 | 15892 |
| 6 | Amrabad | 17263 | 2635 | 14628 |
| 7 | Atmakur | 15836 | 1038 | 14798 |
| 8 | Balanagar | 18846 | 1509 | 17337 |
| 9 | Balmoor | 16529 | 4566 | 11963 |
| 10 | Bhoothpur | 13545 | 1093 | 12452 |
| 11 | Bijinapalle | 20383 | 1876 | 18507 |
| 12 | Bomraspet | 15888 | 1111 | 14777 |
| 13 | Chinna Chinta Kunta | 15868 | 1433 | 14435 |
| 14 | Damaragidda | 13712 | 833 | 12879 |
| 15 | Devarkadara | 18312 | 2744 | 15568 |
| 16 | Dhanwada | 16164 | 1726 | 14438 |
| 17 | Dharur | 21166 | 3875 | 17291 |
| 18 | Doulatabad | 14366 | 2034 | 12332 |
| 19 | Farooqnagar | 29405 | 1550 | 27855 |
| 20 | Gadwal | 31441 | 4113 | 27328 |
| 21 | Ghanpur | 12551 | 1100 | 11451 |
| 22 | Ghattu | 21705 | 2578 | 19127 |
| 23 | Gopalpeta | 18732 | 1407 | 17325 |
| 24 | Hanwada | 15185 | 1418 | 13767 |
| 25 | Itikyal | 12700 | 858 | 11842 |
| 26 | Jadcherla | 31227 | 5438 | 25789 |
| 27 | Kalwakurthy | 16950 | 1092 | 15858 |
| 28 | Keshampeta | 13134 | 1014 | 12120 |
| 29 | Kodair | 14200 | 1656 | 12544 |
| 30 | Kodangal | 13325 | 953 | 12372 |
| 31 | Koilkonda | 17223 | 1603 | 15620 |
| 32 | Kollapur | 22674 | 2477 | 20197 |
| 33 | Kondurg | 16562 | 1445 | 15117 |
| 34 | Kosgi | 16567 | 1227 | 15340 |
| 35 | Kothakota | 24682 | 2899 | 21783 |

| | | | | |
|---|---|---|---|---|
| 36 | Kothur | 17315 | 1501 | 15814 |
| 37 | Lingal | 11724 | 1468 | 10256 |
| 38 | Maddur. | 21721 | 4103 | 17618 |
| 39 | Madgul | 15327 | 1516 | 13811 |
| 40 | Maganoor | 15830 | 2232 | 13598 |
| 41 | Mahabubnagar | 97129 | 27753 | 69376 |
| 42 | Makthal | 19384 | 1294 | 18090 |
| 43 | Maldakal | 17525 | 3125 | 14400 |
| 44 | Manopadu | 15487 | 2032 | 13455 |
| 45 | Midjil | 16386 | 2057 | 14329 |
| 46 | Nagar Kurnool | 20760 | 1740 | 19020 |
| 47 | Narayanpet | 25650 | 3810 | 21840 |
| 48 | Narva | 14364 | 1087 | 13277 |
| 49 | Nawabpet | 13329 | 1032 | 12297 |
| 50 | Pangal | 18072 | 1577 | 16495 |
| 51 | Pebbair | 20800 | 1814 | 18986 |
| 52 | Peddakothapalle | 16765 | 1582 | 15183 |
| 53 | Peddamandadi | 12437 | 1417 | 11020 |
| 54 | Tadoor | 11477 | 583 | 10894 |
| 55 | Talakondapally | 18143 | 2916 | 15227 |
| 56 | Telkapally | 15332 | 1522 | 13810 |
| 57 | Thimmajipeta | 10635 | 740 | 9895 |
| 58 | Uppunuthala | 12309 | 2513 | 9796 |
| 59 | Utkoor | 14887 | 1613 | 13274 |
| 60 | Vangoor | 12315 | 979 | 11336 |
| 61 | Veepangandla | 16613 | 1929 | 14684 |
| 62 | Veldanda | 17345 | 2638 | 14707 |
| 63 | Waddepalle | 19600 | 3253 | 16347 |
| 64 | Wanaparthy | 31206 | 4440 | 26766 |
| | TOTAL | 1208651 | 154021 | 1054630 |

**Mandal wise Applications - Medak District**

| Sl.No | Mandal | Total number of applications received | Rejected Applications | No of applicants found eligible |
|---|---|---|---|---|
| 1 | Alladurg | 14366 | 1292 | 13074 |
| 2 | Andole | 17532 | 1313 | 16219 |
| 3 | Chegunta | 16616 | 536 | 16080 |
| 4 | Chinna Kodur | 18028 | 1300 | 16728 |
| 5 | Doultabad | 18112 | 1720 | 16392 |
| 6 | Dubbak | 22353 | 964 | 21389 |
| 7 | Gajwel | 22748 | 976 | 21772 |
| 8 | Hathnoora | 15285 | 656 | 14629 |
| 9 | Jagdevpur | 15717 | 1133 | 14584 |
| 10 | Jharasangam | 12184 | 323 | 11861 |
| 11 | Jinnaram | 25356 | 2254 | 23102 |
| 12 | Kalher | 15668 | 1467 | 14201 |
| 13 | Kangti | 14991 | 1095 | 13896 |
| 14 | Kohir | 16618 | 625 | 15993 |
శ్రీ కొప్పుల ఈశ్వర్: ఈ నిర్మాణంలో ఏ చిన్న పొరపాటు జరుగకూడదనే ఉద్దేశంతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక మరియు నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షణ కోసం కేంద్ర రంగ సంస్థైన వ్యాప్‌కోస్‌ను టెక్నికల్ కన్సల్‌టెంట్‌గా ప్రభుత్వం నియమించింది. దీనికి సంబంధించిన సమగ్ర నివేదికను వారు సమర్పించడం జరిగింది. తెలంగాణ వాటర్ ప్రాజెక్టు శరవేగంగా పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఇందులో భాగంగానే త్రాగునీటి సరఫరా కార్యక్రమం ఏర్పాటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలనే ఉద్దేశంతో, నిధులను సమీకరించడానికి కూడా దోహదపడుతుందని ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇంత గొప్ప వాటర్ ప్రాజెక్టుపై పస లేని ఆరోపణలు చేస్తున్నారు. కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టాలన్న గత పాలకులకు భిన్నంగా ప్రజలకు త్రాగునీటి కష్టాలను దూరం చేయడమే లక్ష్యంగా వాటర్ గ్రిడ్ నిర్మాణం జరుగుతోంది. మొబిలైజేషన్ అడ్వాన్సులు అన్న మాట వినిపించకుండా ఇ.పి.సి విధానాలు లేకుండానే ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నారు. ఆర్థికంగా బలోపేతంగా లేని కంపెనీలను టెండర్లలో పాల్గొనకుండా చేసేందుకు సి.ఆర్.డి. నిబంధనలు విధించి ఇదంతా అవినీతి రహితంగా అనుకున్న సమయానికి ఇంటింటికీ నల్లా నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో చేస్తున్న ప్రయత్నం. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో ఇంటింటికీ నీళ్లు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటు కూడా అడగం అని గౌరవ ముఖ్య మంత్రి గారు **ప్రతిజ్ఞ** చేశారు. ఇటువంటి నేత ప్రపంచ చరిత్రలోనే ఎవరూ లేరని చెప్పక తప్పదు. మూడున్నర సంవత్సరాల్లో ప్రజల భాగస్వామ్యం, అధికారుల సహకారంతో తెలంగాణ డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి అవుతుంది. ఆ క్షణం దశాబ్దాల వివక్ష ఫలితమైన ఫ్లోరైడ్ రక్కసి నల్గొండ జిల్లానుంచి పారిపోతుంది. మంచి నీటి కోసం బిందెలతో రోడ్లెక్కే మన అక్కా చెల్లెలకు ఏ రకమైన ఇబ్బందులు లేకుండా, రక్షిత మంచినీరుని స్వయంగా ఇంటింటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం అందించేటటువంటి ప్రయత్నం. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే తొలి రాష్ట్రంగా చరిత్రకెక్కే అవకాశం ఉంది.

వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. తెలంగాణ వ్యవసాయం అంటేనే జూదంతో సమానమన్న విషయం మనందరికీ తెలిసిన విషయం. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతంలో కరువు ఛాయలు అలుముకున్నాయి. గత ప్రభుత్వాలు సేధ్య రంగానికి ప్రాణమైన సాగునీటి పారుదల రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. అతి తక్కువ వర్షపాతానికి తోడు భూగర్భ జలాలు ఎండిపోయి వ్యవసాయానికి చిరునామాగా మారిన కరీంనగర్ జిల్లాలో సగటు 22 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయని మిత్రులు తెలియచేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్య మంత్రి గారు అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపుగా 50శాతం రుణాలను ఇప్పటికే బ్యాంకులకు అందచేయడం జరిగింది. ఈ సంవత్సరం మరో 25 శాతం మొత్తాన్ని బ్యాంకులకు అందజేస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను.

12.20 ప. గత ప్రభుత్వ వ్యవసాయ రంగం దండగ అన్న సంగతి మనకు తెలుసు. కానీ, మన ప్రభుత్వం మాత్రం వ్యవసాయమే రైతన్నకు ప్రాణాధారంగా భావిస్తుంది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడం కోసం అనేక చర్యలు చేపట్టింది. దీనికి అణుగుణంగా వ్యవసాయ రంగ పని ముట్లకు 50శాతం సబ్సిడీని అందజేసింది. సూక్ష్మ సేద్యం ప్రాధాన్యతను గుర్తించి ఆ దిశగా రైతులను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తుంది. కూరగాయలు, పూల తోటల పెంపకం దారులకు 75శాతం సబ్సిడీ ఇస్తుంది. వ్యవసాయ రంగంలో దళిత గిరిజన రైతులను ప్రోత్సహించేందుకు మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. కూరగాయలు, పూల తోటలు సాగు చేసే దళిత గిరిజన రైతులకు 95శాతం సబ్సిడీ అందజేస్తుంది. ఈ సందర్భంగా దళిత శాసన సభ్యునిగా ప్రభుత్వ చిత్తశుద్ధికి గర్విస్తున్నాను. మిగిలిన 5శాతం భారం సైతం రైతుల మీద పడకుండా ఎస్.సి., ఎస్.టి సబ్ ప్లాన్ నుండి మంజూరు చేస్తూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం 100శాతం సబ్సిడీని అందజేయడం లేదు. ఇది మన ప్రభుత్వం యొక్క ఘనత. మన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన వన పంటల అభివృద్ధి కోసం ఉద్యాన వన సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ విషయమై మెదక్ జిల్లా ములుగులో ఆచార్య లక్ష్మణ్ బాబూజీ పేరిట విశ్వ విద్యాలయాన్ని ప్రభుత్వం నిర్మిస్తున్న విషయం సభకు తెలియ జేస్తున్నాను.

అదే విధంగా విత్తనోత్పత్తి చేయగల వాతావరణం మన భూములకు భగవంతుడు ఇచ్చిన ప్రసాదం, వరం. ఈ వరాన్ని వినియోగించుకుని దేశానికి విత్తన బాండాగారంగా మన తెలంగాణను మార్చాలని మన ముఖ్యమంత్రి గారి లక్ష్యం. అందులో భాగంగా

ప్రాసెసింగ్ యూనిట్లు, విత్తన నిల్వ గోదాములు, రవాణా సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. కోటి ఎకరాలకు సాగు నీరు అనగా ప్రతి రైతు పొలానికి నీరు అందించడం ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత చేపట్టిన ప్రధాన కార్యక్రమం మిషన్ కాకతీయ. ఇది మన ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహత్తర కార్యక్రమం. తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన కాకతీయ రెడ్డి రాజులు ముందస్తు జాగ్రత్తగా ప్రజల సౌకర్యార్థం వేలాది చెరువులను నిర్మించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిసే సమయానికి తెలంగాణ రాష్ట్రానికి 252 టిఎంసీల నీరు అందించే సామర్థ్యం కలిగిన చెరువులు కలిగి ఉండేది. ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వలన తెలంగాణలో వేలాది చెరువులు కబ్జాలకు లోనై పూడికల తీత చేయక వాటి మరమ్మత్తులు పట్టించుకోక బోర్లపైన, బావులపైన ఆధార పడాల్సి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలో మిషన్ కాకతీయలో 46వేల చెరువులకు పునరుద్ధరించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా మొదటి సంవత్సరం 8200 చెరువులను పునరుద్ధరించాలని సంకల్పించి మొదటి దశలో 6వేల చెరువులను పునరుద్ధరించుకోగలిగాము. రెండవ దశలో 9వేల చెరువులను చేపట్టి పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఈ పథకం ద్వారా తెలంగాణ ప్రాంతంలోని చెరువులకు తిరిగి జల కళను అందించాలని, హరిత తెలంగాణను సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

పేద వర్గాలకు పెన్షన్లు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారంలోకి రాగానే తీవ్ర సంక్షోభంలో కొట్టు మిట్టాడుతున్న తెలంగాణ ప్రజలను ఆదుకోవాలన్న ఉద్దేశంతో అనేక రకాల పెన్షన్లను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. వృద్ధులకు పెద్ద కొడుకుగా, వితంతువులకు సోదరుడుగా, వికలాంగులకు ఊత కర్రగా ఆసరాగా ఉండుటకు ఈ ఆసరా పథకాన్ని ప్రవేశ పెట్టింది. గత ప్రభుత్వాల హయాంలో వృద్ధుల పెన్షన్ పొందాలంటే ఎవరో పెన్షన్‌దారుడు చనిపోయే వరకు ఎదురు చూసే పరిస్థితి ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 200రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకునే పరిస్థితి ఉండేది. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు పెన్షన్ పథకాన్ని గణనీయంగా పెంచారు. గతంలో వికలాంగులకు 500రూపాయలు ఉంటే ప్రస్తుతం 1500లకు, వృద్ధాప్య ఇతర పెన్షన్లు 200రూపాయలు ఉంటే ప్రస్తుతం 1000రూపాయలకు పెంచారు. ప్రస్తుతం 36వేల మంది ఈ పెన్షన్ల ద్వారా లబ్ధి పొందుతూ గౌరవ ముఖ్యమంత్రి గారిని పెద్ద కొడుకుగా భావించే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది. వారి దీవెనలు ఈ ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటాయని మనవి చేస్తున్నాను.

ఎస్.సి., ఎస్.టి, మైనారిటీ కుటుంబాలలో సంతోషాలను నింపుతున్న కళ్యాణ లక్ష్మి పథకం విషయంలో ముఖ్య మంత్రి గారు స్వయంగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం. కళ్యాణ లక్ష్మి పథకం అనేది ఎన్నికల నిర్ణయం కాదు. ఎస్.సి., ఎస్.టి, మైనారిటీ కుటుంబాలలో పెళ్లి సమయంలో కనీసం 50వేల రూపాయలు కూడా ఖర్చు పెట్టే స్తోమత లేనటువంటి వారికి తప్పకుండా ఈ పథకం ఎంతో ఆసరాగా నిలుస్తుందని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఒకటిన్నర సంవత్సరాల్లో ఈ పథకం ప్రభుత్వానికి ఎంతో పేరు తెచ్చిపెట్టింది. లబ్ధిదారులైన కళ్యాణ లక్ష్మి పథకం బిసిలకు మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వర్తింపజేయాలని ప్రతిపాధించినందుకు ఈ ప్రభుత్వం పది కాలాల పాటు ఉండాలని, అనేక మంచి కార్యక్రమాలు చేపట్టాలని, ముఖ్యమంత్రి గారి పేరిట మసీదుల్లో, చర్చిల్లో, దేవాలయాల్లో ప్రార్థిస్తూ దీవించడం జరుగుతోంది.

మైనారిటీ విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మైనారిటీ వర్గాల విద్యా ప్రమాణాలను మెరుగు పరచడం కోసం రాష్ట్రవ్యాప్తంగా 70 పుర్తి రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించాలని ప్రతిపాదించినందుకు మన ప్రభుత్వాన్ని ముస్లిం మైనారిటీల తరపున అభినందించక తప్పదు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద మైనారిటీ వర్గాలకు షాదీ ముభారఖ్ పథకం వరంగా మారింది.

పేద కుటుంబాలు కూడా గౌరవంగా జీవించాలన్న ఉద్దేశంతో, ఒక కార్యక్రమం చేపడితే పేద ప్రజలకు ఎంతో ఆదరణగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారి ఆలోచనతో మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు. దేశంలో ఎవరూ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టలేదన్న విషయాన్ని మనవి చేస్తున్నాను. గత పభుత్వాలు ఇల్లు నిర్మించుకోడానికి 70వేల రూపాయలు ఇచ్చారు. కానీ, పేద కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఒక ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత సంవత్సరం 60వేల ఇళ్లను నిర్మించేందుకు, ఈ సంవత్సరం జి.హెచ్.ఎమ్.సి పరిధిలో లక్ష ఇళ్లను నిర్మించేందుకు, మిగిలిన ప్రాంతాల్లో మరొక లక్ష ఇళ్లను నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మొదట ఈ కార్యక్రమం మొదలు పెట్టినప్పుడు 3లక్షలు అనుకుంటే ప్రస్తుతం 3లక్షల 50వేలు, గ్రామీణ ప్రాంతాల్లో 5లక్షలు 4వేలు, అర్బన్ ప్రాంతాల్లో 5లక్షల 30వేలకు చేరింది.

జి.హెచ్.ఎమ్.సి పరిధిలో 7లక్షల రూపాయలతో ఇళ్లను నిర్మించం అనేది ఒకసాహసోపేత నిర్ణయం. ఈ నిర్ణయం తప్పకుండా అమలు చేయాలని, పేద వారందరికీ ఇళ్లు నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పానికి ధన్యవాదాలు తెలియజేయక తప్పదు.

12.30 ప. అధ్యక్షా, మన ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి ప్రభుత్వం. తెలంగాణ సాధన అనంతరం ఉద్యోగులను అన్ని విధాల గౌరవించి ప్రభుత్వ ఉద్యోగులకు 43శాతం ఫిట్మెంట్ ఇచ్చి, ఆర్.టి.సి ఉద్యోగులకు 44శాతం ఫిట్మెంట్ ఇచ్చి, విద్యుత్ ఉద్యోగులకు 30శాతం ఫిట్మెంట్ ఇచ్చి, సింగరేణి ఉద్యోగులకు లాభాల వాటా 21 శాతం పంపిణీ చేసి ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చి మరియు ఉద్యోగుల పట్ల తమకు ఉన్న కన్సర్న్‌ను చూపించడం జరుగుతోంది. అదే విధంగా గతంలో ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి కార్మికులు, ఆర్.టి.సి. కార్మికులు, విద్యుత్ ఉద్యోగుల వారి జీతభత్యాలు పెరగాలంటే సమ్మె చేయకుండా, పోరాటాలు చేయకుండా ప్రభుత్వం ముందు మోకరిల్లకుండా, ఏనాడు నిర్ణయాలు తీసుకున్న పరిస్థితి లేదు. గతంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఎవ్వరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈనాడు మన గౌరవ ముఖ్య మంత్రి గారు మన ప్రభుత్వం వారి ఆర్థిక అవరాలను గుర్తించి వారికి తగు న్యాయం చేయాలనే ఉద్దేశంతో జీతాలు పెంచడం జరిగింది. అటెండర్లకు గతంలో జీతం రూ.6,500 ఉంటే దానిని ప్రస్తుతం రూ.12,000లకు, డి.ఈ.ఓ.లకు గతంలో జీతం రూ.9,500 ఉంటే జీతాన్ని రూ. 15,000లకు, డిపి.ఓ.,లకు గతంలో జీతం రూ.11,500 ఉంటే ప్రస్తుతం రూ.17,000లకు పెంచడం జరిగింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగంలో పని చేస్తున్న పేద కార్మికులు ఎవరైతే ఉన్నారో, ఈ పెంచిన జీతాల ద్వారా తమ యొక్క జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ముఖ్య మంత్రి గారు తీసుకున్న నిర్ణయం హర్షణీయము. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం అవసరమైన ప్రక్రియ ప్రారంభించినందున తమరి ద్వారా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

అదే విధంగా భూమిలేని పేద దళితులకు భూమి పంపిణీ చేయాలనే విషయాన్ని ఆలోచన చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. గతంలో పేరుకు మాత్రమే భూమి పంపిణీ జరగకుండానే, భూమి పంపిణీ జరిగినట్టు రికార్డ్స్‌లో మాత్రమే ఉండి, వారికి భూమి ప్రత్యక్షంగా ఇవ్వడం కానీ, పాస్ పుస్తకాలు ఇవ్వడం కానీ, వాటికి కనీస సౌకర్యాలు ఉన్నావా లేదా ఆ భూమి సాగుకు యోగ్యంగా ఉన్నదా లేదా అనే పరిస్థితుల్లో, ఎస్.సి. వర్గాల వారికి మూడు ఎకరాల భూమి తప్పకుండా కొనుగోలు చేసి ఇచ్చి సంవత్సర కాలానికి కావలసిన పెట్టుబడిని, ఆ భూమికి కావలసిన ప్రతి పైసాను కూడా ప్రభుత్వం ఖర్చు పెట్టి, వారి కాళ్లపై వారు జీవించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వం ఇంత గొప్ప నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే వేలాది ఎకరాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రక్రియ కంటిన్యూగా జరుగడం కోసం కలెక్టరు దగ్గర నిధిని ఏర్పాటు చేసి ఎక్కడ వీలైతే అక్కడ భూమి కొనుగోలు చేసి ఎస్.సి.వర్గాలకు ఇవ్వాలన్న విషయాన్ని చాలా గొప్ప నిర్ణయంగా భావిస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఆరోగ్య విషయంలో ముఖ్య మంత్రి గారు చాలా సీరియస్‌గా ఆలోచించడం జరుగుతున్నది. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులు అంటే భయంకర పరిస్థితి ఉన్నింది. డాక్టరుంటే మందులు ఉండవు, మందులుంటే కనీస సౌకర్యాలు ఉండవు, పారిశుద్ధ్యం ఉండదు. ప్రభుత్వ ఆసుపత్రులు అంటేనే నరక కూపాలుగా భావించిన పరిస్థితుల్లో, ఈ ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి గారి ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ మంత్రి గారు ఒక కమిటీని నియమించి శ్రీలంక, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితులను గమనించి, మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఒక కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. గత 60 సంవత్సరాల కాలంలో ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసి రోగుల యొక్క సంఖ్య విపరీతంగా పెరుగుతున్న కూడా ఒక్క ఆసుపత్రిని కూడా నిర్మించిన దాఖలాలు లేవు. కానీ గౌరవ ముఖ్య మంత్రి గారు హైదరాబాదు నగరాన్ని విశ్వ నగరంగా చేయడంతోపాటు, హైదరాబాదు నలు మూలలా నాలుగు కార్పొరేట్ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించడం కోసం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది చాలా గొప్ప విషయం. ఎందుకంటే, పేద వర్గాలకు వైద్యం అందించడం ఈ ప్రభుత్వ లక్ష్యం. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రభుత్వ, జిల్లా హాస్పిటల్స్‌లో కొత్త సౌకర్యాలను కల్పించడం జరుగుతోంది. గతంలో మహబూబ్‌నగర్, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వెంటిలేటర్ సౌకర్యం లేదు. కానీ దానిని కల్పించడం జరిగింది. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 20 ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలిసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి అనుమతినిచ్చి ఆ ప్రక్రియను ప్రభుత్వం కంటిన్యూ చేయడం జరుగుతోంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో తప్పా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో లివర్ శస్త్ర చికిత్స చేయడానికి ఏ ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు. కానీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఉస్మానియా హాస్పిటల్లో లివర్ మార్పిడి చేసే సాంకేతిక పరికరాలను ఏర్పరచి ఇప్పటి వరకు ముగ్గురు పేషంట్స్‌కి లివర్ మార్పిడి విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ప్రస్తుతం ఉన్న 108

ఆంబులెన్స్ సేవలను మరింత బలోపేతము చేసి, కొత్త ఆంబులెన్స్‌లను కొనుగోలు చేయడం కోసం ఈ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతోంది. పోలీస్ రవాణా శాఖ రహదారులపై ఏర్పాటు చేసిన కేంద్రాలతో లింక్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ప్రప్రథమంగా అవకాశం కల్పించినందుకు గౌరవ ముఖ్య మంత్రి గారికి, తమరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ముగిస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ వి. ప్రశాంత్ రెడ్డిః అధ్యక్షా,10వ తేదీనాడు గవర్నరు గారు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నాకు మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, మీ ద్వారా ముఖ్య మంత్రి గారికి, శాసన సభ వ్యవహారాల మంత్రి హరీష్‌రావు గారికి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. గత 21 నెలలుగా గౌరవ ముఖ్య మంత్రి గారు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పడుతున్న తపన చేసిన పనులు గవర్నరు గారి ప్రసంగంలో కనిపించాయి. రాష్ట్ర పురోగతికి అద్దము పట్టే విధంగా గవర్నరు గారు తన ప్రసంగంలో ప్రతి విషయాన్ని ప్రస్తావించారు. నాకైతే ఇదొక మామూలు ప్రసంగంలా కాకుండా గుడిలో వినిపించే వేదోచ్ఛరణలా, రాష్ట్ర అభివృద్ధి మంత్రాన్ని పటించారని నేను భావిస్తున్నాను. అసలు సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటి, ఎలా ఉండాలనే దానికి విధానాలు ఉండాలా వద్దా అనే విషయంలో ఇవాళ తెలంగాణ రాష్ట్రం దేశానికి పాఠాలు నేర్పిస్తున్నదని నేను సగర్వంగా చెప్పగలను. గౌరవ ముఖ్య మంత్రి గారికి అన్ని గ్రామాలు, నియోజక వర్గాలు, సమానమేనని, తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ నా తోబుట్టువని భావిస్తున్నారు. కాబట్టే, అభివృద్ధి ఫలాలన్నీ ప్రతి గ్రామానికి, ప్రతి గడపకి తాకుతున్నాయని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. మా పార్టీ ఎమ్.ఎల్.ఏ. ఉన్న నియోజక వర్గమా, ప్రతిపక్ష పార్టీ ఎమ్.ఎల్.ఏ., ఉన్న నియోజక వర్గమా అనేది ముఖ్య మంత్రి గారు ఆలోచించడం లేదు. సంక్షేమం, అభివృద్ధి విషయాల్లో ముఖ్య మంత్రి గారి విధానాలు మూడు ముక్కల్లో చెబుతాను. ప్రతి అభాగ్యుడికి రూ. 1000-1500 ఆసరా పెన్షన్, ప్రతి విద్యార్థికి సన్నబియ్యంతో భోజనం

**12.40 ప.** ప్రతి పేదవారికి ఒక్కొక్కరికి 6కిలోల బియ్యం ఇవ్వడం, పేదింటి పెళ్లి పిల్లకు రూ.51000లు ఇవ్వడం, మహిళకు వడ్డీలేని రుణాన్ని మంజూరు చేయడం, పేద పసిపిల్లలకు, బాలింతకు పౌష్టికాహారం కల్పించడం, ప్రతి ఉద్యోగికి సంతృప్తి, ప్రతి ఇంటికి మంచి నీళ్లు ఇవ్వడం, ప్రతి క్షణం నాణ్యమైన కరెంట్‌ను కేటాయించడం, ప్రతి ఊరికి బి.టి. రోడ్డును వేయడం, ప్రతి చెరువు పునరుద్దరించడం, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడం, ప్రతి రైతుకు పగటిపూట 9గంటల కరెంటు ఇవ్వడం, ప్రతి పరిశ్రమకు చేయూతనివ్వడం, ప్రతి ఆడపిల్లకు రక్షణ కల్పించడం, ప్రతి పేద వాడికి రెండు బెడ్‌రూమ్‌ల ఇల్లు వంటి సౌకర్యాలను మా ప్రభుత్వం కల్పిస్తున్నది. సూర్యుడు ఏ విధంగా ఎండను అందరికి సమానంగా పంచుతాడో అలాగే ఈ చంద్రుడు కూడా చల్లదనాన్ని, వెండి వెన్నెలను ఈ రాష్ట్రప్రజలందరికి సమానంగా పంచుతున్నారు. కాబట్టి కెసిఆర్ గారి పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా, సంతృప్తిగా ఉంటున్నారు. గత సంవత్సర కాలంగా జరిగిన అన్ని ఎన్నికల్లో పార్లమెంట్ ఉపఎన్నికల నుంచి మొదలు పెట్టి, ఎమ్ఎల్‌సి ఎన్నికలు, వరంగల్ పార్లమెంట్ ఉపఎన్నిక, నారాయణ్‌ఖేడ్ ఉపఎన్నిక, జిహెచ్ఎంసి ఎన్నికలు, ఖమ్మం కార్పోరేషన్ ఎన్నికలు, వరంగల్ కార్పోరేషన్ ఎన్నికలు, అచ్చంపేట నగర పంచాయతి ఎన్నికల్లో అఖండ మేజారిటీతో టిఆర్ఎస్ పార్టీ గెలుపొందింది. కెసిఆర్ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఆమోదించి ఆశీర్వదించిన సంగతిని ఒకసారి గుర్తు చేస్తున్నాను. తెలంగాణలోని అన్ని ప్రాంతాలు, పట్టణ ప్రజలు కెసిఆర్‌గారి పాలనను ఆశీర్వదించి ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపిస్తున్నా, ఓడిన పార్టీ నాయకులు ప్రజలు ఏమి అనుకుంటారు అన్న ఆలోచన లేకుండా టిఆర్ఎస్‌కు పడ్డ ఓట్లు డూప్లికేట్లని, ట్యాంపిరింగ్ జరుగుతున్నదని అంటున్నారు. ప్రజాస్వామ్యంలోని ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమే. మేము గెలిచినప్పుడల్లా మా నాయకుడు కెసిఆర్‌గారు మీరు, ఈ గెలుపును తలపైకి ఎక్కించుకోవద్దు, ప్రజలు మీ మీద పెట్టిన బాధ్యత నిర్వర్తించేలా మరింత కష్టపడాలని చెప్పేవారు. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షనాయకులకు నేను విన్నవించేదేమనగా టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలను అవమానపరచకండి. ప్రజా క్షేత్రంలో ఉండండి. మళ్లీ గెలవటానికి ఏమి చేయాలో మీరు ఆలోచించి గెలచి రండి తప్ప ఓటర్లను అవమాన పరచకండని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

గవర్నర్‌గారు తన ప్రసంగంలో ప్రస్తావించినట్లు కెసిఆర్‌గారి నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కొన్ని అతి ముఖ్యమైన కార్యక్రమాల గురించి ప్రస్తావించదలచుకున్నాను. దేశంలోని ఏ రాజకీయ నాయకుడైనా ఏ ముఖ్యమంత్రి అయినా, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే నేను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన వారు ఉన్నారా? కానీ, కెసిఆర్ గారు ఆలా అన్నారు. తనపైన తనకు నమ్మకమే కాకుండా ప్రజలకు మేలు చేయాలనే ధృడ సంకల్పం ఆయనకు ఉంది కాబట్టి ఎవరూ అడగకున్నా ఆయనకు ఆయనే

సవాలు విసురుకున్నారు. నాలుగు సంవత్సరాల లోపట ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు ఇవ్వకపోతే నేను మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని సవాలు విసురుకున్నారు. ప్రస్తుతం కెటిఆర్ గారి నాయకత్వంలో ప్రతి ఇంటికి తెలంగాణలోని ఏ గ్రామమైన, గూడమైన, తండ అయిన ప్రజలు అడిగిన చోటనే నల్లాలను పెట్టి మనిషికి 100లీటర్ల చొప్పున స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నారు. ఈ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు ప్రతిపక్షనేతల నియోజకవర్గాలలో కూడా జరుగుతున్నాయి. 10నియోజకవర్గాల్లో పనులు జూన్‌లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ సంవత్సరం డిసెంబర్‌లో 6100ఆవాసాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. 2018డిసెంబర్ నాటికి ప్రతి ఇంటికి కూడా స్వచ్ఛమైన నీరు నల్లా ద్వారా ఇవ్వాలని నిర్ణయించుకుని, ఆ దిశగా కష్టపడుతున్న కెటిఆర్ గారికి మిషన్ భగీరథ ప్రాజెక్టు రూపశిల్పి అయిన కెసిఆర్ గారికి ఈ సందర్భంగా చేతులెత్తి నమస్కరిస్తున్నాను. దాదాపు సంవత్సరం క్రితం కెటిఆర్ గారి నాయకత్వంలో ఒక అధికారిక బృందం గుజరాత్‌కు వెళ్లింది. అందులో నేను కూడా ఒక సభ్యుడిని. డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌ను వారు చేస్తున్నారని చూడటానికి వెళ్లాము. అక్కడ డా.రవి గుప్తా అనే ఐఎఎస్ ఆఫీసర్ గుజరాత్ డ్రింకింగ్ వాటర్ సప్లైస్ బోర్డుకు ఛైర్మన్‌గా ఉన్నారు. ఆయనే ఈ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు. కెటిఆర్ గారు ఆయనతో ఒక మాట చెప్పారు. సార్, మేము నాలుగు సంవత్సరాల లోపు తెలంగాణలోని ప్రతి ఇంటికి నల్లా పెట్టి స్వచ్ఛమైన మంచి నీటిని ఇవ్వాలి, ఇది మా ముఖ్యమంత్రిగారి దృఢమైన సంకల్పమని ఆయనతో అన్నారు. అప్పుడు ఆయన ఆశ్చర్యపోయి How can it be possible? It took almost 12 years to the State of Gujarat under the leadership of Sri Narendra Modi ji to complete this scheme. You are a new born State. It is just impossible. You are overambitious అని అన్నారు. నేను గుజరాత్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ మాట చెప్పాను. వాళ్లకు 12 సంవత్సరాల కాలం పడితే, మనం 4 సంవత్సరాలలో చేసి చూపిద్దాం అని అన్నారు. ఇవాళ పనులు ఆ దిశలోనే ముందుకు పోతున్నాయి. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే నాయకుడు మా కెసిఆర్ గారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. మరొక బ్రహ్మాండమైన కార్యక్రమం మిషన్ కాకతీయ. సమైక్యాంధ్ర పాలకులు తెలంగాణలో గొంతు పిసికిన కీలక రంగం మైనర్ ఇరిగేషన్. ఒకప్పుడు 279టిఎమ్‌సిలతో తెలంగాణలోని చెరువులన్ని నీటి నిల్వలతో కలకలలాడుతూ ఉండేవి. క్రమేణ సమైక్య పాలకులు తెలంగాణలోని చెరువులను నిర్లక్ష్యం చేసి ఉద్దేశ పూరితంగా ధ్వంసం చేశారు. దాని ఫలితం తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోయింది. బోర్లు ఎండిపోవడం వలన పంటపొలాలకు నీళ్లు లేవు. పశువులు, పక్షులు త్రాగడానికి నీళ్లు లేవు. చివరకు వినాయకచవితి సందర్భంగా వినాయకుడ్ని నిమజ్జనం చెద్దామంటే ఆయన పూర్తిగా మునగనటువంటి పరిస్థితి ఉన్నది. మళ్లీ మన పల్లె జీవితం బాగు పడటానికి కెసిఆర్ రూపకల్పన చేసినదే ఈ మిషన్‌కాకతీయ ప్రాజెక్టు.

**12.50 మ.** మన పల్లె జీవితం బాగుపడడానికి కెసిఆర్‌గారు మిషన్ కాకతీయ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. దీనిలో 45వేల చెరువులు బాగు చేయాలని పెట్టుకున్నాము. పోయిన సంవత్సరం 9000 చెరువులు బాగు చేయాలని పనులు మొదలు పెట్టాము. అందులో 6000 చెరువులు పూర్తి అయ్యాయి. మా నియోజక వర్గాలలోనే కాకుండా ప్రతిపక్షనాయకుల నియోజక వర్గాలలో కూడా పూర్తి అయ్యాయి. ఇంకొక 9000 చెరువులకు పనులు మొదలు పెట్టబోతున్నాము. ఈ ప్రాజెక్టును ఒక అభివృద్ధిలాగ కాకుండా ఉద్యమంలాగా ముందుకు తీసుకుపోతున్న ఇరిగేషన్ శాఖామాత్యులు హరీష్‌రావుగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. వరంగల్ ఉప ఎన్నిక సందర్భంగా తమరి నియోజక వర్గంలో నేను పని చేశాను. మిషన్ కాకతీయలో తమరు స్వయంగా పాల్గొని చాలా చెరువులు బాగు చేశారని అక్కడి ప్రజలు చెప్పారు. అక్కడ చెరువులలో నీళ్లు నిండా ఉన్నాయి అక్కడ మేము తిరిగినప్పుడు చూశాను. అక్కడ గ్రామంలోని యువకులు, రైతుల మొహంలో సంతోషం కనపడింది. వారి ఊర్లోని బావులలో, బోర్లలో, చెరువులలో నీళ్లు వచ్చాయని సంతోషంగా ఉన్నారు. అందుకే ఆ సంతోష ఫలితమే 58వేల ఓట్ల మెజారిటీ వచ్చింది. 45 వేల చెరువుల పునరుద్ధరణ జరిగితే మొత్తం రాష్ట్రం అంతా సస్యశ్యామలం అవుతుందని నేను భావిస్తున్నాను.

తెలంగాణ రాకముందు విద్యుత్ రంగం గురించి ఎన్నో మాటలు అన్నారు. తెలంగాణ వస్తే కరెంటు ఉండదు, చిమ్మకట్లు ఉంటాయనే మాటలు చాలా అన్నారు. తెలంగాణ వచ్చాక ఏమైంది? తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల కాలంలోనే గ్రామాలకు, పట్టణాలకు 24 గంటలు కరంటు సరఫరా చేయడం జరిగింది. అంతకుముందు పరిశ్రమలకు పవర్ హాలిడేస్‌తో సతమతం అయ్యాయి. ఇప్పుడు పవర్ హాలిడేతో నిమిత్తం లేకుండా కరంటు సరఫరా చేస్తున్నాము. రైతులకు ఎప్పుడు కరంటు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియదు. ఇప్పుడు ఆరు గంటలు నాణ్యమైన కరంటు రైతులకు సరఫరా చేస్తున్నాము. మా ప్రతిపక్ష పార్టీ ఎమ్‌ఎల్‌ఏల

ఇళ్లలో కరంటు పోతుందా? వారి వ్యవసాయ బోర్లలో ఆరు గంటల కరంటు రావడం లేదా? ఒకసారి వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంతేకాదు. ఈ జూన్ నుండి రైతులకు పగటి పూటనే తొమ్మిది గంటల కరంటు ఇవ్వడానికి కెసిఆర్ గారి నాయకత్వంలో అన్ని కార్యక్రమాలు చేయబోతున్నాము. ఇదంతా ఎలా సాధ్యమైంది? ముఖ్యమంత్రిగారి దీక్ష, పట్టుదల, సంకల్పం వల్ల ఇది సాధ్యమైంది. చాలామందికి తెలియని విషయం నాకు చెప్పవచ్చో, చెప్పకూడదో తెలియదు. కాని ముఖ్యమంత్రిగారితో సన్నిహితంగా పని చేసే అదృష్టం ఆ భగవంతుడు నాకు కల్పించాడు. ఈ కరంటు విషయంలో సంవత్సరన్నర కాలంగా వారు పడుతున్న తపన, చేస్తున్న శ్రమ కొనియాడదగింది. వారు ఒక నియమం పెట్టుకున్నారు. వారు ప్రతి రోజూ ఎంత కరంటు డిమాండు ఉంది, ఎంత అవైలబిలిటీ ఉంది, ఎఫిషియన్సీలో ఎంత సేవ్ చేయవచ్చు, ఎంత మనం పవర్ ప్రొడక్షన్ ఎక్కువ చేయవచ్చు, ఎంత కొనవచ్చు, ఎంతకు కొనచ్చుననే విషయాల మీద ప్రతి రోజూ జెన్‌కో అధికారులతో ఉదయం మానిటర్ చేసి కాని టిఫిన్ చేయరు., అదే విధంగా రాత్రి పూట ఉదయం పూట మాట్లాడిన దాని మీద సమీక్షచేసి కాని రాత్రి భోజనం చేయరు. తనకు తానుగా కరంటు పవర్ మీద ప్రతి రోజు మానిటరింగ్ చేసిన తరువాతనే గత సంవత్సరం కాలంగా భోజనం ముట్టకూడదని నియమం పెట్టుకొని కష్టపడుతున్నారు. ఆ విధంగా తెలంగాణ కట్లను పారద్రోలి వెలుగులతో నింపడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇంతకుముందు ఎండాకాలం వస్తే ఉక్కపోతలు, కరంటు కోతలు రైతుల సబ్‌స్టేషన్ల ముట్టడి, రాస్తారోకోలు జరిగాయి. మన ఎమ్‌ఎల్‌ఏలు కూడా అసెంబ్లీకి లాంతర్లు, ఎండిపోయిన వరి కంకులు పట్టుకొని వచ్చేవారు. అటువంటి వాటిని మేము చూశాము. సంవత్సరంన్నర కాలం నుండి ఆ దృశ్యాలు కనిపిస్తున్నాయా? లేదే. ఇది తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్‌గారి పాలన సాధించిన విజయమని ఈ సందర్భంగా గట్టిగా చెబుతున్నాను.

తెలంగాణ ఉద్యమ ట్యాగ్‌లైన్ నీళ్లు, నియామకాలు, నిధులు. వాటిని సాధించే దిశలోనే సంవత్సరంన్నర కాలంగా ముఖ్యమంత్రిగారు శ్రమిస్తున్నారు. ఆ విషయాన్ని తెలంగాణ సమాజం గుర్తించింది. కాని ఇంకా మా సోదరులు గుర్తించడం లేదు. తెచ్చుకున్న తెలంగాణలో కృష్ణ, గోదావరి నదులలోని నీళ్లు మన బీడు భూములకు మళ్లించుకొని వాటిని సస్యశ్యామలం చేసుకోవడమే తెలంగాణ జల విధానం . ఈ దిశలోనే తెలంగాణ ప్రభుత్వం కృష్ణ, గోదావరి నదులలో మన వాటకు దక్కవలసిన సంపూర్ణ నీటిని మిగులు జలాలతో సహా సంపూర్ణంగా వినియోగించుకొని మన పంట పొలాలను సస్యశ్యామలం చేసుకోవాలనే ఉద్దేశ్యముతోటే ఈ రోజు రీ ఇంజనీరింగ్ జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు గత సంవత్సర కాలంగా వేల గంటలు దీని మీద ఇరిగేషన్ అధికారులతో, ఇంజనీర్లతో కూర్చుని సమీక్షలు చేస్తేనే ఒక రూపుకు వచ్చింది. దానిలో భాగంగానే ఈ రోజు గోదావరి నది మీద ప్రాణహిత, కాళేశ్వరం, భక్త రామదాసు తదితర ప్రాజెక్టులను పూర్తి చేస్తే మొత్తం ఉత్తర తెలంగాణ మొత్తం సస్యశ్యామలం అవుతుందని ఉద్దేశ్యముతో ఈ ప్రభుత్వం ఉంది. దక్షిణ తెలంగాణలో కృష్ణా నది మీద పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్, డిండి ప్రాజెక్టులు చేసుకుంటే అక్కడ దక్షిణ తెలంగాణ బాగుపడుతుందనే ఉద్దేశ్యముతో ప్రభుత్వం ఉంది. తెలంగాణ వస్తే నీటి యుద్ధాలు జరుగుతాయన్నారు. ఎక్కడ జరిగాయి? నీటి యుద్ధాలు జరుగుతున్నాయా? ఒప్పందాలు జరుగుతున్నాయా? ఒకసారి గమనించాలి. 40 సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్య కెసిఆర్‌గారి వ్యూహంతో, దౌత్యంతో, హరీశ్‌రావుగారి కంటిన్యుయస్ పర్స్యుయెన్స్‌తో మొన్న ముంబాయిలో మన గోదావరిపై మన ప్రాజెక్టులకు ముంబాయి రాష్ట్రాన్ని ఒప్పించాము. ఒక చారిత్రాత్మకమైన ఒప్పందం కూడా చేసుకోవడం జరిగింది. దానికి కూడా ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ప్రజలంతా గమనిస్తున్నారు. మనకు నీళ్లు వస్తాయంటే దానిలో కూడా విమర్శలు చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారు. వారు నవ్వుకుంటున్నారు అధ్యక్షా. ముంబాయికి ముఖ్యమంత్రిగారితో నేను కూడా వెళ్లాను.

1.00 ప. ఒప్పందం జరిగింది. దాంతో ముఖ్యమంత్రి గారి ముఖంలో సంతోషం కనపడింది. అప్పుడు ఇరిగేషన్ మంత్రిగారు, అధికారులు, జోగు రామన్న గారు అందరూ ఉన్నారు. మేము రాజ్‌భవన్‌కి తిరిగి వచ్చాము. లాంజ్‌లో కూర్చున్నాము. రాజకీయాలలో ఉన్నప్పుడు ఎవరైనా ఎంఎల్‌ఏ కావాలని అనుకుంటారు తరువాత మంత్రి అవ్వాలని అనుకుంటారు, తరువాత ముఖ్యమంత్రి కావాలని ఆ తరువాత ప్రధానమంత్రి కావాలని ఆపై రాష్ట్రపతి కావాలని అనుకుంటారు. మేము అందరం ఆ రోజు లాంజ్‌లో కూర్చున్నప్పుడు, ముఖ్యమంత్రి గారు, కళ్లనుంచి నీళ్లు తెచ్చుకున్నారు. నా జీవిత ఆశయం తెలంగాణ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాము, తెలంగాణ రాష్ట్రాన్ని చూశాను, ఇక ఇప్పుడు తెలంగాణ పొలాల్లో నీళ్లు పారడం చూసే దాకా ఆ భగవంతుడు నన్ను బతికిస్తే చాలు అని అన్నారు. ఇంత గొప్ప ఆశయం కలిగిన వ్యక్తి ఆయన. ఇంకా 37 సంవత్సరాలు ఆయన ఆరోగ్యంతో బతుకుతారు. తెలంగాణ బీడు భూముల్లో నీళ్లు పారుతాయి. ఆ భగవంతుడు తప్పకుండా అనుగ్రహిస్తాడు. ఏదో ఒకరోజున ఈ దేశానికినాయకత్వం వహిస్తాడని నేను భగవంతుడిని కోరుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్రం రాక ముందు తెలంగాణ ప్రాంతంలో రోడ్లు ఏ విధంగా ఉండేవి? ఆ రోడ్ల కోసం సంవత్సరానికి ఎంత ఖర్చుపెట్టారో ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నవారికి తెలుసు. ఒక సంవత్సరంలో, తెలంగాణ ప్రాంతంలో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ రూ.300 కోట్లు, ఆర్ అండ్ బి శాఖ రూ. 500 కోట్లు కంటే ఎక్కువ ఖర్చుపెట్టలేదు. ఆ రోజు అధికారంలో ఉన్న వాళ్లు మొత్తం రూ. 800 కోట్ల కంటే ఖర్చుపెట్టలేదు. రోడ్లకు సంబంధించి ఈ ప్రభుత్వం ఒక విధానాన్ని తీసుకున్నారు. ప్రతిపక్ష సభ్యుల నియోజకవర్గం, అధికార పక్ష సభ్యుల నియోజకవర్గం అని చూడకుండా అయిదు సంవత్సరాలు దాటిన ప్రతి బీటి రోడ్డును రెన్యువల్ చేయాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి బస్సులు వెళ్లడానికి వీలుగా మంచి బీటి రోడ్డును వేయాలని, మండల కేంద్రాల నుండి జిల్లాలకు మంచి రోడ్డులు వేయాలని, జిల్లాల నుండి హైదరాబాదుకు నాలుగు లైన్ల రోడ్లను వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది, ఆ దిశగా చర్యలు కూడా మొదలయ్యాయి. పంచాయత్‌రాజ్ డిపార్ట్‌మెంట్ ఈ సంవత్సరం రూ. 3000 కోట్లు, ఆర్ అండ్ బి శాఖ రూ. 5000 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. దాదాపు రూ. 8000 కోట్లు గత సంవత్సరం రోడ్లకు సంబంధించి ఈ ప్రభుత్వం ఖర్చుపెట్టింది. గత ప్రభుత్వాలు చేసిన దానికంటే పదింతలు ఎక్కువగా రోడ్లు కనబడుతున్నాయి. ప్రజలకు కనిపిస్తున్నాయి, ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. మా ప్రతిపక్ష పార్టీలు తప్ప అందరూ సంతోషంగా ఉన్నారు. వాళ్ల నియోజకవర్గాలలో రోడ్లు వేస్తున్నారు. ఈ విషయం వాళ్ల ఆత్మలకు తెలుసు. వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎనభై శాతం పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. అందుకు ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి హైదరాబాద్‌లో కూడా స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద సిగ్నల్ ఫ్రీ జోన్‌గా మల్టీ ఫ్లైఓవర్లు ఏర్పాటు చేసుకోవాలని, అందుకు రూ. 2200 కోట్లు మేరకు పనులను మొదలుపెట్టడం జరిగింది. హైదరాబాద్ నగరం నుండి నల్గొండ వైపు వెళ్లే దారి రద్దీగా ఉంటుంది. ఎల్‌బి నగర్ నుండి రింగ్ రోడ్ వైపు ఒక స్కైవేను, వరంగల్ నుండి ఉప్పల్ వైపు మరొక స్కైవేను, ఈ విధంగా మొత్తం నాలుగు స్కైవేలను ఏర్పాటు చేసుకుంటే, చుట్టూ జిల్లాల నుండి వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది ఉండదని ప్రభుత్వం సంకల్పించి నిర్ణయం తీసుకుంది. మూసి రివర్‌కు సంబంధించి 45 కిలోమీటర్ల వరకూ ఒక ఫ్లైఓవర్‌ను తక్షణమే ఏర్పాటుచేసుకోగలిగితే మన హైదరాబాద్‌కు ట్రాఫిక్ సమస్య బాగా తగ్గించిన వారమవుతామని ప్రభుత్వం సంకల్పించింది. తొందరలో ఆ ప్రణాళికలు సిద్ధం కాబోతున్నాయి. ఈ రకంగా రోడ్ల కోసం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

ముఖ్యమంత్రి గారు స్వయంగా వ్యవసాయదారుడు. ఆయన చూపు ఎప్పుడూ వ్యవసాయం పైనే ఉంటుంది. ఆ శాఖకు పోచారం శ్రీనివాస్‌రెడ్డి గారు మంత్రిగా ఉన్నారు. రైతు రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీకి నిధులు వెచ్చించడం జరిగింది. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్, పాలీహౌస్‌లకు సంబంధించి ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా సబ్సిడీలను ఎక్కువగా పెంచుకోడానికి, రైతులకు కావలసిన 9 గంటల కరెంట్‌కు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. మిషన్ కాకతీయ పథకం ద్వారా భూగర్భజలాలు పెరిగి బోర్లు మంచిగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గోదావరి, కృష్ణా నదులకు సంబంధించిన ప్రాజెక్టుల ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. అన్ని మండల కేంద్రాలలో అయిదు లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో గోడౌన్లను ఏర్పాటు చేసుకుంటున్నాము. రైతుల ధాన్యం ఎక్కడ నిల్వ చేసుకోవాలో తెలియయడం లేదు. గోడౌన్ ఫెసిలిటీని వారికి కల్పిస్తే, వారి సరుకును గోడౌన్లలో పెట్టుకోవచ్చు. తరువాత మళ్లీ ఆ సరుకును అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 1000కోట్లు గోడౌన్ల కోసమే ఖర్చుపెట్టడం జరిగింది. నా నియోజకవర్గంలో అయిదు లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో అయిదు గోడౌన్లు కడుతున్నాము. మూడు గోడౌన్ల నిర్మాణం పూర్తయ్యింది. రెండు గోడౌన్ల నిర్మాణం సగం పూర్తయ్యింది. ఈ పనులు ప్రజలకు కనబడుతున్నాయి. అందుకు కేసీఆర్ గారికి, హరీష్‌రావు గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అందుకే ఈ ఆదరణ. ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. తెలంగాణ రాష్ట్రం వస్తే శాంతిభద్రతల సమస్య వస్తుంది, హైదరాబాద్‌లో హిందూ, ముస్లింలు కొట్టుకుంటారు, నక్సలైట్ల సమస్య వస్తుంది, పరిశ్రమలు రావు అని దుర్మార్గ ప్రచారం చేశారు. హైదరాబాదులో హిందూ, ముస్లిమ్లు గొడవలు లేవు, నక్సలైట్ల సమస్య లేదు. అదే విధంగా క్రైంరేటు గణనీయంగా తగ్గింది. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీసు సిబ్బందికి, సిటీ పోలీస్ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఖైరతాబాద్‌లో నగల దుకాణాలు ఎక్కువగా ఉంటాయి. నేను ఒకసారి నగల వ్యాపారులతో మాట్లాడుతూ , మా ప్రభుత్వం ఈ విధంగా చేస్తుందని చెప్పినప్పుడు వారు ఏమన్నారంటే, మీరు ఒకటి మరచిపోయారు అన్నారు.

اس تاجر نے کہا کہ میں بھول گیا۔ میں نے پوچھا کہ کیا بھول گئے؟ اس نے کہا کہ ہم دکاندار ہیں، ہمارے پاس دکان ہے۔ آج حیدرآباد میں جو پولیس ہے، اس کا رویہ پورا بدل گیا ہے۔ پہلے ہم گئے تو پولیس اسٹیشن میں بیٹھ کر بات بھی نہیں کر سکتے تھے۔ کانسٹیبل بھی ہم کو عزت نہیں دیتے تھے، لیکن آج ہم ACP کے پاس، DCP کے پاس جا کر بیٹھ رہے ہیں، کمشنر کے پاس بھی ہم جا کر بیٹھ کر بات کر رہے ہیں۔ آج کوئی collection کا معاملہ نہیں ہے۔ اس سے پہلے پولیس والے آ کر پیسے لے کر جاتے تھے، آج وہ معاملہ بھی نہیں ہے۔ ہم بہت خوش ہیں اس سرکار سے، اس پولیس سے۔

1.10 మ. అని ఆ మార్వాడీ ఆయన అన్నారు. ప్రజలకు అన్ని రకాల సేవలు అందుతున్నాయి కాబట్టే ఈ సందర్భంగా హైదరాబాదు, సైబరాబాదు సిటీ పోలీసులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తున్నందుకు మనం టి.ఎస్.ఐపాస్‌ను ప్రవేశపెట్టుకోగలిగాం. గడచిన ఎనిమిది నెలల కాలంలోనే వంద ఇండస్ట్రీలు రూ.35వేల కోట్ల పెట్టుబడితో టి.ఎస్.ఐపాస్ కింద మన రాష్ట్రానికి రావడం జరిగింది. కేటీఆర్ గారి ఆధ్వర్యంలో ఐ.టి రంగం కూడా చాలా బ్రహ్మాండగా ముందుకు సాగుతున్నది. ప్రపంచంలోనే పేరుపొందిన పెద్ద పెద్ద కంపెనీలు అమేజాన్, ఆపిల్, గూగుల్ కంపెనీల కేంద్ర కార్యాలయాలు అమెరికాలోనే ఉన్నాయి ఇంకెక్కడా వారి కార్యాలయాలు పెట్టుకోలేదు. ఇప్పుడు సదరు కంపెనీలు రెండవ కేంద్ర కార్యాలయాలుగా మన హైదరాబాదులో ఏర్పాటుచేయబోతున్నామని సమాచారంతోబాటు ఆమేరకు ప్రకటన కూడా చేశారు. ఐ.టి రంగం, 500 కంపెనీలతోబాటు 1300 డొమెస్టిక్ ఐ.టి యూనిట్స్ ద్వారా రూ. కోట్ల ఎగుమతులు ఈ సంవత్సరం ఈ రాష్ట్రం నుంచి జరిగింది. రేవంత్‌రెడ్డి గారు ఇది గమనించాలి. గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం 16 శాతం వృద్ధి ఎక్కువ. దేశంలోనే అందరికంటే ఎక్కువ గ్రోత్ ఐ.టి రంగంలో ఉన్నదని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

తెలంగాణ వస్తే ఏం వస్తుంది, కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయితే ఏం చేస్తాడు, టీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ఏమైతుంది అన్న వారందరికీ గడచిన 21 నెలలుగా కేసీఆర్ గారు చేస్తున్న జనరంజకమైన పాలననే సమాధానమని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం, మన ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారే ముఖ్యమంత్రి కావడం, వారి నాయకత్వంలోనే బంగారు తెలంగాణకు బాటలుపడటాన్ని ఇదొక సువర్ణావకాశంగా భావిస్తూ, ఈ చరిత్రలో నేను కూడా భాగమైనందుకు ధన్యుడనని ప్రగాఢంగా విశ్వసిస్తూ మరొక్కసారి గవర్నర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి(మైకు లేకుండా)( కొడంగల్) ః అధ్యక్షా, గౌరవ సభ్యుడు నాపేరు ప్రస్తావించారు కాబట్టి నాకు వివరణ ఇచ్చేందుకు ఒక నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్ః రేవంత్‌రెడ్డి గారూ మీరు కూర్చోండి.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి(మైకు లేకుండా)ః అధ్యక్షా, గౌరవ సభ్యుడు నాపేరు ప్రస్తావించారు కాబట్టి నాకు వివరణ ఇచ్చుకునే అవకాశమివ్వాలి. మీరు సభా సంప్రదాయాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ఃచాలా సందర్భాలలో ఇలాంటి సందర్భాలు వస్తున్నాయి. ఇంకొకసారి అలా జరగకుండా చూసుకుందాం .

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి(మైకు లేకుండా)ః అధ్యక్షా,గౌరవ సభ్యుడు నాపేరు ప్రస్తావించినప్పుడు వివరణ ఇచ్చుకునే హక్కు నాకు ఉంటుంది. మా హక్కులను కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉన్నది. మేమందరం మీ సభ్యులం. మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎనుకున్నాం.

మిస్టర్ స్పీకర్ః స్పోర్టివ్‌గా తీసుకోవలసిన విషయాలను కూడా సీరియస్ చేస్తే ఎలా?

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి(మైకు లేకుండా)ః అధ్యక్షా, గౌరవ సభ్యుడు నాపేరు ప్రస్తావించినప్పటికీ నాకు వివరణకు అవకాశమివ్వని రూలింగ్ ఇవ్వండి. నాకు మైక్ ఇవ్వనని రూలింగ్ ఇవ్వండి. ఇప్పుడు సభ్యుడు నాపేరు ప్రస్తావించినప్పటికీ నాకు మైకు ఇవ్వనందున, ప్రతిపక్ష సభ్యులు పాలకపక్షం సభ్యుల పేర్లు ప్రస్తావించినప్పుడు కూడా అదే విధానాన్ని అవలంభించాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః సభ్యులు మాట్లాడిన విధానాన్ని బట్టి సంబంధిత సభ్యుడికి మాట్లాడే అవకాశమివ్వడం జరుగుతుంది. కాబట్టి దీనిని ఇష్యూ చేయకుండా వదిలేయాల్సిందిగా కోరుతున్నాను.

**డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి)ః అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్ గారు ఈనెల పదవతేదీనాడు తెలంగాణ రాష్ట్ర ఉభయసభలనుద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నాకు మాట్లాడటానికి అవకాశమిచ్చిన మీకు మొట్టమొదటగా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సందర్భంగా తమరి దృష్టికి ఒక విషయం నేను తీసుకొస్తున్నాను. మన రాష్ట్ర గవర్నర్ గారు రెండు రాష్ట్రాలకు గవర్నర్‌గా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా మన మాదిరిగానే ఉభయసభలనుద్దేశించి శాసనసభలో వారు ఆరోజు చేసిన ప్రసంగం ఏమిటంటే అశాస్త్రీయ రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్

** An asterisk before the name indicates confirmation by the Member.

రాష్ట్రం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నదనే మాట మొదటి పేరాలోనే చెప్పారు. అదే గవర్నర్ గారు మన శాసనసభలోకొచ్చి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే పురోగతి, అభివృద్ధి అనే నూతన శకానికి నాంది పలుకుతూ తన పౌరుల ఎన్నో ఆశల మధ్య ఏర్పడిందని మనలను సంతృప్తి పర్చే విధంగా మనకు చెప్పారు. గవర్నర్ గారు చేసిన ప్రసంగంలో చాలాచోట్ల నా ప్రభుత్వం, నా ప్రభుత్వం అనే మాట చెప్పినప్పుడు పక్క రాష్ట్రంలో వారి ప్రభుత్వమే, ఇక్కడ కూడా వారి ప్రభుత్వమే. రెండు కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్లు చేస్తే దాని అర్థమేమిటని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అటు చంద్రబాబునాయుడి గారి ప్రభుత్వం ఇటు చంద్రశేఖర్ రావు గారి ప్రభుత్వమనే మాట చెబితే ఆ కాంట్రవర్సీ ఉండేది కాదని తమరికి మనవి చేస్తున్నాను.

1.20 మ. తెలంగాణ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో చాలా విషయాలను వారు ప్రస్తావించలేదు. ముఖ్యంగా రాష్ట్రంలో కరవు విలయ తాండవం చేస్తోంది. ఇది మన దురదృష్టం. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. మనది ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రం. గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం కూడా వర్షాలు లేవు. కరవుతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం స్పందించి మన ఈ రాష్ట్రంలో కరవుతో బాధపడిన చాలా మండలాలని కరవు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిన ప్రస్తావన కూడా వారి ప్రసంగంలో ఎక్కడా చోటు చేసుకోలేదు. అదేవిధంగా కరవు సందర్భంగా రైతు రుణ మాఫీ ఏకకాలంలో జరగకపోవడం వల్ల రైతుల ఆత్మహత్యలు చాలా ఎక్కువగా జరిగాయి. దాదాపుగా 1200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అలాంటి ఆత్మహత్యలు జరిగిన రైతు కుటుంబాలను ఆదుకుంటామనీ కూడా వారి ప్రసంగంలో చెప్పలేదు. విద్యార్థిలోకం వారియొక్క పాఠశాలలు, కళాశాలలు అన్నింటిని వదిలిపెట్టి తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములై తెలంగాణను సాధించటానికి వీరోచిత పోరాటం చేయడం జరిగింది. అటువంటి విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియింబర్స్‌మెంట్ విషయంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విషయంలో రెండు లక్షల రూపాయల వరకు రియింబర్స్‌మెంట్, బీసీ, మైనారిటీలకు EBCలకు ఒక లక్ష రూపాయల వరకు రియింబర్స్‌మెంట్ చేస్తున్నాం. ఆ విషయం కూడా వారి ప్రస్థావనలో రాలేదు. తెలంగాణ ఏర్పడిన తరువాత మనకు లక్ష ఏడు వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనీ, సాధ్యమైనంత త్వరలో తెలంగాణ సర్వీస్ కమీషన్‌ను ఏర్పాటు వాటిని భర్తీ చేస్తామని ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన మొదటి సమావేశంలో అనుకున్నాము. ఈ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో కూడా ఈ విషయం గురించి చాలా వివరంగా మాట్లాడుకోవడం జరిగింది. ఈరోజు హైదరాబాద్, సికింద్రాబాద్ చుట్టు ఉండే రంగారెడ్డి జిల్లాల్లో ఉండే ప్రభుత్వ కార్యాలయాల్లో సీమాంధ్రులు అనేక కారణాల చేత ఈ ఉద్యోగాలను ఆక్రమించుకున్న వాళ్లను వెనకకు పంపించినట్లైతే 125000 వేల ఉద్యోగాలు అదనంగా అందుబాటులో ఉంటాయి. ఆ ప్రకారంగా మొత్తం 232000 ఉద్యోగాలు ఉంటాయి. ఈ మొత్తం ఉద్యోగాలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారనే విషయం వారి ప్రసంగంలో చోటు చేసుకోలేదు . ఈ సమాజంలో ఉండేటువంటి మైనారిటి వర్గాల వారికి గౌరవ ముఖ్య మంత్రి గారు టీఆర్ఎస్ మానిఫెస్టోలో, ఎన్నికల ప్రచారం సందర్భంలో వారికి 12 శాతం రిజర్వేషన్లను ఇస్తామనీ వాగ్ధానం చేయడం జరిగింది. అధికారంలోకి వచ్చి 21 మాసాలు పూర్తైంది. ఈ సమయంలోగా వీటిని కల్పిస్తామనే విషయం కూడా వారి ప్రసంగంలో చోటు చేసుకోలేదు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లను ఇస్తామనే మాటను కూడా చెప్పడం జరిగింది. ఈ అంశం ప్రస్థావన కూడా వారి ప్రసంగంలో లేదు. ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూమి, భూమి లేని వ్యవసాయ కూలీగా ఉండేవారికి 3 ఎకరాల భూమి ఇస్తామనే వాగ్ధానం టీఆర్ఎస్ మానిఫెస్టోలో ఉంది. ఇలాంటి ఎంత మందిని గుర్తించాం, ఇంకెంతమందికి ఏ టైమ్‌లోగా ఇస్తామనే మాటను కూడ చెప్పలేదనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను. తెలంగాణ ఉద్యమంలో బలిదానం చేసుకున్న 1200 మంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతి మొదటి అసెంబ్లీ సమావేశంలోనే గౌరవ ముఖ్యమంత్రి గారే 1200 అశువులు బాశారని తీర్మానం చేయడం జరిగింది. కానీ, ఇప్పటివరకు కేవలం 400 మందిని మాత్రమే గుర్తించి వాళ్లకే కొద్దోగొప్పో సహాయం చేయడం జరిగింది. మిగతా వారికి ఎప్పుడు సహాయం చేస్తామనే విషయాన్ని కూడా ఇందులో ఎక్కడా కూడా పొందుపరచలేదు. తెలంగాణ బాగా వెనకబడిపోవడానికి ప్రధాన కారణం మనకు విద్యా విషయంలో వెనకబాటు తనమే. కేజీ నుంచి పీజీ అనే నినాదంతో ఎన్నికలకు పోవడం జరిగింది. అలాంటి విద్యను ఏ సమయంలో అమలు చేస్తామనే విషయం కూడా వారి ప్రసావనలో రాలేదు. అదేవిధంగా 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పరిపాలన సౌలభ్యం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల సందర్భంలో, మ్యానిఫెస్టోల్లో ఈ జిల్లాలను 24 జిల్లాలుగా చేస్తామని చెప్పారు. దీనిని ఎప్పటిలోగా చేస్తామనే విషయాన్ని కూడా ప్రస్తావించలేదు. అదే విధంగా తెలంగాణలో వాతావరణ సమతుల్యం ఉండటానికి 33 శాతం భూభాగం అడవులతో

కప్పబడి ఉండాల్సినప్పటికి మొత్తంగా చూస్తే ఈ రోజు కేవలం 25శాతం అడవులు ఉన్నట్లుగా పేపర్‌పై ఉన్నది. వాస్తవంగా చూస్తే ఇంకా తక్కువగా ఉన్నాయి. దానిని 33 శాతానికి అధిగమించడానికి ముఖ్యమంత్రి గారు ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం ఎన్ని కోట్ల మొక్కలను నాటారు. దాదాపుగా 40 కోట్ల మొక్కలను పెట్టాలని అనుకున్నాం . ఈ సంవత్సరం ఎన్ని మొక్కలను పెట్టాం, ఇంకెన్ని మొక్కలను మనం పెడతామని, రాబోయే సంవత్సరంలో ఎన్ని మొక్కలను నాటుతామనే విషయం కూడా వారి ప్రస్తావన రాలేదు. అదేవిధంగా ఐటిఐఆర్ గతంలో ఉన్న యూపిఏ ప్రభుత్వమే కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రం ఐటి రంగంలో చాలా ముందుంది. మన ప్రక్కన ఉన్న బెంగుళూరు తరువాత మన తెలంగాణ రాజధాని అయిన హైదరాబాద్‌లో చాలా చక్కటి ఐటి సంస్థలు, Multi National Companies, దేశీయ సంస్థలు ఎన్నో ఉన్నాయి. వీటికి అదనంగా కేంద్ర ప్రభుత్వం ఐటిఐఆర్‌ని కూడా మంజూరు చేసింది. అది ఎప్పుడు కార్యరూపం దాల్చుతుందనే విషయ ప్రస్థావన కూడ లేదు. నేను కూడా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చాను. ఒక మధ్యతరగతి వ్యవసాయదారుడ్ని, ఈరోజు వ్యవసాయం చాలా నిరాదరణకు గురౌతుందని చెప్పడానికి చాలా బాధపడుతున్నానని మీకు మనవి చేస్తున్నాను. ఈరోజు వ్యవసాయం గురించి ప్రభుత్వం మాట్లాడటమే చాలా తక్కువైందనే విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను. ఇలాంటి వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అండ లేకపోతే వ్యవసాయ రంగాన్ని కాపాడలేమని మనవి చేస్తున్నాను. తెలంగాణలోని 95 శాతం మంది రైతులు చిన్న, సన్న కారు రైతులే. ప్రభుత్వం అండ లేకపోతే వీరు వ్యవసాయాన్ని కొనసాగించలేమని మనవి చేస్తున్నాను. తెలంగాణ ఏర్పడిన తరువాత పరిశ్రమల అభివృద్ధి కోసం చక్కటి పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చామని, ఈ విధానాన్ని దేశం మొత్తంలో కూడా గొప్పగా ఉందనే మాట పదే పదే గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. అదే తరహాలో తెలంగాణలో వ్యవసాయాభివృద్ధి విషయంలో కూడా చక్కని వ్యవసాయ పాలసీని తీసుకురావలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. డా. స్వామినాథన్ గారు చాలా గొప్ప శాస్త్రవేత్త. వారు 10 సంవత్సరాల క్రితమే వ్యవసాయానికి సంబంధించి చేసిన రికమండేషన్స్ మరుగున పడి ఉన్నాయి. రైతు పెట్టుబడికి అదనంగా మరో 50 శాతాన్ని జోడించి ఇచ్చినట్లైతే రైతుకు లాభసాటిగా ఉంటుందని లేకపోతే రైతులు వ్యవసాయం చేయలేరని ఏనాడో చెప్పడం జరిగింది. ఆ రికమండేషన్స్‌ని ఇంప్లిమెంట్ చేయమని తమరి ద్వార కోరుతున్నాను. ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం కొత్త పంటల బీమ పాలసీని ప్రకటించింది. గతంలో ఉన్నటువంటి బీమా పాలసీ రైతులకంటే కంపెనీలకే అనుకూలంగా ఉండేది. అలాంటి కొత్తగా ప్రకటించిన పాలసీలో తుదిమెరుగులు దిద్ది రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు జరిగేవిధంగా చేస్తే బాగుంటుంది. ఈ రోజు ఏదైన పరిశ్రమ నష్టపోతే బీమా ద్వారా నష్టపరిహారం పొందే సౌకర్యం ఉంది. ।డపీడలతో రైతులు పంట నష్టపోయిన సందర్భంలో రైతులకు బీమా అమలు చేస్తే రైతులకు మేలు జరుగుతుంది.

1.30 మ. 95 శాతం చిన్న సన్నకారు రైతులే అనుకున్నాం కాబట్టి, ఒకవేళ రైతు భీమా కట్టే పరిస్థితిలో లేకపోతే ఆ డబ్బు కూడా ప్రభుత్వమే చెల్లించి ఆ రైతును భీమా పాలసీలో భాగస్వామిని చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. వ్యవసాయానికి ప్రధానంగా కావాల్సింది నీటి పారుదల. నీటి పారుదలను గౌరవ ముఖ్యమంత్రి గారు బాగా గుర్తించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా నీళ్లు, నియామకాలు, నిధులు వంటి మూడు అంశాల మీదే మన పోరాటం జరిగింది. అర్బన్ నియోజకవర్గాలు తీసేస్తే దాదాపు 100 నియోజక వర్గాలు వ్యవసాయం మీద ఆధారపడినవి మన తెలంగాణలో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి నియోజక వర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడానికి అంటే కోటి ఎకరాలకు నీరు అందించడానికే మా ప్రయత్నమంతా అని వారు చెప్పడం జరుగుతోంది. బచావత్ ట్రిబ్యునల్‌లో ప్రకారంగా తెలంగాణలో సక్రమంగా వాడుకుంటే సరిపోయేంత నీటి కేటాయింపు ఉందని తెలియజేస్తున్నాను. కృష్ణా నదికి సంబంధించి మొత్తం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 811టిఎంసీలు కేటాయిస్తే అందులో తెలంగాణకు 299 టిఎంసీలు అంటే 300 టిఎంసీలు అనుకుందాము. అదే విధంగా గోదావరి నదికి సంబంధించి 1480 టిఎంసీలు ఉంటే అందులో దాదాపు 700 టిఎంసీలు పైగా తెలంగాణకు కేటాయింపు ఉంది. ఈ కేటాయింపులు ఏనాటి నుండో ఉన్నాయి. ఈ రెండు నదుల కేటాయింపులు కలుపుకుంటే 1000 టిఎంసీల పైగా నీళ్ల కేటాయింపు తెలంగాణకు ఉంది. ఆ వెయ్యి టిఎంసీల ద్వారా ...

శ్రీ కె. చంద్ర శేఖర రావు : అధ్యక్షా, చిన్నారెడ్డి గారికి నా విజ్ఞప్తి బచావత్ చేసిన కేటాయింపులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేశారు తప్ప తెలంగాణ రాష్ట్రానికి చేయలేదు. తెలంగాణ రాష్ట్రం కొత్త రాష్ట్రం. మీరు బాగానే చెబుతున్నారు. కానీ, చిన్న సవరణ చేసే అక్కర ఉంది. ప్రధాన ప్రతిపక్షం నుండి మాట్లాడుతున్నారు కాబట్టి, మన శాసన సభలోనే రికార్డ్ కావడం నాకు ఇష్టం లేదు. బచావత్ గోదావరి, కృష్ణాలో ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన కేటాయింపుల నుండి సమైఖ్య పాలకులు

తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన రెండు విషయాలు ఇదే శాసన సభలో ఆ నాటి ముఖ్యమంత్రులు చెప్పారు. కృష్ణా నదిలో మనకు కేటాయించింది 368 టిఎమ్‌సీలు. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి గారు అప్పటి తెలుగు దేశం పార్టీలో ఉండి, నీటి పారుదల శాఖ మంత్రిగా ఉండి ఇదే శాసన సభలో చెప్పారు. అప్పుడు నాతోబాటు చిన్నారెడ్డి గారు కూడా సభలో ఉన్నారు. దయచేసి అది కొంచెం కరెక్ట్ చేస్తే మంచిది. ఇది రికార్డ్‌లోకి పోతుంది అది మన రాష్ట్రానికి మంచిది కాదు. రెండవది గోదావరిలో 700 టిఎమ్‌సీలని చెప్పారు. కానీ, సమైఖ్య పాలకులు మనకు చేసిన కేటాయింపులు ప్రాజెక్టుల వారీగా వివరాలు ఉన్నాయి. నేను ఆ మెటీరియల్‌ను సభకు తీసుకురాబోతున్నాను. అది 950 టిఎమ్‌సీలు ఉంది. కొత్తగా చేరిన కాంతనపల్లి, దేవాదుల, ప్రాణహిత చేవెళ్ల వీటన్నింటిని కలిపినప్పుడు నిజాం సాగర్, ఎస్ఆర్ఎస్‌పి, సింగూరు ఇవన్నీ పోను మైనర్ ఇరిగేషన్‌లో కలిపినప్పుడు కృష్ణాలో సమైఖ్య పాలకులు కేటాయించి ఆన్ రికార్డ్ శాసన సభా పూర్వకంగా చెప్పింది 368 టిఎమ్‌సీలు. గోదావరిలో 950 టిఎమ్‌సీలని చెప్పారు. నేను ఇదే సరి చేద్దామని అనుకున్నాను.

శ్రీ జి. చిన్నా రెడ్డి : అధ్యక్షా, నా ఉద్దేశంలో ఈ రోజు కోటి ఎకరాలకు సాగునీరు ఇవ్వాలంటే 1000 టిఎమ్‌సీల నీళ్లు అవసరమౌతాయి. ఒక్కొక్క టిఎమ్‌సీ 10వేల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉండేటప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా 1000 టిఎమ్‌సీల కంటే ఎక్కువగానే మనకు అలాట్‌మెంట్ ఉంది. గతంలో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకులు ఆ నీటిని తెలంగాణకు ఇవ్వకుండా తీసుకుపోయే ప్రయత్నం చేశారు. కాబట్టే, ఇంత కాలంగా మనం ఆ సాగు నీటికి నోచుకోలేక పోయామని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా కోటి ఎకరాలకు సాగు నీరు ఇచ్చే అవకాశం ఉంది కాబట్టి, మిగులు జలాల పైన ఎక్కువగా ఆధార పడకుండా నికర జలాల ద్వారా ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటే తప్పకుండా AIBP క్రింద గాని, కేంద్ర ప్రభుత్వ సహకార పొందడానికి గాని, తెలంగాణను హరిత తెలంగాణ చేసుకోడానికి, సస్యశ్యామలం చేసుకోడానికి ఎంతో ఉపయోగ పడుతుంది.

ఈ మధ్య గౌరవ ముఖ్యమంత్రి గారు మహారాష్ట్రకు వెళ్లి ఏదైతే ఒప్పందం చేసుకుని రావడం జరిగింది, ఆ ఒప్పందం కొత్తదేమీ కాదని నా ఉద్దేశం. గతంలో గౌరవనీయులు వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1975 సంవత్సరంలో ఎస్.బి.చౌహాన్‌తో ఇలాంటి ఒప్పందమే చేసుకోవడం జరిగింది. తరువాత 2012 సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి గారు శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి పృధ్విరాజ్ చౌహాన్‌తో కూడా ఇలాంటి ఒప్పందమే చేసుకోవడం జరిగింది. దాని తరువాత మొన్నటి రోజున గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దేవేంద్ర ఫడ్నవీస్ గారితో ఈ ఒప్పందం చేసుకుని రావడం జరిగింది. కానీ, దీనిలో కొన్ని అనుమానాలు ఏమంటే, తుమ్మిడిహట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తు ఉండాల్సిన ఆనకట్టను 148 మీటర్లకే తగ్గించడం జరిగిందని. దాని వలన నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుంది. దాని వలన తెలంగాణకు నష్టం కలుగుతుందన్న ఆలోచన చాలా మందికి ఉంది. ఈ విషయమై ముఖ్యమంత్రి గారి సమాధానంలో ప్రజల అనుమానాలను నివృత్తి చేయాల్సిందిగా తమరి ద్వారా వారిని కోరుతున్నాను. మరో ఆనకట్ట మేడిగడ్డ 103 మీటర్లు ఉండాల్సిన చోట 101 లేక 102 metersకు తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ మాదిరిగా తెలంగాణ ప్రాంతం శాశ్వతంగా గోదావరి జలాల వాటాను తగ్గించుకునే పరిస్థితి రాబోతోందన్న మాట చాలా మంది చెప్పడం జరుగుతుంది. కాబట్టి, ఈ విషయాలు సాధ్యమైనంత త్వరగా నివృత్తి చేసుకోగలిగితే ప్రజలలో ఉండే అనుమానాలు కొంత వరకు తీరడానికి అవకాశం ఉంటుంది.

గత ఉమ్మడి రాష్ట్ర పాలకుల నిర్వాకం వలన మహబూబ్ నగర్ జిల్లా చాలా నష్టపోయింది. మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న జూరాల ప్రాజెక్టు భూమ్యాకర్షణ ద్వారా పారే ప్రాజెక్ట్. దీనికి సంబంధించి 18టిఎమ్‌సీలు కేటాయించారు. కానీ, 12టిఎమ్‌సీలకే ప్రాజెక్ట్ కట్టారు.

అదే విధంగా ఎప్పుడో నిజాం కాలంలో పూర్తి అయిన RDS ప్రాజెక్టుకు 16 టిఎమ్‌సీలు కేటాయిస్తే కనీసం ఈరోజు 30వేల ఎకరాలకు కూడా సాగు నీరు ఇచ్చే పరిస్థితి లేదు. అలాట్‌మెంట్‌లు ఉన్న ప్రాజెక్టులే నీటి నిల్వ సామర్థ్యం తగ్గించి కట్టుకునే పరిస్థితి మనకు వచ్చింది. ఏదో అనుమతులు పొందాలి కదా అని తగ్గించుకుంటూ పోతే శాశ్వతమైనటువంటి నష్టం రాష్ట్రానికి జరుగుతోంది. కాబట్టి, ఆ విధంగా కావద్దని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మహబూబ్ నగర్ జిల్లాలో 4 పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియనిది కాదు. వారు గత టర్మ్‌లో లోక్ సభ సభ్యునిగా మహబూబ్‌నగర్ జిల్లా నుండే ప్రాతినిధ్యం వహించడం జరిగింది. అక్కడి నుండే వారు తెలంగాణ పోరాటాన్ని కూడా చేయడం జరిగింది. అలాంటి నాలుగు ప్రాజెక్టులు కేవలం 1000కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పూర్తి చేస్తే మహబూబ్‌నగర్ జిల్లాలో 8లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉంది. వర్షా భావంతో బాధ పడే జిల్లా, నిత్యం కరవుతో బాధ పడే జిల్లా 8లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందంటే అంతకంటే సంతోషం ఇంకోటి ఈ జిల్లాలో ఉండదు. కాబట్టి, 1000కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ఒక

టైంబౌండ్ ప్రోగ్రామ్‌తో ప్రాజెక్టును పూర్తి చేయమని కోరుతున్నాను. ఈ 4 ప్రాజెక్టులే కాకుండా గత ప్రభుత్వంలో మొదలు పెట్టిన 27 ప్రాజెక్టులకు కూడా కావాల్సిన డబ్బును కేటాయించి పూర్తి చేస్తే ఆ పేరు మీకే ఉంటుందని మనవి చేస్తున్నాను.

పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొదట జూరాల సోర్స్‌గా అనుకున్నా, అనుకోకుండా శ్రీశైలం సోర్స్‌గానే తీసుకోవడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ KLI (Kalwakurthy Lift Irrigation) డూప్లికేషన్ అవుతోంది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు జిల్లాలోనే పెద్ద ప్రాజెక్టు. 4లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చే పెద్ద ప్రాజెక్టు. 40టిఎమ్‌సిల వరద జలాల నీటిని విరివిగా వాడుకునే ప్రాజెక్టు. దీనిని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రక్క నుండే తీసుకోవడం వల్ల అంటే 2–3 పంటలకు నీళ్లు ఇచ్చే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పొలాలు 30వేల ఎకరాలు రిజర్వాయర్లు, కాల్వల పేరుతో ల్యాండ్ అక్వైర్ చేయడం జరుగుతోంది. కాబట్టి, ఆ మాదిరి కాకుండా, మొదట జూరాల సోర్స్‌గా అనుకున్నాము అది జిల్లాలో ఉత్తరాన పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దక్షిణ భాగాన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఉంటే ఆ రెండు జిల్లాకు జీవ నదులుగా, జీవ కాల్వల మాదిరిగా ఆ జిల్లా స్వరూపమే మారిపోతుంది. టెండర్లు కూడా నిన్ననే ఓపెన్ అయ్యాయని విన్నాను. కానీ, మొదటి ఆలోచనే బాగుంటుందని నా మనవి అని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను.

1.40 ప. అధ్యక్షా, "మిషన్ కాకతీయ" పథకం క్రింద సంవత్సరానికి 9,000 చెరువులను మనం పూర్తి చేయాలని, ఐదు సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 45,000 చెరువులను మనం బాగు చేయాలనే నిర్ణయం తీసుకున్నాము. కానీ ఈ సంవత్సరం 6,000 చెరువులు మాత్రమే చేయగలిగాము. ఈ సంవత్సరం 9,000 చెరువులు చేయాలనే ఆలోచన చేస్తున్నాము. తమరి ద్వారా గౌరవ నీటి పారుదల శాఖ మాత్యులకి నా మనవి ఏమిటంటే, ఈ పనులన్నీ కూడా మనం మార్చిలో మొదలు పెడితే వర్షాకాలంలోపు పూర్తి చేయలేము. ఎందుకంటే వర్షం పడితే చెరువు పని మనం చేయలేము. కనుక తమరి ద్వారా మనవి ఈ పనులు సెప్టెంబరు వర్షాకాలం అయిన తరువాత అక్టోబరు మాసంలో మొదలు పెడితే మనం జూన్, జూలై మాసాల వరకు చాలా వరకు పూర్తి చేసే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. గడిచిన సంవత్సరం ఆ పని చేయలేకపోయాము. ఎందుకంటే, మొదటిసారి ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాము. కనుక అనుమతులు తీసుకోవడం కానీ, గుర్తించడం కానీ, వీటన్నింటిలో కొన్ని ఇబ్బందులు జరిగాయి. కనీసం రెండవ సంవత్సరంలోనైనా ఈ పనులు అక్టోబర్‌లో మొదలవుతాయని మేము ఎదురు చూశాము. ఈ పనులు అక్టోబర్‌లో మొదలై జూన్‌కి పూర్తి అవుతాయనే ఆలోచన మాకు ఉంది. అలాంటి ప్రయత్నం చేస్తే బాగుంటుందని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. మొదటిసారి సంవత్సరం 9,000 చెరువులను అనుకున్నాము, కానీ వాటిలో 6,000 చెరువులను మాత్రమే పూర్తి చేయగలిగాము. బ్యాక్‌లాగ్‌పై మిగతా సంవత్సరాలపై 1,000 పెరిగే అవకాశం ఉంటుందని మనవి చేస్తూ, కొన్ని రాజకీయ కారణాల చేత కొన్ని చోట్ల టెండర్స్ అయినా కూడా టెండర్స్‌ను ఓపెన్ చేయకుండా పక్కన పెట్టడం జరుగుతోంది. నా నియోజక వర్గంలో మాదయ్యకుంట చెరువు రంగాపూర్ గ్రామంలో పెబ్బేరు మండలంలో చెరువుకు టెండర్స్ పిలిచింది 6-5-2015 నాడు, 12-05-2015 టెండర్స్ ఓపెన్ చేయాలి. కానీ ఈనాటి వరకు ఓపెన్ కాలేదు. చెరువు పని పూర్తి కాలేదు. కనుక ఎటువంటి రాజకీయాలకు తావు ఇవ్వకుండా చెరువుల పునరుద్ధరణే ధ్యేయంగా పని చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి వర్యులకు మనవి చేస్తున్నాను.

నా మనవి ఏమంటే, విద్యుత్ విషయంలో, ముఖ్యంగా మొదటి సంవత్సరం చాలా ఇబ్బందులు పడ్డాము. మన రాష్ట్రంలో మన రిక్వైర్‌మెంట్ దాదాపుగా 7,200 మెగా వాట్లు ఉంది. కాని మన దగ్గర ఉన్న ఉత్పత్తి సామర్థ్యం 6,250 మెగావాట్లు. దాదాపుగా వెయ్యి మెగా వాట్లు ఉత్పత్తిలో లోటు ఉండడం వల్ల మొదటి సంవత్సరంలో కరీఫ్ పంటలు చాలా మంది రైతులు ఎండబెటుకున్న మాట మీకు తెలవనిది కాదు అని మనవి చేస్తున్నాను. రెండవ సంవత్సరం ముఖ్య మంత్రి గారి చొరవ వల్ల పక్క రాష్ట్రం నుంచి విద్యుత్‌ను కొనడం వల్ల ఈ సంవత్సరం కరెంటు సప్లై బాగుందనేటటువంటి విషయం తమరి ద్వారా మనవి చేస్తున్నాను. విద్యుత్ సప్లై బాగుంది కానీ, ప్రభుత్వ ఖజానా నుండి ఎంత డబ్బు ఖర్చు పెట్టామంటే, మొదటి సంవత్సరం విద్యుత్ రంగంపై రూ.3,241కోట్లు ఖర్చు పెడితే, రెండవ సంవత్సరం రూ.7,400కోట్లు మనం ఖర్చు పెట్టాము. దాదాపు రూ. 4,200కోట్లు పక్క రాష్ట్రం నుంచి విద్యుత్ కొనడానికి మనం ఖర్చు చేసామనే మాట వాస్తవం అని మనవి చేస్తున్నాను. గౌరవ ముఖ్య మంత్రి గారు రాబోయే కాలంలో 24,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం తెలంగాణ రాష్ట్రం సాధించబోతుందంటున్నారు. అది చాలా గొప్ప విషయం. అది కనుక జరిగితే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మిగతా అన్ని రంగాలకు విద్యుత్ అంతరాయం ఉండదనే మాట మనవి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం విద్యా రంగంలో బాగా వెనుకబడి పోయింది. ఎందుకంటే, పక్కన ఉండే సీమాంధ్ర ప్రాంతం గతంలో బ్రిటిష్

పరిపాలనలో ఉన్నది కనుక వారు విద్యలో మనకన్నా ఒక generation ముందున్నారు. తెలంగాణ ప్రాంతం గతంలో నిజాం పాలనలో ఉన్నది కనుక మనం ఉర్దూ మీడియంలో చదువుకోవడం, తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు లేకపోవడం వల్ల ఇంగ్లీష్ విద్యకు మనం దూరం కావడం వల్ల విద్యలో మనం ఒక జనరేషన్‌లో వెనుకబడి ఉన్నామనే మాట మీకు మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం విద్యా రంగంపై ఎంత వీలైతే అంత నిధులు వెచ్చించి ఒక నాణ్యవంతమైన విద్య మన విద్యార్థులకు అందించాలనే అవసరం ఉందని మనవి చేస్తున్నాను. కనుక కే.జీ. టు పి.జీ. విద్యని మీరు సాధ్యమైనంత తొందరగా అమలు చేయడానికి రెసిడెన్షియల్‌స్కూల్స్ తరహాలో మీరు అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. గతంలో మోడల్‌స్కూల్స్‌ని యూ.పి.ఏ. ప్రభుత్వం ఇచ్చింది. నా నియోజక వర్గంలో కొన్ని మండలాల్లో మోడల్ సూల్స్ వచ్చాయి. కానీ రెండవ దశ కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇచ్చినా కూడా రాష్ట్రం వాటా ఇవ్వడం లేదు కనుక అమలు కాలేదని మాటలు కొంతమంది చెప్పడం జరుగుతోంది. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం కూడా మోడల్‌స్కూల్‌స్కీమ్‌ని విత్‌డ్రా చేసుకున్నారనే మాట కూడా నేను వింటున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వంలో ఒక ఆలోచన వింటున్నదేమంటే, కొన్ని స్కూల్స్‌ని తీసివేసి సమీకృత స్కూల్స్‌ను చేయాలనే ఆలోచన ఉన్నదని చెప్పడం జరుగుతోంది. కానీ మన విద్యా హక్కు చట్టంలోనే వ్రాసుకున్నాము. కనీసం ప్రైమరీ స్కూలు ఒక కిలోమీటరు లోపు అందుబాటులో ఉండాలని. అప్పర్ ప్రైమరీ స్కూలు మూడు కిలోమీటర్ల లోపు అందుబాటులో ఉండాలని, హైస్కూలు ఐదు కిలోమీటర్ల దూరంలో అందుబాటులో ఉండాలని, దానికి లోబడి మనం ప్రణాళికలు చేస్తే బాగుంటుంది. కానీ చిన్న పిల్లలు చాలా దూరం నడుచుకొని పాఠశాలకు రావాలన్నా కూడా ఇబ్బందవుతుంది. కనుక ప్రస్తుతం ఉన్న ప్రైమరీ స్కూలు వ్యవస్థని బాగా స్ట్రెంతెన్ చేస్తేనే మనం పునాది బాగా స్ట్రాంగ్‌గా ఉంటేనే ఉన్నత విద్య చక్కగా ఇవ్వగలుగుతామనే మాట మనవి చేస్తున్నాను. విదేశాల్లో ఉండే యూనివర్సిటీల్లో హైయర్ ఎడ్యుకేషన్‌లో రీసర్చ్ ఏదైతే చేస్తారో ఆ రీసర్చ్ ఫలితాలన్నీ థీసిస్ ఓరియంటెడ్ రెసెర్చ్‌ల్లా కాకుండా, మనకు మన చుట్టూ ఉండే సమస్యలపై రీసర్చ్ జరగాలని వాటి ఫలితాలు ఆ సమస్య పరిష్కారానికి దారి చూపగలవనే మాట చెప్పడం జరుగుతోంది. ఇటువంటి రీసర్చ్ ఫలితాలను కొన్ని విదేశాల్లో పరిశ్రమలకు అమ్మడం కానీ, వ్యవసాయదార్లకు అమ్మడం కానీ, ఎవరైతే సమాజంలో ముందుకు వచ్చి కొంటారో వారికి అమ్మడం జరుగుతోంది. దాని ద్వారా యూనివర్సిటీస్ కూడా సెల్ఫ్ సఫిషియంట్‌గా నడిచేటటువంటి అవకాశం ఉంటుందని ఆ విధంగా దృష్టిని పెట్టాలని కోరుతున్నాను.

వైద్య, ఆరోగ్య రంగాలు కూడా చాలా ముఖ్యమైనవి. మన జనాభా పెరుగుతోంది. కానీ ఆసుపత్రులు పెరగడం లేదు. ఈ మధ్య కాలంలో హైదరాబాదు చుట్టూ నాలుగు ఆసుపత్రులను కట్టాలనే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్య మంత్రి గారు చేసిన స్టేట్‌మెంట్‌నేను చదివాను. కానీ నా ఉద్దేశంలో నాలుగు కాదు ఐదు ఆసుపత్రులను కట్టాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే నిజామాబాదు నుంచి వచ్చేటటువంటి రూట్‌లో ఒకటి, కరీంనగర్ నుంచి వచ్చేటటువంటి రూట్‌లో ఒకటి, వరంగల్ నుంచి వచ్చేటటువంటి రూట్‌లో ఒకటి, నల్గొండ నుంచి వచ్చేటటువంటి రూట్‌లో ఒకటి, మహబూబ్‌నగర్ నుంచి వచ్చేటటువంటి రూట్‌లో ఒకటి కట్టాలని, ఈ హైదరాబాదు చుట్టూ ఉండే పెరిఫెరీల్లో ఈ ఐదు ఆసుపత్రులను కట్టగలిగితే రోగుల వెంట వచ్చే అటెండెంట్స్ కూడా సిటీలోకి రావాల్సిన అవసరం లేదనే మాట మనవి చేస్తున్నాను. అదే విధంగా జంటనగరాల్లోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులు రెండూ పేషంట్స్‌కి medical needs క్యాటర్ చేసే విధంగా ఉండాలి. మనకున్న నిమ్స్‌లాంటి హాస్పిటల్, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వంటి పెద్ద ఆసుపత్రిని మనం మన ప్రాంతంలో తెచ్చుకోగలిగితే ఈ ఐదు పరిశోధన హాస్పిటల్స్‌ల్లో నయం కానటువంటి రోగాలు హైదరాబాదు లోపలకి రాగలిగే అవకాశం ఉంటుందనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ మధ్యనే మన ఆరోగ్య శాఖామాత్యులు లక్ష్మారెడ్డిగారు తమిళనాడుకు వెళ్లి అక్కడ ఉన్న ఆరోగ్య వ్యవస్థని, ఆసుపత్రుల వ్యవస్థని చూసి రావడం జరిగిందని తెలిపారు. నేను ఈ రోజు ఎ.ఐ.సి.సి సెక్రటరీగా తమిళనాడు ఇన్‌చార్జ్‌గా ఉన్నాను. నాకు తెలిసిన విషయమేమంటే ఐదు సంవత్సరాల క్రితం వారి ఆసుపత్రులు మన ఆసుపత్రుల కంటే అధ్వాన్నంగా ఉండేవి. కానీ ఈ మధ్యనే 24 గంటల medical ఫెసిలిటీస్ అందే విధంగా డాక్టర్లను అపాయింట్‌ చేయడం పారా మెడికల్ స్టాఫ్‌ను అపాయింట్ చేయడం వంటి అన్ని ఫెసిలిటీస్‌ని వారు అందించారు. మనం కూడా వారిలా చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే మాట మనవి చేస్తున్నాను.

రెండు బెడ్ రూమ్‌ల పథకం వల్ల మీకు ఓట్లు మాత్రం మీకు పడుతున్నాయి. అవి ఎప్పుడు ఆచరణలోకి వస్తాయి. ప్రతి ఊరికి, అవసరం ఉండే వారికి ఎప్పుడు వస్తాయో, మా టర్మ్‌లో చూస్తామో లేదో నమ్మకం లేనటువంటి విషయాన్ని మనవి చేస్తున్నాను. గత

సంవత్సరం వెయ్యి కోట్ల రూపాయలు గృహ నిర్మాణంపై కేటాయిస్తే, ఈ సంవత్సరం వెయ్యి కోట్ల రూపాయలు గృహ నిర్మాణంపై కేటాయించారు. ఎక్కడ ఈ నిధులను ఖర్చు పెట్టారో మాకు అర్థం కావడం లేదు. గత ప్రభుత్వం మొదలు పెట్టిన చాలా ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నా, వాటి పెండింగ్ బిల్స్ ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదు వారు చాలా ఇబ్బందులు పడుతున్నారనే మాట మనవి చేస్తున్నాను. కేవలం IDH కాలనీలో కట్టిన రెండు బెడ్ రూమ్‌ల ఇళ్లను చూసి ప్రజలు మీ పక్షాన ఓట్లు పడుతున్నాయన్న మాట మనవి చేస్తున్నాను. హైదరాబాదును విశ్వ నగరం అంటున్నారు. హైదరాబాదు ఓల్డ్ సిటీ నిజాం పీరియడ్‌లో కట్టినది. జనాభా బాగా పెరిగిపోయింది. రోడ్లు వెడల్పు చేయాలంటే కష్టంగా ఉంది. న్యూ సిటీలో కూడా ప్రాపర్ ప్లానింగ్ లేకుండా వైడ్ రోడ్స్ లేకుండా టౌన్ ప్లానింగ్ అప్రూవ్ చేస్తున్న మాట మనవి చేస్తున్నాను. దయుంచి ప్రభుత్వానికి తమరి ద్వారా మనవి చేసేదేమంటే, టౌన్ ప్లానింగ్‌పై కనుక శ్రద్ధ పెట్టకపోతే ఇళ్ల నిర్మాణం జరగకపోతే, జనాభాకు అనుకూలంగా రోడ్లను పగులకొట్టి వారికి నష్టపరిహారం ఇచ్చి మిగతా వసతులను కల్పించాలంటే మనం ఖర్చు చేసిన దానికంటే మూడు వంతుల డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తుంది. కనుక టౌన్‌ప్లానింగ్ సక్రమంగా ఉంటే మన పట్టణాలు నివాసయోగ్యంగా ఉంటాయని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

1.50 ప.

జిల్లాల పునర్వ్యవస్థీకరణను సాధ్యమైనంత త్వరగా చేపడితే బాగుంటుంది. అలాగే, ఈ రోజు తెలంగాణ రాష్ట్రం కోసం మనమందరం పోరాటాలు చేసి తెలంగాణను తెచ్చుకున్నాము. మీరు పోరాడామని చెబుతున్నారు. సోనియాగాంధీ గారు తెలంగాణను ఇచ్చారని మేము చెబుతున్నాము. ఆ అమ్మ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు. అలాంటి తెలంగాణలో ప్రజాస్వామ్యం బాగా వృద్ధిలో ఉండాలని మేమందరం కోరుకుంటున్నాము. కానీ, ప్రస్తుతం లిమిటెడ్ ప్రజాస్వామ్యాన్ని చూస్తున్నాము. ఈరోజు వెబ్‌సైట్స్ మూసివేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓలను మాకు అందకుండా చేస్తున్నారు. కొన్ని టి.వి. ఛానల్స్‌పైన కూడా నిషేధం పెడుతున్నారు. గతంలో బడ్జెట్‌సమావేశాలు జరిగితే 30రోజులు పనిదినాలు ఉండేవి. ఫిబ్రవరి15కు మొదలయితే, మార్చి 31 వరకు సభలు జరిగేవి. కానీ, ఇప్పుడు కేవలం 14రోజులు పని దినాలు పెట్టి, శని, ఆదివారాల్లో సెలవులు లేకుండా సభను నిర్వహిస్తున్నారు. ఇది సరైన విధానం కాదు. ప్రజాస్వామ్యం బాగుండాలంటే రాష్ట్రానికి ఉన్న సమస్యల పట్ల మాట్లాడటానికి అందరికి అవకాశం ఇవ్వాలి. ప్రతి ఒక్కరిలో ఒక గొప్ప ఆలోచన ఉంటుంది. ఆ ఆలోచనలు బయటకు వస్తేనే ప్రభుత్వం యొక్క పనితీరు మెరుగుపడుతుంది. రాబోయో రోజుల్లోనైనా మీరు ఎక్కువ రోజులు సభను నిర్వహించండి, దాని ద్వారా సభ్యులు వారి అభిప్రాయాలను ఇంకా సవివరంగా తెలుపడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా గవర్నర్ గారి ప్రసంగంలో వ్యవసాయ రంగం 0.08శాతం వృద్ధి రేటులో ఉందని చెబుతున్నారు. అది తప్పని నేను చెబుతున్నాను. వ్యవసాయ గ్రోత్ రేటు మనకు మైనస్‌లో ఉన్నది. వ్యవసాయ గ్రోత్‌రేటు గురించి కాకుండా రైతులు సంతోషంగా ఉన్నారా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగాల్లో ఉన్న ఖాళీలు కూడా సాధ్యమైనంత త్వరగా భర్తీ చేస్తే నిరుద్యోగ యువకులకు న్యాయం చేసిన వారమవుతాము.

తెలంగాణ ఉద్యమంలో చనిపోయినటువంటి కుటుంబాలకు గతంలో జరిగినటువంటి శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి రూ.10లక్షలు ఇస్తామని మాట ఇచ్చింది. కుటుంబంలో చదువుకున్న వారు ఉంటే వారికి ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. మరణించిన వారు వ్యవసాయ కుటుంబానికి చెందినవారైతే వారికి సాగుకు యోగ్యంగా ఉన్నటువంటి పొలం ఇప్పిస్తామని మాట ఇచ్చారు. ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తామన్నారు. అదే విధంగా వారికి చదువు, ఆరోగ్య రక్షణపై సాహాయం చేస్తామని కూడా ప్రభుత్వం వారు హామీ ఇచ్చారు. మన ఊరు మన ప్రణాళిక పేరుతో ప్రతి ఊరులో ఒక ప్రణాళికను రచించారు. గత సంవత్సర బడ్జెట్‌లో గ్రామాలలో జరిగిన ప్రణాళికను ఎక్కడ కూడ పొందుపరచలేదు. ఈ సంవత్సరం కూడా ఆ ప్రయత్నం జరగలేదు. అందుకనే బడ్జెట్‌కేటాయింపు గ్రామీణ ప్రాంతంలో ఉండేటువంటి అవసరాలను తీర్చే విధంగా, ప్రజల యొక్క కోరికలను తీర్చడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. వ్యవసాయ విషయంలో మీకు ఒక మాట చెప్పదలచుకున్నాను. భానుప్రతాప్ సింగ్‌గారు, former Union Agriculture Minister said that there is no large country in the world which has attained this status of developed country without developing its agriculture and achieving total literacy. In India the policy makers have ignored both. ఇప్పుడు కొత్తగా ఏర్పడిన 29వ రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే జరుగుతుందని చెబుతున్నాను. అదే విధంగా Show me the feet of a farmer so that I can bow before him. The farmer's body is pure. His mind is pure and thoughts are pure. ఈ మాటను మహాత్మ బసవేశ్వర్ గారు అన్నారు. అందుకోసమే వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యాన్ని ఇవ్వాలని కోరుతున్నాను. టిఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రభుత్వాన్ని

నడపటానికి పూర్తి స్థాయిలో మెజారిటీ 63 స్థానాలు ఉన్నా కూడా వారు అక్రమంగా ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజలను చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. మీ నావలో ఆ సభ్యులను చేర్చుకుంటే నావ బరువు ఎక్కువయి మునిగిపోతుందని మనవి చేస్తున్నాను. ఉన్న సంఖ్యతోనే తృప్తి పొందాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యాన్ని అణగతొక్కాలనే ప్రయత్నం చేయకండి. నేను భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినటువంటి ఒక శ్లోకాన్ని చెప్పి ముగిస్తాను. Whenever there is decline of righteousness and rise of unrighteousness I incarnate myself to protect the virtuous and destroy the wicked from age to age. మేము కాకపోయినా, ఇంకొకరు పుట్టుకొస్తారు. న్యాయంగా పరిపాలన చేయమని నేను మీతో సవినయంగా మనవిచేస్తున్నాను. ఇవాళ ఉప ఎన్నికల్లో మేము గెలిచామని చెబుతున్నారు. ఎంత డబ్బును మీరు ఎన్నికల్లో ఖర్చు పెడుతున్నారో ఒక్కసారి గుండెపైన చేయి వేసుకొని చెప్పమని నేను కోరుతున్నాను. ఇప్పుడున్నటువంటి వాటర్‌గ్రిడ్‌లో, ప్రాజెక్టుల రీడిజైనింగ్స్‌లో డబ్బులు చేతులు మారుతున్నాయని ఆ డబ్బులను ఎమ్ఎల్‌ఏలను కొనడానికి, ఓటర్లను కొనడానికి ఉపయోగిస్తున్నారన్న మాటను మేము వింటున్నాము. తమరి ద్వారా మనవిచేయునదేమనగా భగవంతుడు శ్రీకృష్ణుడు చెప్పినటువంటి శ్లోకాన్ని ఒకసారి గమనించుకొని పరిపాలన చేయండి. ఇది కొత్త రాష్ట్రం. కొత్త ప్రజాస్వామ్యం. తెలంగాణ అభివృద్ధికి మేము సహకరిస్తాము. న్యాయంగా పరిపాలన చేయమని నేను మీతో కోరుతూ, నాకు ఈ సమయమిచ్చిన మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

(Interruptions)

MR. SPEAKER: Please. Now, lunch break for half-an-hour. The House will meet again at 2.30 P.M today.

(The House then adjourned at 1.49 P.M for lunch break.)

2.40 మ. (భోజన విరామనంతరం సభ మ.2.40 గంటలకు ప్రారంభమైంది.)

(మేడమ్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

**డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్ యొక్క ప్రసంగం అనేది ఒక ఆనవాయితీగా బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు ఉభయ సభలను ఉద్దేశించి కొనసాగుతున్న ఆనవాయితీ. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రసంగాన్ని గవర్నర్‌గారు నా ప్రభుత్వం, నా ప్రభుత్వం అని ప్రస్తావించారు. వాస్తవంగా గవర్నర్‌గారు స్వంతంగా దానిని రూపొందించిన ప్రసంగం కాదనే విషయం అందరికీ తెలిసిందే. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మరో రెండు నెలల్లో రెండు సంవత్సరాల కాలం పూర్తి చేసుకోబోతుంది. ఈ సందర్భంగా గవర్నర్‌గారి ప్రసంగం అంతా కూడా అధికార పార్టీ యొక్క ఎన్నికల ప్రణాళిక చదివినట్టుగా, అధికార పార్టీ రూపొందించిన కరపత్రం చదివినట్టుగా ఉన్నది. టిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌గారు పలు బహిరంగ సభలలో ప్రస్తావించిన అంశాలను ఇక్కడ చదివినట్టుగా ఉందని మేము మాట్లాడుతుంటే ముఖ్యమంత్రిగారు స్వయంగా అవును, ఇది కరక్టు అదే మా పద్ధతి మా పార్టీ యొక్క విధానాలు ఎన్నికల ప్రణాళికలు బయట సభలలో మాట్లాడిన అంశాలనే మేము పొందుపరుస్తున్నామని, మా ఆలోచనలు ప్రతిబింబించే రీతిలో వారి ప్రసంగం ఉండాలనే ఉద్దేశ్యముతో ప్రసంగం జరుగుతుందని చెప్పడం జరిగింది. మాకు అభ్యంతరం లేదు. ఆ ప్రసంగం యొక్క అమలు తీరును ప్రశ్నిస్తున్నాము. 21 నెలలు పూర్తి అయింది. చెప్పిన పథకాలన్నీ పదే పదే చెబుతూ వస్తున్నారు.

మొదటి ప్రసంగంలో ఉన్న పథకాలు రెండవసారి చేసిన ప్రసంగంలో కనుమరుగు అయ్యాయి. ఏది ఏమైనప్పటికీ, మన ముఖ్యమంత్రిగారి తొలి పలుకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మా మీద బాధ్యత ఉన్నది, మా బాధ్యత పెరిగింది కూడా, చారిత్రక తప్పిదాలను సరిదిద్దడం ఒక్కటే కాదు, జనాభాలో 85 శాతం ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు శీఘ్రంగా, సామాజికంగా, ఆర్థికంగా అటు విద్యా రంగంలో కూడా వారికి సంపూర్ణ న్యాయం చేయడమే మా లక్ష్యమని వారు ప్రస్తావించడం జరిగింది. 85 శాతం ఉన్న జనాభాతో కూడుకున్న రాష్ట్రం — It is supposed to be a weaker section state అన్నారు. వీకర్ సెక్షన్సును స్ట్రెంగ్తెన్ చేయడానికి తీసుకున్న చర్యలను విశ్లేషిస్తే మాటలు కోటలు దాటుతున్నాయి, చేతలు గడప దాటడం లేదన్నట్టుగా విద్యా రంగం తీరు ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ సందర్భంలో 66 శాతం ఉన్న అక్షరాస్యత, 21 మాసాలలో ఒక్క శాతమైన అదనంగా పెంపొందించుకోగలిగామా అనే అంశాన్ని ప్రస్తావించవలసి వస్తుంది. ఈ తెలంగాణ రాష్ట్రంలో పేద, ధనిక అనే వ్యత్యాసం లేకుండా పేదవాడు, ధనికుడు ఒకే స్కూల్‌లో చదివే విధానాన్ని, కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశ పెడతామని ఆనాడు చెప్పడం జరిగింది. అమెరికా, బ్రిటన్ దేశాలలో ఉన్న విద్యా విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తాము, అది కెసిఆర్ మనవడైనా, కెసిఆర్ డ్రైవర్ కొడుకు అయినా ఒకే స్కూల్‌లో చదివే

** An asterisk before the name indicates confirmation by the Member.

పరిస్థితి తీసుకువస్తామని చెప్పారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నారా అంటే విలువైన మూడు విద్యా సంవత్సరాలు పూర్తి అవుతున్నాయి. కాని కేజి టు పీజి ఏ సంకల్పంతో అందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చే ఆలోచన చేయలేకపోయారు. దాని గురించి ఇంకా విద్యావంతులతో, మేధావులతో కాన్సెప్ట్ పేపర్ తయారు చేసే దిశలో ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. అక్షరాస్యతకు సంబంధించి ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో కంటే తక్కువ సంపూర్ణ అక్షరాస్యత దిశలో పోతున్నాయి.

ఈ రోజు దేశంలోనే ఆర్థిక రంగంలో రెండవ మిగులు రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపబడింది. ఈ విషయం 14వ ఫైనాన్స్ కమీషన్ నివేదికలో కూడా ఇవ్వడం జరిగింది. ఆర్థికంగా మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని తెలంగాణ అక్షరాస్యత విషయంలో అధమ స్థానంలో ఉంది. ఆ విషయం చాలా కలవర పరుస్తుంది. నూటికి ముప్పై నాలుగు శాతం నిరక్షరాస్యులున్నారంటే, ఏ రకంగా బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందో అర్థం కావడం లేదు. పేద వర్గాలు, బలహీన వర్గాల పిల్లలు చదువుకునే పరిస్థితి వచ్చినట్లయితే వారితో ఒక ఆత్మస్థైర్యం పెరిగే పరిస్థితి వస్తుంది. వారికి ప్రశ్నించే మనస్తత్వం కలుగుతుంది. హక్కులు, బాధ్యతలు తెలుసుకునే అవకాశం కలుగుతుంది. ఆ విధమైన చైతన్యం తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయా అంటే ఒక ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేసే దిశలో ఏమైనా చర్యలు ఉన్నాయా అంటే ఇంత వరకు ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్స్ నియామకాలు చేపట్టకపోవడం . బడులలో పిల్లలున్నారు, కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. ప్రభుత్వం వచ్చిన తరువాత రేషనలైజేషన్ పేరుమీద బడులు, బడులలో ఉండే పిల్లలు టీచర్స్ రేషియోకు అనుగుణంగా చాలా ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసిన పరిస్థితి ఏర్పడింది. టీచర్సు ఎక్కువగా ఉన్నారని, రేషనలైజేషన్ పేరు మీద కొత్త నియామకాలు లేకుండా ఏ విధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాము? కామన్ స్కూల్ విధానాన్ని ఎలా తీసుకొస్తామనే దాని గురించి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేడమ్ స్పీకర్ చాలా ఆశ్చర్యంగా ఉంది. ప్రయివేటు స్కూల్‌లో దాదాపు 31 లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా 30 లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. ప్రయివేటు పాఠశాలల్లోని ఫీజుల విధానం చూస్తుంటే ప్రభుత్వ పాఠశాలలకు వారి పిల్లలను పంపించడానికి మానసికంగా సిద్ధంగా లేరు. ఈ రోజు మన డ్రైవర్‌ను అడిగినా, వాచ్‌మెన్‌ను అడిగినా, అప్పులు చేసి అయినా ప్రయివేటు పాఠశాలలో వారి పిల్లలను చదివిస్తామని చెబుతున్నారు. అటువంటి విశ్వాసం ప్రభుత్వ పాఠశాలలో విషయంలో పొందలేక పోవడమనేది దేనికి సంకేతమని అడుగుతున్నాము. జీతం ఐదారు వేల రూపాయలు సంపాదించే వాళ్లు కూడా నెలకు రెండు మూడు వేలు ఫీజు కట్టి పాఠశాలలకు పంపిస్తున్నారంటే ఒక సారి ఆలోచించాలి. మేము పడ్డ కష్టాలు, మా పిల్లలు పడకూడదు, సమైక్య పాలనలో, తరతరాలుగా వస్తున్న మా తల రాతలను మార్చడానికి మా పిల్లలు అయినా ప్రయోజకులు కావాలని ఆంగ్ల మాధ్యమంలో చదివిస్తున్నారు. ప్రయివేటు స్కూల్సులో డొనేషన్సు, ఫీజులు కట్టే పరిస్థితి వస్తుంది. ఫీజులు నియంత్రించే విధానం తెలంగాణ లేదు. ఉద్యమ సందర్భంలో కార్పోరేట్ స్కూల్సు వాళ్లు దోచుకుంటున్నారు. దోచుకున్న డబ్బులు దాచుకొని మొత్తం మన విద్యావిధానాన్ని కొల్లగొడుతున్నాయని, మొత్తం ఉద్యమాన్ని నడిపిన మనం కార్పోరేటు స్కూల్సును మనం నియంత్రించగలిగామా?

2.50 మ.

ప్రైవేట్ పాఠశాలల్లో సామాన్య ప్రజానీకం చదువుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై ఒకసారి ఆలోచించాలి. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ను దేశవ్యాప్తంగా తీసుకురావడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలల్లో పేదవాడు చదువుకునే పరిస్థితి లేనందువల్ల రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ను మనం ఎందుకు అమలుచేయలేకపోతున్నాము. ఈ ప్రభుత్వం వచ్చి 21 నెలలు గడిచింది. ఆ యాక్ట్‌ను తీసుకొచ్చినట్లయితే పేద వారు, బలహీన వర్గాల వారు చదువుకునే అవకాశం ఉంటుంది. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ను అమలుచేయాలి. ఆ విధంగా చేస్తే, ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం విధిగా పేద వారికి అడ్మిషన్ ఇవ్వవలసిన పరిస్థితి వస్తుంది. ఆ కోణంలో ఈ ప్రభుత్వం ఎందుకు ఆలోచించలేకపోతుంది? మనం ప్రైవేట్ స్కూల్స్‌పై ఎందుకు అజమాయిషీ చేయలేకపోతున్నాము? మెడిసిన్, ఇంజనీరింగ్ కాలేజీలలో ఫీజులను నియంత్రించడానికి రెగ్యులేటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రైవేటు పాఠశాలల్లోని ఫీజులను నియంత్రించడానికి విద్యాశాఖా మంత్రి గారు ఎందుకు ఆలోచించలేకపోతున్నారని మనవి చేస్తున్నాను. పుట్టగొడుగుల్లాగ వస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో కేవలం సంపన్నులకు, ధనవంతులకు మాత్రమే విద్య అందుతున్న పరిస్థితి ఉందంటే, ఈ తెలంగాణ ఎక్కడకి పోతుంది? విద్య అనేది సంపద సృష్టిలాంటిది. విద్యకు మించిన సంపద ఏదీ లేదు. ఎస్.సి వర్గాల కోసం హైదరాబాదులో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అని పది స్కూల్స్‌ను గుర్తించి, 100 మంది విద్యార్థులను గుర్తించి, వాళ్లకు ఆ స్కూల్స్‌లో అడ్మిషన్స్ కల్పిస్తామని చెప్పడం వింతగా ఉంది. ప్రతి బడిలో, ప్రతి ప్రైవేట్ పాఠశాలలో, ప్రతి కార్పొరేట్ స్కూల్‌లో ఎందుకు బెస్ట్

అవైలబుల్ స్టూడెంట్స్ సంఖ్యను పెంచలేకపోతున్నాము. అణగారిన ప్రజానీకంలో వారికి కూడా తెలివితేటలు ఉన్నాయి కాని వాళ్లకు చదువుకునే వాతావరణం కల్పించలేకపోతున్నామనే అంశాన్ని గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించలేకపోవడం ఆందోళనకు గురిచేస్తుంది. తెలంగాణలోని యూనివర్సిటీలన్నీ నిర్వీర్యమవుతున్నాయి. ఏ ఒక్క యూనివర్సిటీలో కూడా పూర్తి స్థాయిలో వీసీ లేడు. రిటైర్డ్ అయిన ప్రొఫెసర్స్‌ను, లెక్చరర్స్‌ను ఇన్‌ఛార్జ్ వీసీలుగా నియమిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిస్థితి పూర్తిగా నిర్వీర్యమయ్యింది. ఇంతవరకూ వీసీల నియామకాలు జరగలేదు. పది యూనివర్సిటీలలో కూడా ఇన్‌ఛార్జ్ వీసీలతో నడుపుతున్నారు. వ్యవసాయం గురించి పెద్దగా గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించలేదు. రైతులకు భరోసా కల్పించలేకపోతున్నాము. గత రెండు సంవత్సరాలుగా ఇతరత్రా కరువుతో సెలకొన్నప్పటికీ దానికి అనుగుణమైన చర్యల గురించి ఎక్కడా ప్రస్తావించకపోవడం దురదృష్టకరం. రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే కారణం అవుతున్నాయి. వడ్డీలు కట్టలేక, అప్పులు పుట్టక, ఆత్మాభిమానంతో రైతులు చనిపోతున్నారు. ఆ రైతులను ఆదుకునే పరిస్థితులను గురించి ఇందులో ఎక్కడా ప్రస్తావించలేదు. 1200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, 500 మందే ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రభుత్వం చెబుతుంది. చనిపోయిన రైతులకు అయిదు లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని అంటున్నారు. చనిపోకుండా ఉండడానికి చర్యలు ఏమిటనే ఆలోచనా దిశగా ఈ ప్రభుత్వం ఉందా అని అడుగుతున్నాను. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ అన్నారు. రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో, ఆ మిగతా యాభై శాతానికి, ఏకకాలంలో మాఫీ చేసినట్లయితే కొత్తగా అప్పులు పుట్టే అవకాశం వస్తుంది. ఆ రకంగా రైతులకు ఊరట వస్తుంది. రేపు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో, మిగిలిన రుణాలను మాఫీ చేస్తారని ఆశిస్తున్నాను. తెలంగాణను సీడ్‌బౌల్‌గా మారుస్తామని అన్నారు. వ్యవసాయ విస్తరణాధికారుల నియామకాలు చేపట్టకుండా ఏ విధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తాము? ఏ విధంగా వ్యవసాయం పట్ల రైతులు మొగ్గు చూపే పరిస్థితిని కల్పిస్తామో ఆలోచించాలి. కేవలం నాలుగు లక్షల హెక్టార్లలో పంట వేసే పరిస్థితి వచ్చిందంటే, అది ఏవిధమైన అభివృద్ధికి సూచిక అని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను. ఈసారి కేంద్రప్రభుత్వం, బడ్జెట్‌లో అత్యధిక కేటాయింపులు వ్యవసాయం కోసం, గ్రామీణాభివృద్ధి కోసం పెట్టడం జరిగింది. ఆ కోణంలో మన రాష్ట్రప్రభుత్వం కూడా వ్యవసాయం కోసం ప్రత్యేక బడ్జెట్‌ను పెడితే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఇంతకు ముందు ఎస్.సి, ఎస్.టి, బీసి, మైనారిటీల స్థితిగతుల గురించి ప్రస్తావించాను. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టీల అభ్యున్నతికి, వారి సంక్షేమం కోసం సబ్‌ప్లాన్ పేరుతో ఒక చట్టాన్ని తీసుకురావడం జరిగింది. జనాభా నిష్పత్తికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలి, కేటాయించిన బడ్జెట్‌ను వారికి ఖర్చుపెట్టాలి అని చట్టాన్ని తీసుకురావడం జరిగింది. 21 మసాలు అయినప్పటికి మన ప్రభుత్వం ఆ చట్టానికి రూల్స్ ఫ్రేం చేయకపోవడం, కేటాయించిన డబ్బులు ఖర్చు చేయకపోవడం వల్ల ఎస్.సి, ఎస్.టీల అభ్యున్నతి ఏ విధంగా జరుగుతుందో ఆలోచించాలి. ఆర్థిక మంత్రి గారు ఇక్కడ లేరు. ఎస్.సి, ఎస్.టిలకు కేటాయించిన బడ్జెట్ మన రాష్ట్రంలో దారి మళ్లుతున్నాయి, నిధులు దారి మళ్లుతున్నాయి. ఇతర కార్యక్రమాలకు ఆ నిధులను ఏ రకంగా ఖర్చుపెడుతున్నారు? కనీసం వారికి కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉందంటే బాధ కలుగుతుంది. రూ. 8000 కోట్ల రూపాయలు ఎస్‌సి సబ్ ప్లాన్ క్రింద అన్ని శాఖల నుండి క్రోడీకరించి కేటాయిస్తే కనీసం రూ. 3000 కోట్ల రూపాయలు కూడా ఖర్చు చేయలేకపోయారు. ఇది దేనికి సంకేతం? రూ. 5000 కోట్లు ఎస్.టి సబ్‌ప్లాన్ క్రింద కేటాయిస్తే రూ.2000 కోట్లు కూడా ఖర్చుపెట్టలేని పరిస్థితి ఉందంటే ఇది దేనికి సంకేతం? ఎస్.సి, ఎస్.టి, బీసి వర్గాల వారు మార్జిన్ మనీ కోసం చెప్పులు అరిగే విధంగా తిరుగుతున్నారు. భూమి లేనటువంటి ఎస్.సి, ఎస్.టిలకు మూడు ఎకరాల భూమిని ఇస్తామన్నారు. ఎంత మందికి ఎన్ని ఎకరాలు పంచారో ముఖ్యమంత్రి గారు స్పష్టం చేయాలని అడుగుతున్నాను. ఎస్.సిల సంక్షేమం కోసం యాభై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్నారు. మూడు వేల కోట్ల రూపాయలు సంవత్సరానికి ఖర్చు చేయలేని పరిస్థితి ఉందంటే ఒకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఎస్.టిల జనాభా 10.6 శాతం ఉంది. వాల్మీకి బోయలను, కాగిత లంబాడీలను కూడా ఎస్.టిలలో కలిపితే 11.6 శాతం అవుతుంది కాబట్టి 12 శాతం గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వడం జరిగింది. అది గవర్నర్ గారి ప్రసంగంలో లేదు. అందుకు సంబంధించి కమీషన్ వేస్తాము, మూడు నెలల్లో నివేదిక తెప్పిస్తామని అన్నారు. ఇంతవరకూ కమీషన్ లేదు, నివేదిక లేదు. ఆ వర్గాలను ఎస్.టిలలో కలిపింది లేదు, వాళ్లకు రిజర్వేషన్ ఇచ్చింది లేదు. బీసిలకు అయిదు సంవత్సరాలలో ఇరవై అయిదు వేల కోట్ల రూపాయలను ఖర్చుపెడతామని అన్నారు.

3.00 మ. తెలంగాణ రాష్ట్రంలో 50% పైగా బి.సిలున్నందున వారికొక సబ్‌ప్లాన్ ఏర్పాటుచేసి సంవత్సరానికి రూ.10వేల కోట్లు వారి సంక్షేమానికి ఒక బి.సి సబ్‌ప్లాన్ కింద కేటాయించాలని ప్రొఫెసర్

మురళీమోహన్ గారు గత సంవత్సర కాలంగా ఉద్యమిస్తుంటే, ఈ ప్రభుత్వం బి.సిల కొరకు కేవలం రూ.2వేల కోట్లు కేటాయిస్తే ఏ రకంగా వారి జీవితాలలో వెలుగులు నింపుతామనే విషయం ఆలోచన చేయాలి.

కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వర్తింపజేస్తామని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపర్చినందుకు స్వాగతిస్తున్నాను. కాబట్టి పేదరికంలో ఉన్న అనేక రకాల కులాలకు ఇలాంటి సంక్షేమ పథకాలు రావలసిన అవసరమున్నది. బి.సి కమిషన్ ఏర్పాటు విషయంలో కాలయాపన జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరాంధ్రకు సంబంధించిన 23 కులాల వారిని ఒక కలంపోటుతో బి.సి జాబితా నుంచి తొలగిస్తే, బి.సి కమిషన్ ఏర్పాటు చేయకుండా వారిని బి.సి జాబితా నుంచి తొలగించడానికి ప్రభుత్వానికి హక్కు లేదని హైకోర్టు మొట్టికాయలు వేసింది. చేనేత కార్మికులకు సంబంధించిన ప్రస్థావన గవర్నర్ గారి ప్రసంగంలో లేదు.

సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు కేవలం ఒక్క రూపాయికే కిలో బియ్యం అందిస్తామంటున్నారు. చాలా సంతోషం. ఒక కుటుంబానికి అయిదు కిలోల చొప్పున మార్కెట్లో ముప్పై రూపాయలు కిలో ఉండే బియ్యాన్ని కిలో ఒక్కంటికి 27 రూపాయల కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం అందులో రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి రెండు రూపాయలు సబ్సిడీనిచ్చి కేవలం ఒక్క రూపాయికి సరఫరా చేస్తున్నందున చాలా సంతోషం. అది సాచురేషన్ మోడ్లో ఇస్తున్నాం. కానీ ఆ సన్న బియ్యం కూడా దారితప్పుతున్నాయి. రీసైక్లింగ్ అవుతున్నాయనే వార్తలు వస్తున్నాయి కాబట్టి దీనిమీద కూడా ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరమున్నది. అఖిలపక్ష సమావేశంలో వారి విజన్ను ఆవిష్కరింపజేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ గడచిన రెండు సంవత్సరాలలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదు. కాబట్టి తప్పకుండా ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి సమాజంలో ఉండే 80 శాతం జనాభా ఉన్న బి.సిల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలి. అలాగే సంచార జాతుల కమిషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉన్నది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందుకెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వైద్య రంగానికి సంబంధించి జిల్లాకు ఒక సూపర్ స్పెషాటి ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. పేదవాడికి వైద్యం చాలా భారమవుతున్నది. పేదవాడు ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే అక్కడి ఖర్చులు వారు భరించలేని పరిస్థితి ఉంటున్నది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు రూ.100 కోట్లు కేటాయించారు, చాలా సంతోషం. గవర్నర్ గారు స్వయంగా గాంధీ ఆసుపత్రి తనిఖీకివెళ్లినప్పుడు అక్కడ వైద్యుల కొరత, సిబ్బంది కొరత ఉన్నదంటే ఎవరైనా పేషెంటు వెంబడి అటెండెంటుగా వెడితే వారు కూడా పేషెంటుగా మారే పరిస్థితులున్నాయని చెప్పారు కాబట్టి ప్రభుత్వం దీని గురించి ఆలోచన చేయాలి. నిమ్స్ తరహాలో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులను తయారు చేస్తామని చెప్పారు. గాంధీ ఆసుపత్రిలో 220 మంది నర్సులు పది సంవత్సరాల నుంచి అవుట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదు. వారి వేతనాలు పెంచాలని నెల రోజులుగా సమ్మె చేస్తున్నారు, ప్రభుత్వం దీని గురించి మానవీయ కోణంలో ఆలోచిస్తే బాగుంటుంది. పది సంవత్సరాలుగా 220 మంది నర్సులు అవుట్సోర్సింగ్లో పనిచేస్తుంటే కనిపించే దేవుళ్లుగా సేవలందించే నర్సులకు కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తించే జీతాలు వర్తింపజేయాల్సిన అవసరము ఎంతైనా ఉన్నది.

పేదలకు ఉపయోగపడే ఆరోగ్యశ్రీ, 104, 108 సేవలు ఇప్పుడు కునుమరుగవుతున్నాయి. ఒకప్పుడు 104, 108 రయ్యి రయ్యిమని గ్రామంలో ఏ పేదవాడికి ఆపద వచ్చినా, ప్రమాదం వచ్చినా లేదంటే గర్భిణీలకు ప్రసవం వచ్చినా అందుబాటులో ఉండేవి. ఇప్పుడు ఈ సేవలు కునుమరుగయ్యాయి. 104, 108 రయ్యి, రయ్యిమని మూలనపడ్డాయి. డైరెక్టుగా ఏజెన్సీలకిచ్చి వారికి అన్ని సదుపాయాలు కల్పించడంతోబాటు వారికి రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూమిని కూడా కేటాయించారు. కానీ వారు చేస్తున్న సేవలేమిటని ప్రభుత్వం ఒకసారి పరిశీలన చేసుకోవాలి.

పేదలకు సొంతింటి కల ఒక ఆశయం. టీ.ఆర్.ఎస్ పార్టీ పేదలకు రెండు పడకల ఇంటి గురించి ఎన్నికలలో హామీ ఇచ్చినందున వరంగల్, హైదరాబాద్, ఖమ్మం మొదలైన చోట్ల పేదలు నమ్మి ఓట్లువేసి వారిని గెలిపిస్తున్నారు. రెండు పడక గదుల నిర్మాణం పేదవారి ఆశయం. ఇది కేవలం ఓట్ల కోసం సొమ్ము చేసుకోవడం కాదు. దానిని అక్షరాలా అమలులో పెట్టాల్సిన బాధ్యత కూడా ఈ ప్రభుత్వానికున్నది. కేవలం ఒక ఐ.డి.హెచ్, కాలనీ లేదంటే ఎర్రవెల్లి గ్రామానికో పరిమితం చేయడం కాదు. ఈ ప్రభుత్వం మీద ఉన్న నమ్మకం వలన గానీ ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీ వల్ల గానీ ప్రజలు ఓట్లువేసి గెలిపిస్తున్నారు. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే రెండు లక్షల మంది సొంతింటి కోసం దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని, వచ్చిన దరఖాస్తులను మూటకట్టి పెట్టాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి పేదవాడి సొంతింటి కల సాకారం చేయడానికి ప్రభుత్వం ఒక పకడ్బందీ ప్రణాళికతో ముందుకు రావాలి.

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అందరికీ సొంతిళ్లు అనే పథకంలో 2022 సంవత్సరానికి దేశవ్యాప్తంగా పట్టణాలలో నివశించే పేదవారికందరికి సొంతింటి కల సాకారం చేయాలనే ఆలోచనతోనే మన రాష్ట్రం అడిగినవెంటనే 85వేల గృహాలను మంజూరుచేసి దానికి కావలసిన నిధులు కేటాయించినందున హైదరాబాదులోనే 30వేల మందిని గుర్తించి లబ్ధిదారులకు వెంటనే ఇండ్లు నిర్మించే కార్యక్రమం చేయాలి. గత ప్రభుత్వాలు కూడా JNNURM కింద కానివ్వండి ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద కానివ్వండి దాదాపు హైదరాబాదు పరిసర ప్రాంతాలలోనే సుమారు 30వేల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారు. కాబట్టి లబ్ధిదారులను గుర్తించి ఇండ్లను కేటాయించాలి.

అదే విధంగా జి.ఓ.నెం.58 కింద పేదలకు పట్టాల గురించి చెప్పారు. హైదరాబాదు నగరంలో ఉండే అన్ని స్లమ్స్‌లో నివశించే పేదలందరికీ పట్టాలివ్వాలి. ఏదో ఒక నెపంతో అంటే స్లమ్‌ను గుర్తించలేదనో లేదంటే ఆ స్లమ్‌కు సంబంధించి ఒక ప్రైవేటు వ్యక్తి కోర్టులో కేసు వేశారనే నెపంతో చాలా మంది పేదలకు పట్టాలివ్వకుండా జాప్యం చేస్తున్నారు. కాబట్టి స్లమ్ ఏరియాలలో నివశించే వారందరినీ గుర్తించి జి.ఓ.నెం.58 ప్రకారం పట్టాలిచ్చి సమస్య పరిష్కరించాలని మీద్వారా ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను.

రాజీవ్ స్వగృహ పథకం కింద మధ్య తరగతి కుటుంబాల వారికోసం ఇండ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ అవన్నీ వెలవెలబోతున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా వాటి ధర నిర్ణయించలేకపోతున్నది. గతంలో రూ.23 లక్షలుగా ధర నిర్ణయించినందున ఎవరూ కొనుగోలు చేయలేకపోయారు. కాబట్టి నో ప్రాఫిట్ నో లాస్ కింద ధర నిర్ణయిస్తే మధ్య తరగతి కుటుంబాలు రాజీవ్ స్వగృహ ఇండ్లు కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. పోచంపల్లి, జవహర్‌నగర్, గాజుల రామారం, బండ్లగూడలో కొన్ని వేల ఇండ్లు నిర్మాణం చేసినందున వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజాధనం దుర్వినియోగమయ్యే అవకాశమున్నది. దయచేసి రాజీవ్ స్వగృహ ఇండ్లను టి.ఎన్.జి.ఓలు అడుగుతున్నారు కాబట్టి వారికైనా కేటాయించండి లేదంటే నో ప్రాఫిట్ నో లాస్ కింద మధ్యతరగతి కుటుంబాలకు కేటాయిస్తే బాగుంటుంది.

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం. సమైక్య రాష్ట్రంలో మన చరిత్రకు సంబంధించి మన పండుగను జరుపుకోలేకపోయాం. కనీసం మన రాష్ట్రం ఏర్పడిన తరువాత సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా జరుపుకుందామని బాహాటంగా చెప్పిన మనం దానిని విస్మరిస్తున్నాము. నిజాం నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాటంచేసి స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్న మనం ఆ స్వతంత్రాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా సెప్టెంబర్ 17ను పండుగమాదిరిగా జరుపుకోలేకపోతున్నాం. కాబట్టి ప్రభుత్వం దీనిని గురించి ఆలోచించి తప్పనిసరిగా ఇచ్చిన మాటకు కట్టుబడి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినంగా జరుపుకోవలసిన అవసరమున్నది.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ మధ్యనే ఆయుత చండీయాగం చేశారు, చాలా సంతోషం. ఈ విషయంలో ప్రజలందరూ కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: లక్ష్మణ్ గారూ గవర్నర్ గారి ప్రసంగానికి ఆయుత చండీయాగానికి ఏం సంబంధమండీ?

డా.కె. లక్ష్మణ్: చండీయాగంలో పాల్గొన్న చాలామంది అర్చకులు ఆ పదిరోజులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. కానీ రోజువారీగా పనిచేస్తున్న దేవాలయాల అర్చకుల జీతభత్యాలు ట్రెజరీల ద్వారా చెల్లించాలని గత మూడు సంవత్సరాలుగా ఆందోళన చేసున్నప్పటికీ దేవాదాయ శాఖకు ఆదాయ మార్గాలు లేవు కాబట్టి ప్రభుత్వం వారి అభ్యర్థనను పట్టించుకోవడం లేదు. అర్చకులకు తప్పనిసరిగా ట్రెజరీల ద్వారానే జీతభత్యాలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో హామీ ఇచ్చారు.

3.10 మ. మరి ఎందుకు ఎక్కడ అడ్డుపడుతున్నారో, ఈ విషయమై మొన్న ముఖ్యమంత్రి గారిని కలువగా వారు కూడా సుముఖతను వ్యక్తం చేశారు. తప్పకుండా అమలు చేస్తామన్నారు. దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుపడ్డట్లుగా ఏ అధికారులు అడ్డుపడుతున్నారనే విషయాన్ని ఆలోచించాలని ఒకసారి మంత్రులు కోరుతున్నాను. అర్చకుల దీవెనలు రాష్ట్రానికి మరియు ప్రభుత్వానికి అవసరమని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం ఆబ్కారీ శాఖ మంత్రి గారు శాసన సభలో లేరు. ఈ అసోసియేషన్‌కు చెందిన కొంత మంది వ్యక్తులు ఈ మధ్య కాలంలో నాదగ్గరికి వచ్చారు. ఈ మధ్యన మద్యానికి సంబంధించిన బార్ కోడ్‌ని అమలు చేస్తున్నారు. ఈ విధంగా మద్యం కల్తీ కాకుండా బార్ కోడ్‌ని అమలు చేయడం సంతోషకరం. కల్తీ మద్యం విక్రయాలు జరగకుండా ఉండాలి, నకిలి మద్యం విక్రయం జరగకుండా ఉండాలి. ట్రాక్ అండ్ ట్రేస్ కోసం, ఏ బాటిల్ ఎక్కడకి వెళ్తుందని తెలుసుకోవడానికి ఈ సిస్టమ్‌ని తీసుకువచ్చారు. టెక్నాలజీ ఇంప్రూవ్ అవుతోంది. ఇది మంచి విషయం . కానీ, ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఒక అధికారి మాత్రం కచ్చితంగా మీ వైన్ షాప్ వాళ్లందరూ లైసెన్స్‌లతోబాటుగా

నేను చెప్పిన కంపెనీ ద్వారానే కంప్యూటర్ కొనుగోలు చేయాలని లేని పక్షంలో లైసెన్స్‌లను రెన్యూవల్ చేసే పరిస్థితి లేదని మొండికేసి కూర్చున్నాడట, 30వేల రూపాయలకు కంప్యూటర్‌ని కొనుగోలు చేసుకుంటామంటే అలా కాదని ఫలాన కంపెనీ దగ్గర ఒక లక్ష రూపాయలు పెట్టి కొనుగోలు చేసి ఆరకంగా బార్‌కోడ్‌ని పెట్టుకోవాలని చెబుతున్నాడు. ఈ విషయం మంత్రులకు మరియు ముఖ్యమంత్రి వర్యులకు తెలుసో లేదో అనే విషయం తెలువదు. ఎవరు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు, ఏ అధికారి ఈ విధంగా ఆదేశాలు ఇస్తుంటే ప్రభుత్వం ఎందుకు అజామాయిషీ చేయలేకపోతుందనే విషయాన్ని ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలని మీద్వారా కోరుతున్నాను. ప్రాజెక్టుల విషయంలో చాలా విషయాలు చెప్పినందుకు సంతోషం. అధికార పార్టీ సభ్యులు కూడా మహారాష్ట్ర విషయాలను మాట్లాడారు. సాంకేతికమైన అంశాల జోలికి వెళ్లకుండా దేశం మొత్తం కూడా అంతర్రాష్ట్ర వివాదాలు సమసి పోవాలి, ఆ విధంగా నదుల అనుసంధానం జరగాలి, ప్రతి నీటి చుక్క కూడా వ్యవసాయానికి, త్రాగడానికి ఉపయోగపడాలని మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు కంటున్న ఆ కలలు సాకారం కావడానికి ఈ ఒప్పందాలు జరగడం మంచి పరిణామం. గోదావరి నదీ జలాలపైన బ్యారేజీలు కట్టడం వల్ల తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. వాటి ఎత్తు విషయంలో మరియు మిగతా విషయాల్లో చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది. అవసరమైతే ఈ సభలో ఇరిగేషన్ మంత్రి గారు వాటి విషయాలను, ఒప్పంద వివరాలను కూడా సభ ముందు పెడితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఈ రోజు మిషన్ కాకతీయ కోసం రూ.40వేల కోట్లు, మిషన్ భగీరథ కోసం రూ.30వేల కోట్ల రూపాయలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం వేల కోట్ల రూపాయలు ఇవన్ని కూడా మన తాహతుకు మించి అప్పులు చేసే పరిస్థితి వస్తుందా అనే విషయాన్ని ఒకసారి ఆలోచన చేయాలి. ఈ రోజు కార్పోరేషన్‌లను పెట్టి, బోర్డులను ఏర్పాటు చేసి అప్పులు తెచ్చుకుంటున్నాము తప్పితే భావితరాలకు అప్పులు పెంచుతున్నామే తప్పితే ఆదాయ మార్గాలు ఏమిటి, ఆదాయ వనరులు ఏమిటి, ఏవిధంగా అమలు చేస్తామనే విషయాలను దృష్టిలో పెట్టుకోవాల్సి ఉందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : ప్లీజ్ కంక్లూడ్.

డా.కె.లక్ష్మణ్: ఈ రోజు శాంతి భద్రతల సమస్య కూడా కలవరపరుస్తోంది. మొన్న కరీంనగర్‌లో జరిగినటువంటి వీణవంక సమస్య, ఒక పోలీస్ ట్రైనింగ్ క్యాంప్‌లోనే ఈ విధమైన పరిస్థితి రావడం చాలా దారుణం. ఇటువంటి సంఘటనలు ఈ మధ్యన చాలా చోటు చేసుకుంటున్నాయి. కల్తీ నెయ్యి, కల్తీ ఆహార పదార్థాలు, పండ్లను మగ్గబెట్టడానికి కార్బైడ్‌ని వాడటం వల్ల విషపదార్థాలు ఈ రోజు ఉపయోగంలోకి వస్తున్నాయి. చైన్ స్నాచింగ్, డ్రగ్ మినేస్, కల్తీ మందులు మొదలైనవాటిని తెలంగాణాలో అదుపు చేయాల్సి ఉంది. సిసి కెమెరాలు, సర్వెయిలెన్స్ పేరు మీద ఇన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికి ఇన్ని ఘాతుకాలు జరుగుతుండటం అందరిని కలవరపరుస్తోంది. ఇటీవల నల్లగొండ జిల్లాలో ఇంటర్ సెకండియర్ పేపర్ లీక్ అయిందంటే నిజంగా ఈరోజు ప్రైవేట్ యాజమాన్యాలు, అధికారులు కుమ్మక్కై ఈ విధమైన పరిస్థితిని తీసుకువస్తుంటే పాలనా యంత్రాంగం ఎక్కడ పోతున్నది, దేనికి ఇది సంకేతం, సమైక్య రాష్ట్రంలో ఇలాంటి ఉదంతాలు జరిగితే ఆరోజు ఉన్నటువంటి కార్పోరేట్, ప్రైవేట్ కళాశాలల యాజమన్యాలు ఈ రకంగా చేశారనే అపవాదు ఉందో ఆ అపవాదుని మనం తప్పించుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈ రోజు పారదర్శకతో ఇవన్ని చేయాల్సి ఉంది. ఉద్యమకారులకు నిజంగా గుర్తింపు లేకుండా పోతుందనీ నిన్న జేఏసీ నాయకులు కోదండం రామ్ గారు మాట్లాడారు. ఉద్యమంలో పాల్గొన్న వారు ఈరోజు మంత్రులు, ఎమ్మెల్యేలు అవుతున్నారు, పదవులు వస్తున్నందుకు అభ్యంతరం లేదు.

కానీ అసలైన ఉద్యమకారులు ఎవరైతే ఉన్నారో లాఠీ దెబ్బలతో, తూటా దెబ్బలతో గాయపడి 3000 మంది ఇప్పటికి కూడా బాధపడుతున్నారు. వారు రక్తం చిందించడం వల్లనే ఈ రోజు తెలంగాణ సాధ్యం అయ్యింది. వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అమరులైన వారి కుటుంబాల సంఖ్యను కుదించి వారిని ఈరకంగా వారిని విస్మరించడం మంచిది కాదు. దయచేసి ఉద్యమకారులను గుర్తించండి. ఎవరైతే తమ రక్తాన్ని చిందించి తెలంగాణ రాష్ట్రాన్ని అందించి ఇచ్చారో, ఎవరికైతే భాగస్వామ్యం ఉన్నదో వారందరికి న్యాయం చేయాల్సిన బాధ్యత ఉంది. ఉద్యోగాల విషయంలో , వాళ్లకుటుంబాలను ఆదుకునే పరిస్థితిని తీసుకురావలని కోరుతున్నాను. ప్రభుత్వం రేపు ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో ఈ లోటుపాట్లను తప్పకుండా సర్దుబాటు చేసి బంగారు తెలంగాణ నిర్మాణ విషయంలో ఆకోణంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని భావిస్తు సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Madam Deputy Speaker, at the outset my party and myself would like to congratulate the Hon'ble Chief Minister saab and his party on the victories of TRS Government in civic polls in Greater Hyderabad Municipal Corporation, Warangal and Khammam Municipal Corporations. The People have reposed their

confidence and trust in TRS Government. These victories also signify the hopes and expectations that the TRS Government has raised among the people particularly among the poorer sections and lower middle class sections. The poor believe the Government's promises that they would be given two bed room flats all across the State particularly in twin cities of Hyderabad and Secunderabad where the housing shortage is severe. The people also believe the promises of the Government that it would provide water connection in every household. Under the mission Bhageeratha, the farmers have hoped that the mission Kakatiya would rejuvenate the irrigation tanks in villages and provide much needed water. The two bed room housing scheme as well as the waiver of water and power bill arrears as also reduction in property tax bills of the poor section in GHMC and other areas have prompted the people in Hyderabad and other civic bodies to vote for the TRS in a big way.

Madam, I would like to recall that my party AIMIM had urged the Hon'ble Chief Minister saab in May 2014 itself before the TRS Government assumed the office and we have lended our support to the Government also at that time. We had made this request to waive the water and power bill arrears as well as property tax due for the poor sections in Hyderabad for which we thank the Hon'ble Chief Minister saab for agreeing and accepting the demand made by the MIM party.

Since the formation of Telangana State and the advent of TRS Government, the people have lots of aspirations on the ruling party that they would do them justice and work for there all around welfare and overall development of the State. The Government had already completed 21 months in Office and the Hon'ble Governor in his address to the State Legislature recalled about the events and policies launched during this period. As the Governor says the budget is a road map to the future, we are told that the Government has prepared this years budget after detailed and very big exercise. Though the Hon'ble Governor has spoke at length about the agriculture and its allied sector however, he has been silent on the severe drought and the consequent drinking water shortage and fodder scarcity across the State. I may recall that the Governor has submitted memorandum to the Central Government on the drought of Telangana in November 2015. The State Government has declared 231 out of 443 mandals in the State as drought affected and sought immediate assistance of 1000 crore from Central Government for taking up relief measures. While the mandals in Mahbubnagar, Medak and Nizamabad district were declared as drought affected mandals a large number of mandals of Ranga Reddy, Karimnagar, Nalgonda and Warangal were also declared as drought affected but none of mandals of Adilabad and Khammam districts were declared as affected by drought as per the Government assessment. I do not know how reliable is the system in determining the quantum of rainfall? I think the rain gauges in mandals are not the real indicators of rainfall but more reliable data would be quantum of water reserves and tanks and dams and the status of crop. The Telangana Government has submitted a detailed memorandum on the drought situation to the Central Government. Central team visited the drought hit districts in December, 2015. The crop loss due to drought conditions in Telangana has been estimated at Rs. 3000 crore by the Central team that visited the State. However, the high level committed chaired by the Union Home Minister Sri Rajnath Singh approved the assistance of Rs. 791 crore from the National Disaster Relief for Telangana and other states. Maharashtra was given assistance of thousands of crores but Telangana state was given raw deal. I would like to know from the Hon'ble Chief Minster saab how much money has been released so far by the Central Government out of the assistance of Rs. 791 crore announced on January 14th this year. Despite severe drought situation that has impacted the Revenue collection of the State to some extent the Director of Economic and Statistics has sounded very optimistic. The Gross State Domestic Product as per the revised estimates is estimated to grow at 11.7% in 2015-16 as against the projected national growth of 8.6%. Telangana GSDP is estimated at Rs. 5.83 crore with the growth sector, secondary sector estimated at 8.3% and the service sector of 14.9%. The primary sector comprising agriculture and allied activities is expected to register a meager growth of 0.8% due to the adverse seasonal condition in 2015-16. However, data from other sources show that the agriculture and allied sector register negative growth of 1.9% with agriculture alone accounting from minus growth of 18.2%. I would like to know the details of the likely fall in production of food grains, pulses, edible oil, horticulture and other crops in karif and Rabi seasons in current agricultural yield.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, గవర్నర్ గారు ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. వారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇది మూడవ బడ్జెట్ సమావేశం జరుపుకుంటున్నాం. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడవ సంవత్సరంలో అడుగు పెడుతున్నాం. మన తెలంగాణ రాష్ట్రంలో కొన్ని అడుగులు తడబడుతున్నా అర్థం చేసుకునేందుకు ప్రజలు ప్రభుత్వానికి రెండు సంవత్సరాలు సమయమిచ్చారు. గవర్నర్ గారి ప్రసంగంలో అభివృద్ధికి సంబంధించి కూడా కొన్ని అంశాలను ప్రస్తావించారు. 2015-16 జిడిపి అభివృద్ధి కేవలం 7.3% ఉన్నదని కేంద్ర ప్రభుత్వం ధృవీకరిస్తుంటే మన తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో జిఎస్‌డిపి ఏకంగా 11.7% ఉన్నదని గవర్నర్ గారి ప్రసంగం ద్వారా సభకు తెలిపారు. నిజంగానే తెలంగాణ రాష్ట్రంలో అంత శాతం జిడిపి ఉంటే మన రాష్ట్రం దేశంలోనే మూడు, నాలుగు స్థానాలలో చోటు సంపాదించుకునే అవకాశం కలుగుతుంది. రాష్ట్ర జిడిపి 5. 83 లక్షల కోట్లకు చేరుకుంటుందని గవర్నర్ గారి ప్రసంగం మూడవ పేజీలో చెప్పారు. అదే నిజమైతే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి మూడు రాష్ట్రాలలో ఒక రోల్ మోడల్‌గా నిలిచిపోతుంది. గవర్నర్ గారి ప్రసంగంలో ఇచ్చిన వివరాల ప్రకారం వ్యవసాయం,

వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలున్న ప్రాథమిక రంగంలో ఎదుగుదల కేవలం 0.7% కావడం ఆందోళన కలిగించే అంశంగా ఉన్నది. అలాగే పరిశ్రమల రంగంలో 8.3%, సేవా రంగంలో 14.9% పెరుగుదలను నమోదు చేస్తాయని చెప్పారు. జాతీయ స్థాయిలో గ్రోత్ రేటుకంటే తెలంగాణ రాష్ట్రం నాలుగు శాతానికి పైగా అభివృద్ధి సాధిస్తున్నదంటే ఈ ప్రభుత్వాన్ని తప్పనిసరిగా అభినందించాలి.

4.20 సా. కానీ ఈ పెరుగుదల ఎలా సాధ్య పడిందంటే ఈ సేవ రంగాన్నే కారణంగా చూపుతున్నారు. ఐటీ సంబంధిత రంగాల్లో పెరుగుదల ఎక్కువగా ఉందనే అభిప్రాయం కలుగుతుంది. ఈ రంగంలో అభివృద్ధి మంచిదే. ఐటి సెక్టార్ ఇంకా అభివృద్ధి చెందాలని దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉండాలని కోరుకుంటున్నాను. కానీ ఇదే సమయంలో వ్యవసాయంలో ఒక శాతం కూడా పెరుగుదల రేటు లేకపోవడం, తెలంగాణ గ్రామీణ ప్రాంతానికి సంబంధించిన ప్రమాద ఘంటిక అని తెలుసుకోవాలి. మన గ్రామాలు ఆధారపడినది వ్యవసాయంపైననే కానీ ఐటీ రంగం కాదు. గ్రామాల్లో వ్యవసాయమే జీవనాధారం . అటువంటి రంగంలో కేవలం 0.8 పెరుగుదల అంటే మన పల్లె పరిస్థితి గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. వ్యవసాయం లాభసాటికాని పక్షంలో రైతు కూలీగా మారితే కూలీగా పని దొరకకా మహబూబ్‌నగర్ వంటి జిల్లాలు ఖాళీ అయిన సందర్భం ఉంది. ముంబై రోడ్లపైకి తెలంగాణ బిడ్డలు చేరి కూలీలుగా మారిన పరిస్థితి చూశాం . అప్పుడు ఉన్నటువంటి వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు లేకపోవడానికి కారణం ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు పడకపోవడాన్నే కారణంగా భావించవద్దని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మన పారిశ్రామిక రంగంలో పెరుగుదల రేటుని సూచించే విధంగా తయారీ రంగంలో 8.3 శాతం పెరుగుదల ఉందన్నారు. దేశం మొత్తం మీద తయారీ రంగంలో చూసినప్పుడు దాదపు 9.5 శాతం పెరుగుదల ఉందనీ కేంద్ర ప్రభుత్వం తాజాగా ఇచ్చిన బడ్జెట్ ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. పారిశ్రామిక రంగం ప్రధానమైన తయారీ రంగంలో వృద్ధి రేటుగా జాతీయస్థాయి కన్నా వెనుకబడి ఉన్నామనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. జీడిపిలో కీలకమైన మూడు రంగాలు. ప్రాథమిక రంగం అనగా వ్యవసాయం, తయారీ రంగం అనగా పారిశ్రామిక రంగంలో వెనకుబడి ఉన్నామనీ, కేవలం సేవా రంగంలో వృద్ధి సాధించడం ద్వారా 11.7 శాతం వృద్ధి సాధించామని గవర్నరు గారి ప్రసంగం పరిస్థితి తెలియజేశారు. ప్రభుత్వం వెల్లడించన వాస్తవాలు మన ప్రభుత్వం అద్భుత విజయం సాధించిందని చెప్పడానికి కాకుండా ఈ రెండు సంవత్సరాలని నిశితంగా పరిశీలన చేసుకొని సర్దుబాట్లు దిద్దుబాటు చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని గుర్తించాలని సూచనలు చేస్తున్నాను. ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి ఇస్తున్న ప్రాధాన్యాన్ని అభినందిస్తున్నాను. ప్రాజెక్టుల నిర్మాణం ప్రక్క రాష్ట్ర కూలీలను కాకుండా స్థానికులను మాత్రమే ఉపయోగించాలనే నిబంధనను చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను. వచ్చే బడ్జెట్‌లో ఇరిగేషన్‌కు సంబంధించిన కేటాయింపులను బారీగా పెంచాలనీ ఆశిస్తున్నాం . భారీస్థాయిలో ప్రాజెక్టులను చేపట్టి అభివృద్ధి పరుగులు తీయించాలి. ఇప్పటివరకు పడక వేసిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వం ఏటా 4 లక్షల గృహాలను నిర్మించే విధంగా ఉండాలి. 2004–2009 మధ్య కాలంలో సగటున తెలంగాణలో 4 లక్షల ఇళ్ల నిర్మాణాలు జరిగితే, గత రెండు సంవత్సరాల్లో కేవలం 60000 ఇళ్లను కూడా నిర్మించకపోవడాన్ని గవర్నరు గారి ప్రసంగంలోని 7 పేజీని చూస్తే అర్థమౌతుంది. గృహ నిర్మాణ రంగం వల్ల 30 రంగాల వారికి ఉపాధి కలుగుతుంది. ప్రభుత్వం కట్టే ఒక ఇల్లు ఈ 30 వృత్తుల వారికి బ్రతుకు దెరువు ఇస్తుంది. ప్రభుత్వం కట్టే ప్రాజెక్టు వల్ల వేలాది మందికి సంవత్సరాల తరబడి ఉపాధి కలుగుతుంది. ప్రత్యేకించి మన రాష్ట్రంలో కరెంటు, స్టీలు, ఇటుక, తలుపులు, కిటికీలు, రవాణ రూపంలో అనేక మందికి అనేక రంగాల్లో ఒక్కసారిగా మార్పు వచ్చి ప్రభుత్వానికి కూడా పన్నుల రూపంలో లభించే ఆదాయం కూడా పెరగడంతోబాటుగా ఆర్థిక వ్యవస్థలో మంచి కదలిక వస్తుందనే విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. కావున, గృహ నిర్మాణంలో వెనకబాటు తనాన్ని దాటి అడుగులు ముందుకు వేయాల్సిన అవసరాన్ని, ప్రాజెక్టుల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తించుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. హౌసింగ్ విషయంలో ఇందిరమ్మ ఇళ్ల బకాయిలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జరిగిన అక్రమాలను వెలికితీసే భాగంలో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు సిబిసిఐడి విచారణకి ఆదేశించారు. ఈ విచారణలో ఎంత మందిని దోషులుగా తేల్చారనే విషయాలను, ఎవరిపైన శిక్షలు వేశారనే విషయాలను, ఎంత మందిని సస్పెండ్ చేశారనే విషయాలను, ఎంత మందిని జైలు పాలు చేశారనే విషయాలను సవివరంగా తెలియజేయాలని కోరుతున్నాను. ఈ రోజు రాష్ట్రంలో 398,941 మందికి సుమారు రూ.2,210 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించాలి. ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచించాలి. బేస్ మెంట్ లెవల్, లెంటల్ లెవల్‌లో , స్లాబ్ లెవల్‌కి ఇళ్లు కట్టుకొని ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి

వణుకుతూ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ఇండ్లను పూర్తి చేసినట్లైతే ప్రభుత్వానికి కూడా భారం తగ్గుతుంది. ఈ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పేదవాళ్లను ఆదుకోవాలని కోరుతున్నాను. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకోసం ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఈ ఇళ్ల విషయంలో కూడా స్పష్టత వచ్చే విధంగా చూడాలి. ఖమ్మం జిల్లాలో, ఇతర జిల్లాల్లో ఇళ్ల నిర్మాణాలు మొదలుకాని పరిస్థితి ఉన్నది. కేవలం హైదరాబాద్‌లో మెదక్ జిల్లాలోనే ఈ ఇళ్లకు సంబంధించి పనులు ప్రారంభం అయ్యాయి. మిగతా జిల్లాల్లో కూడా పనులను త్వరితగతిన ప్రారంభించడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. ప్రజలందరూ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వస్తాయనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నెరవేరే విధంగా, ప్రభుత్వానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించే విషయంలో పకడ్బంది ఆలోచనతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతు రుణ మాఫీ విషయంలో, అధికారంలోకి రాగానే లక్ష రూపాయలను రుణ మాఫీని ఏక కాలంలో చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేశారు. కానీ, నాలుగు విడతల్లో రుణమాఫీని చేస్తామని ఇదే శాసన సభలో మీరు చెప్పారు. రైతుల ఆత్మహత్యలు నివారించాలంటే, రైతులకు భరోసా కల్పించాలంటే మిగిలిన 50 శాతం రుణాన్ని ఒకేసారి మాఫీ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి రైతులకు భరోసా ఇవ్వాలని కోరుతున్నాను. ఈ రైతు ఆత్మహత్యలు ఆగాలంటే వచ్చే సీజన్‌లో మరల పంటలు పండించే రైతులకు ఏ పంట వేస్తే క్వింటాకు ఎంత గిట్టుబాటు ధర వస్తుందనే విషయాన్ని ముందుగానే రైతులకు ప్రకటిస్తే తెలంగాణ రాష్ట్రం దేశచరిత్రలో మంచి పేరు వచ్చే అవకాశం ఉంటుంది. పంటలు పండటానికి ముందుగానే ఆయా పంటలకు గిట్టుబాటు ధరని ప్రకటించనట్లైతే రైతులకు భరోసా ఉంటుంది. రైతుల ఆత్మహత్యలు కూడా ఆగే అవకాశం ఉంటుంది. కావున, ఆ దిశగా కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుకుంటున్నాను. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో తీవ్రమైన కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. రోజురోజు ఎండలు పెరుగుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోయి మంచినీటికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని చూస్తున్నాము. కొన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించారు. ఆయా మండలాల్లో పశుగ్రాసానికి సంబందించిన విషయంలో ఏ చర్యలు చేపట్టారనే విషయాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతంలో కూడా కరవు మండలాలు ఉన్నాయి. మిగతా మండలాలను కూడా కరవు మండలాల్లో చేర్చి ఆ ప్రాంతాల్లో కూడా కరవు సహాయక చర్యలు చేపట్టి రైతులను, ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గత సభలో కూడా కేజీ నుంచి పీజీ ఉచిత విద్యా విషయం గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రతిష్టాత్మకమైన ఈ పథకాన్ని ఆషామాషీగా ప్రారంభించబోమని, పక్కా ప్రణాళికతో ప్రారంభం చేస్తామని గత సభలో గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదములు తెలిపే తీర్మానంలో ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఈ విషయంలో ఇప్పటికే ఆలస్యం అయింది. వచ్చే విద్యా సంవత్సరానికైనా పూర్తిస్థాయిలో అమలు చేయడానికి ఆలోచించాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు 3700 కోట్ల రుపాయలు ఉన్నాయి. అవి చెల్లించకపోవడం వల్ల కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. విద్యార్థులు ఉన్నత చదువులు వెళ్లేందుకు అవకాశాలు కోల్పోతున్నారు. కొందరు విద్యార్థులు అప్పులు చేసి ఫీజులను కడుతున్నారు. ఆనాడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫీజలను ఎప్పటికప్పుడు చెల్లించడం ద్వారా ఎంతో మంది పేద, బడుగు, బలహీన వర్గాల వారు ఉన్నత చదువులు చదువుకొనే అవకాశం కలిగింది. ప్రస్తుతం మన ప్రభుత్వం సీలింగ్ విధించడం వల్ల ఫీజులు పెండింగ్ పడుతున్నాయి. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ఆలోచన చేసి మిగిలిపోయిన 2013–14, 2014–15, 2015–16 సంవత్సరాలకి సంబంధించిన 3700 కోట్ల రూపాయల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే విషయమై మంచి ఆలోచన చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఈరోజు చేవెళ్ల–ప్రాణహిత తెలంగాణలోని ప్రధానమైన ప్రాజెక్టు. రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా అఖిల పక్షంగా ఢిల్లీకి వెళ్లి ఈ ప్రాజెక్టుకి జాతీయ హోదా కోసం ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గిరిజనులకు, దళితులకు, నిరుపేదల కుటుంబానికి 3 ఎకరాల భూమిని ఇస్తామని చెప్పారు. ఆగస్టు 15,2014వ సంవత్సరం నాడు కొంతమంది దళితులకు భూమి పట్టాలు ఇచ్చారు. తరువాత ఆ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లే పరిస్థితి కనబడటం లేదు. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఈ విషయం గురించి అడుగుతున్నారు. దళితులకు, గిరిజనులకు కుటుంబానికి 3 ఎకరాల భూమిని ఇస్తామని చెప్పిన హామిని అమలు చేయాలని వారి తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

4.30 సా. అదే సందర్భంలో తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి, బంగారు తెలంగాణ సాధించడానికి ప్రాముఖ్యతను సంతరించుకున్నటువంటి,

బొగ్గు బావులు, నాలుగు జిల్లాలలో సింగరేణి ప్రాంతాలు ఉన్నాయి. సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి చాలా మంది పేదవారు భూములు కోల్పోయి, ఇంటి స్థలాలు కోల్పోయి నిర్వాసితులైనారు. 2013న సింగరేణి మేనేజ్‌మెంట్‌తో ఒక ఒప్పందం జరిగింది. ట్రైబల్ రైట్స్‌పైన రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి, అసెంబ్లీలో స్పీకర్ అధ్వర్యాన కమిటీని వేసి జి.ఓ.నెం.30ను తీసుకువచ్చారు. ట్రైబల్ ఎంప్లాయిమెంట్ పాలసీ 2010–2015కు సంబంధించి భూములు కోల్పోయినటువంటి నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆనాడు వారు జి.ఓ ఇవ్వడం జరిగింది. సింగరేణి సిఎండి గారు ఆనాడు ఉన్న సుధీర్ఘ భట్టాచార్య కూడా ఉద్యోగాలు ఇస్తామని అగ్రిమెంట్ చేసుకున్నారు. ఇవాళ నివాసం ఉండే ఇళ్లను వదులుకున్నారు. ఆ రకంగా ఈరోజు ఖమ్మం జిల్లా ఇల్లందులో చూస్తే జెకేసి4లో 98 కుటుంబాలు, తీగలపల్లి కోయగూడెం దారపోరులో 80 కుటుంబాలు, మణుగూరు మండలం కొమ్ముగూడం, పద్మగూడం, మల్లెపల్లి గ్రామాలలో181 కుటుంబాలు కరీంనగర్ ఓసి యల్లంపల్లి ఏరియాలో 173 కుటుంబాలు మొత్తం 532కుటుంబాలు ఈ రోజు ఇంటి స్థలాలు కోల్పోయి రోడ్డున పడ్డారు. వారికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. జి.ఓ.నెం30ని చూసి వాళ్లు ఇంటి స్థలాలు ఇచ్చారు. ఓ. సి. వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయని చెప్పి వాళ్లు రోడ్డున పడ్డారు. ఆ 532 కుటుంబాల గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేసి, తప్పని సరిగా సింగరేణిలో వారికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. రాష్ట్రంలో మిషన్ కాకతీయ కార్యక్రమం అనే చక్కని కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. దానికి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కానీ, మిషన్ కాకతీయ కార్యక్రమాల్లో చెరువులు కుంటలు చేపడుతున్నారు. పెద్దపెద్ద చెరువులను తీసుకున్నామని గవర్నమెంటు చెబుతున్నది. పెద్ద చెరువులను అభివృద్ధి స్థాయికి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా ఏజన్సీ ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల్లో ఇవాళ కొత్తకొత్త చెరువుల నిర్మాణానికి కూడా అవకాశం ఉంది. వాటి నిర్మాణంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని మిషన్ కాకతీయాలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత, ఆసరా కార్యక్రమంకు సంబంధించి, దీనిని రూ.1000కి పెంచారు. ప్రజలు రాష్ట్రముఖ్యమంత్రి గారిని మరచిపోవడం లేదు. నెలకు రూ.1000 తీసుకుంటు ముఖ్యమంత్రి గారిని గుర్తు చేసుకుంటున్నారు. కానీ, ముసలివాళ్లు 65 సంవత్సరాలు నిండితేనే ఆసరా పెంచవచ్చనే పరిస్థితి ఉంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలో ఏ విధమైనటువంటి జీవనాధారం లేక కూలి చేసుకునే ఓపిక లేక తినడానికి తిండి లేక, ఖాళీగా చాలా మంది ఉంటున్నారు. ప్రభుత్వాన్ని నేను ఒకటే కోరుతున్నాను. 65 సంవత్సరాలు ఉన్న వయోపరిమితిని 60 సంవత్సరాలకు తగ్గించి మిగతా ముసలివాళ్లకు కూడా ఈ ఆసరా పథకాన్ని వర్తింప చేసి ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి గారి మీద మరింత ప్రేమ పెరగడం కోసం ఆలోచన చేయమని నేను కోరుతున్నాను.

కళ్యాణ లక్ష్మీ కార్యక్రమం చక్కటి కార్యక్రమం. గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పినట్లుగా బి.సి. కులాల్లో, ఒ.సి కులాల్లో పేద వర్గాలకు, పేద కులాలకు సంబధించినటువంటి మహిళా కుటుంబాలు చాలా ఉన్నాయి. వాళ్లకు సంబంధించి కూడా ఈ కళ్యాణ లక్ష్మీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయమని నేను కోరుతున్నాను.

ఎస్‌సి, ఎస్‌టిలకు 12శాతం ఎస్‌టిలకు12 శాతం మైనారిటీలకు రిజర్వేషన్ల విషయమై ఏ విధంగా ఆలోచించబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను.

ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములను సాగు చేసుకుంటూ బ్రతుకుతున్నారు. వారికి ఏ విధమైనటువంటి జీవనాధారాలు లేవు. ఆనాడు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలకూ పట్టాలిచ్చారు. ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో హరితహారం విషయమై ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు గత బడ్జెట్ సమావేశంలో కూడా పాత వాటి జోలికి పోమని హామీ ఇచ్చారు. అయినప్పటికీ ప్రతి రోజూ గిరిజనుల మీద కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. కాబట్టి, ఈ విషయమై ఆలోచిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. గిరిజనులను పేద వారిని ఆదుకుని, పోడు భూములకు పట్టా పాసు పుస్తకాలను ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నారు.

అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఉవ్వెత్తున ఉద్యమం లేవనెత్తిన సందర్భంలో జర్నలిస్టులు కూడా కీలక పాత్ర పోషించారు కాబట్టి, వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని, హెల్త్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఈ విషయమై ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఏ రాష్ట్రానికైనా అభివృద్ధి అనేది అంకెల్లో కనపడదు. పల్లె ప్రజల ఆదాయం పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి జరిగినట్టు. గ్రామాల్లో ఉండడానికి ప్రజలకు అనువైన సదుపాయాలు కల్పించినప్పుడే అభివృద్ధి జరిగినట్టుగా భావించాలి. అభివృద్ధి సూచిక కంటే ఆదాయం, ఆనందం సూచిక రూపొందించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడే అవకాశం

ఇచ్చినందుకు వైఎస్ఆర్‌సిపి తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, 10వ తేదీన గవర్నరు గారు ప్రసంగించిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం ఇచ్చినందుకు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గవర్నరుగారు ప్రభుత్వం రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ని ప్రభుత్వం తరపున చదివారు. కొత్త రాష్ట్రం ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే పూర్తి చేస్తుందని, చేయాలనే అతి అంచనాలతో మేము, మా పార్టీ లేదని తెలియజేస్తున్నాను. గవర్నరు గారి ప్రసంగంలో డబుల్ బెడ్ రూమ్, ఆసరా పెన్షన్, కళ్యాణ లక్ష్మీ విషయాలను ఖచ్చితంగా మేము బలపరుస్తున్నాము. ఈ పథకాలు సామాజిక ప్రజలకు ఎంతో ఉపయోపడే పథకాలు. డబుల్ బెడ్‌రూమ్ పథకం అనేది గ్రామాల్లో ఒక నియోజకవర్గానికి 400 అన్నారు. అందులో మంత్రి గారికి 200, ఎమ్ఎల్ఏకి 200. ఇది ఏ మాత్రం చాలదు. ఈ విధంగా చూసుకుంటే రాష్ట్రం మొత్తం మీద 18 నుంచి 20 లక్షల వరకు ఉంటాయి. నా నియోజకవర్గంలో 20వేల మంది ఉన్నారు. నాలుగు మండలాల్లో భద్రాచలం టౌన్‌లో 20వేల మంది ఉన్నారు. మా నియోజకవర్గంలోని వారికి కూడా ఈ పథకాన్ని ఆచరింపచేయాలని కోరుతున్నాను. ఈ ప్రసంగంలో కరువు సమస్య గురించిన విషయం అసలు రానే రాలేదు. తీవ్రమైన కరువు తెలంగాణ రాష్ట్రంలో ఉంది. 459 మండలాలకు గానూ, ప్రభుత్వం 331 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. ఖమ్మం, అదిలాబాద్, వరంగల్, నల్గొండ జిల్లాలను పూర్తిగా కరువు మండలాలుగా ప్రకటించింది. కరువు ఏ విధంగా ఉంది అంటే మంచినీరు గానీ, పశుగ్రాసం గానీ దొరికే పరిస్థితి రాష్ట్రంలో కనపడడం లేదు. ఈ విషయమై ఏవిధమైన సహాయక చర్యలు తీసుకుంటున్నారు అనే విషయం గవర్నరు గారి ప్రసంగంలో లేదు. అదే విధంగా వ్యవసాయం చాలా కీలకమైనది. వ్యవసాయ రంగంలో పండిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రత్యామ్నాయ పంటలకు కూడా అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉంది. కౌలుదారులకు సంబంధించి వారికి ఋణ మాఫీ చేయాల్సిన అవసరం మరియు గుర్తింపు కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు, మంత్రులు మహారాష్ట్ర వెళ్లి వచ్చారు. ఆ రాష్ట్ర నీటి వనరుల శాఖ మంత్రి గారి ఒప్పందం లేదనే విషయం స్పష్టం చేయాల్సి ఉంది. ఇరిగేషన్ ప్రాజెక్ట్ రీడిజైన్ విషయమై కాలయాపన చేస్తున్నారు. ఈ విషయం ప్రక్కన పెట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఖమ్మం జిల్లాలో సీతారామ, భద్రాద్రి రామ ప్రాజెక్టులూ ఆయా గ్రామాల్లో ఉన్న మారుమూల రైతాంగానికి పనికి వచ్చే ప్రాజెక్టులు. సీతారామ ప్రాజెక్ట్ అనేది నా నియోజకవర్గంలో దుమ్ముగూడెం ఎదురుగా ఉన్న కుమ్మరి గూడెం గ్రామంలో ఉన్న ఎత్తిపోతల పథకం. దుమ్ముగూడెం వద్ద కనక ఎత్తిపోతల పథకం పెడితే 40 గిరిజన ప్రాంతాలకు ఉపయోగ పడుతుందని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తే వారు సానుకూలంగా స్పందించారు. ఇరిగేషన్ స్కీములకు సంబంధించి ఎత్తిపోతల పథకాలు పూర్తిగా ప్రక్కన పెట్టే పరిస్థితి ఏర్పడింది.

**4.40 సా.** అధ్యక్షా, నా నియోజకవర్గంలో 150 స్కీమ్‌లున్నాయి. ఇలాంటి స్కీమ్‌లు పూర్తిగా మూత పడే పరిస్థితులున్నాయి. ఆ స్కీమ్‌లను కూడా మరమ్మత్తు చేసి వ్యవసాయానికి ఇవ్వవలసిన అవసరం ఉందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ప్రధానంగా అత్యధిక జనాభా ఈ రాష్ట్రంలో బి.సి.లు, మైనారిటీలు, వికలాంగులు ఉన్నారు. బి.సి.లు యాభై శాతం ఉంటే సబ్ ప్లాన్ గురించి గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావనే లేదు. 12 శాతం మైనారిటీలున్నారు. ఏ విధంగా చూసినా వారు విద్యలో, వైద్యంలో, నివాసంలో, అభివృద్ధిలో, అన్నింటిలో వెనుకబడి ఉన్నారు. బి.సి. సబ్ ప్లాన్ కానీ, మైనారిటీల సబ్‌ప్లాన్ కానీ, వికలాంగుల సబ్‌ప్లాన్ ఇవ్వకుంటే రావు. వాళ్లు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. కనుక సబ్ ప్లాన్ ఉంటేనే వీరికి ఉపయోగపడుతుంది. సబ్ ప్లాన్ గురించి చట్టం చేయవలసిన అవసరం ఉంది. వీటి గురించి గవర్నరు ప్రసంగంలో ప్రసంగించలేదు. ప్రభుత్వం రేపు సమాధానం చెప్పే సమయంలో బి.సి.,ఎస్సీ సబ్‌ప్లాన్ చేయడంలోని లోటుపాట్లను సరిదిద్దాలి. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ గురించి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాడు అందరం అఖిల పక్షంగా పోరాడాము. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూల్స్‌ని ఫ్రేమ్ చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది. పాఠశాలల్లో కనీస వసతులైన మరుగుదొడ్లు, త్రాగునీరు సదుపాయలు, తరగతి గదులు లేవు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాన్ని, పాఠశాలలకు బస్సు సౌకర్యాలను కల్పించాలి. నా నియోజకవర్గంలోని హైస్కూల్‌లో 500 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. 10వ తరగతికి చెందిన 150 మంది విద్యార్థులు ఉన్నారు. వాళ్లకు కనీస వసతులైన మరుగుదొడ్లు లేవు. ఆ పాఠశాలకు కంపౌండ్ వాల్ కూడా లేదు. ప్రభుత్వ హాస్టల్స్‌లో చదువుకునే విద్యార్థుల కోసం సన్న బియ్యాన్ని అందించడం చాలా మంచి విషయం. రోజు వారిగా నిత్యావసర సరుకుల ధరలు పెరగుతున్నందున డిగ్రి విద్యార్థులకు నెలకు రూ.4000, కాలేజీ విద్యార్థులకు నెలకు రూ.3000, హైస్కూల్ చదివే హాస్టల్ విద్యార్థులకు

నెలకు రూ.2000 చొప్పున ఇస్తేనే హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి వీలౌతుంది.

హైదరాబాద్ నగరంలో నాలుగు హాస్పిటల్స్‌ని నిర్మాణం చేస్తామని గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. గాంధీ, ఉస్మానియ, నీలోఫర్ హాస్పిటల్స్‌లో లిఫ్టులు పనిచేయవు, వర్కర్స్ ఉండరు, ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదారం ఉండటాన్ని నేను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. అందులో ఉన్న సిబ్బంది కూడా తీవ్రమైన ఇబ్బందులకు గురౌతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వైద్యశాలల్లో డాక్టర్లు, సిబ్బంది, మందులు, వసతులేవీ లేక అగమ్యగోచరమైన పరిస్థితి ఉంది. ఈ విషయాలేవి కూడా గవర్నర్ గారి ప్రసంగంలో రాలేదు. వాటిని కూడా చేర్చాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మహబూబ్‌నగర్‌లోని గద్వాల ప్రాంతంలో 50వేల ఎకరాల్లో పత్తిని పండించారు. పండిన పంటకు గిట్టుబాటు ధర రాక 18 మంది రైతులు ఇబ్బందులపాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆత్మహత్యలకు గురైన రైతులందరికి ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలి. రైతులకు అందించే రుణమాఫీని వివిధ దఫాల్లో కాకుండా ఏకమొత్తంగా మాఫీ చేయాలని కోరుకుంటున్నాను.

ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు కొంత మేరకు వేతనాలు పెంచడం సంతోషకరం. మన అసెంబ్లీలోనే 30 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. వారికి జీతం 18,000 మాత్రమే ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జూనియర్ కళాశాలల్లో, వొకేషనల్ కాలేజీల్లో పని చేసే 52 మంది అటెండర్‌లకు మొదలైన వారికి 3,900 రూపాయలు వేతనం ఇస్తున్నారు. ఈ వేతనం సరిపోతుందా. నేను అసెంబ్లీకి వచ్చే ముందు 23 సంవత్సరాల సర్వీసు ఉన్న వెంకటనారాయణ చిట్టి బాబు అనే వాళ్లు మా భవిష్యత్ ఏమిటి, మా పిల్లల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వారి వేతనాలు పర్మినెంట్‌గా పెరిగే విధంగా చేయండి. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, అసంఘటిత కార్మికులు వేతనాలను పెంచాల్సిన అవసరం ఉన్నది.

దళితులకు మూడెకరాల భూమిని ఇస్తామన్నారు. 2014లోనే 1500 ఎకరాల భూమిని ఇస్తామన్నారు. దళితులకు మూడెకరాల భూమిని ఇస్తామనే విషయాన్ని కూడా గవర్నర్ ప్రసంగంలో చోటు చేసుకోలేదు. రేపు ప్రభుత్వం సమాధానం చెప్పే సమయంలో ఏ జిల్లాల్లో ఎంత మంది లబ్ధిదారులకు కేటాయించారనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను. ఈ రోజు అటవి హక్కుల చట్టం కూడా అపహాస్యం పాలౌతోంది. కమ్యూనిస్టులకు మేము వ్యతిరేకం కాదు.

హరితహారం చేయండి మాకు అభ్యంతరం లేదు. 20–30 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్న గిరిజనుల్ని, ఆదివాసుల్ని అన్యంపుణ్యం ఎరుగని వారి భూముల నుంచి, అడవుల నుంచి ఖాళీ చేయించే ప్రయత్నం ఈ రోజు జరుగుతోంది. వెంటనే ఫారెస్ట్ మరియు పోలీస్ డిపార్ట్‌మెంట్ వారిని ఆపండి. గత పాతికేళ్లుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకి పట్టాలిస్తే తప్పా, గౌరవ ముఖ్య మంత్రి గారు గత బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశం గురించి వచ్చినప్పుడు మేము పాత పోడు సాగుదార్లను తొలగించమని ముఖ్య మంత్రి గారు హామి ఇచ్చారు. కానీ ఈరోజు చాలా ఇబ్బందికరంగా ఉంది. గ్రామాల్లో భయానకమైన పరిస్థితులున్నాయి. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారి చర్యలను వెంటనే నిలుపుదల చేయాల్సి ఉంది. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లను ఇస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి గారు వాగ్దానం చేశారు. రాష్ట్రంలో ఉన్న 10 శాతం గిరిజన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్స్‌ని అమలు చేయాలి. పబ్లిక్ కమీషన్ నివేదికలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఆ రిజర్వేషన్స్‌ని మాత్రమే అమలు చేస్తున్నారు. కానీ, జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్స్‌ని అమలు చేయడం లేదు. ఖచ్చితంగా డి.ఎస్.సి. పెట్టవలసిన అవసరం ఉంది. వీటిలో కొత్త కులాలను కలపాలి. కోయలంబాడి, వడ్డెర, ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయం ఆచారంగా, మాట ఆచారంగా, ప్రాంతం ఆధారంగా తీసుకోవాలి తప్పా, కానీ కొత్త కొత్త కులాలను కలిపి వాళ్లను తీసుకోవద్దని కోరుతున్నాము. వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లోని గిరిజనులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా హామి ఇవ్వాలని, స్పెషల్ డిఎస్సీని ప్రకటించాలని కోరుతున్నాను. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్య, వైద్య సౌకర్యాలను అందించాలని కోరతున్నాను. ప్రభుత్వం సమాధానం చెప్పే విషయంలో విద్య, వైద్య అవకాశాలను మెరుగుపరచడానికి గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికీ కూడా వైద్య సౌకర్యం అందించే విధంగా చూడాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, ఈ నెల 10వ తేదీనాడు గవర్నరు గారు ఉభయసభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, 21 మాసాల తెలంగాణ రాష్ట్రంలో 2 సంవత్సరాలుగా తీవ్రమైన కరువు కాటకాలతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతాంగం వ్యవసాయ కూలీలు, ప్రజలందరూ కూడా చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కొంత ఆలస్యంగానైనా సరే మన

రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాల యొక్క ప్రకటన చేసి కేంద్ర ప్రభుత్వానికి ఈ నివేదికను పంపడం అందులో తెలంగాణ రాష్ట్రం మొత్తం కరువుతో ఉంటే అందులో 330 మండలాలు మాత్రమే ఈ కరువు మండలాలుగా ప్రకటించి కేంద్రం నుండి సహాయాన్ని రాబట్టడంలో, కరువు సహాయక చర్యలపై వైఫల్యము చెందింది.

4.50 సా. వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్థావించి ఉంటే మన రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు కొంత భరోస కల్పించిన వారుమయ్యేవాళ్లము. కానీ, గవర్నర్ గారి ప్రసంగంలో ఈ విషయం లేకపోవడం సిపిఐ పార్టీ తరపున అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో బోర్లు ఇప్పటికే 10నుంచి 14 మీటర్ల లోతులోకి వెళ్లిపోతున్నాయి. దాని మూలంగా త్రాగునీటి కొరత తీవ్రంగా ఉన్నది. పశుగ్రాసం లేక పశువులన్నీ కూడా కబేళాలకు తరలిపోతున్నాయి. దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాంటి కరువును నివారించే చర్యలు, త్రాగు నీటి ఎద్దడిని నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రిగారు స్పందించి కరువు సహాయక చర్యల మీద సమాధానం చెప్పవలసినదిగా మీ ద్వారా కోరుతున్నాను. కరువును శాశ్వతంగా పారద్రోలాలంటే ప్రధానంగా మనం సాగునీటి ప్రాజెక్టులను నిర్మించుకోవాలి. రెండు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రిగారు ఈ సాగునీటి ప్రాజెక్టుల మీద బాగా స్టడీ చేసి ప్రాజెక్టున్నింటిని కూడా రీడిజైనింగ్ చేసి నీటి చుక్క కూడా వృథా కాకుండా ఉండే విధంగా ఆలోచన చేస్తున్నామన్నారు. రెండు బడ్జెట్‌లు అయిపోయాయి, మూడవ బడ్జెట్ 14వనాడు ప్రవేశపెట్టనున్నాము. పుణ్యకాలం కాస్త పూర్తయిపోయిన తర్వాత రీడిజైన్స్ చేసేదెప్పుడు డబ్బులు కేటాయించేదెప్పుడు, మనం కోరుకున్న తెలంగాణ వచ్చేదెప్పుడు? వీటి విషయమై ప్రభుత్వం ఆలోచన చేయవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా పార్టీ తరపునుంచి మేమంతా కూడా గోదావరి కృష్ణా నదిపై ప్రస్తుతం పనులు జరుగుతున్న ప్రాజెక్టున్నీ కూడా సందర్శించడం జరిగింది. అందులో ప్రధానంగా 70శాతం నుంచి 90 శాతం వరకు నిధులు ఖర్చు పెడితే పూర్తయ్యే ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. అలాంటి ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇవ్వాలి. అదే విధంగా నల్గొండ జిల్లాలోని ఫ్లోరోసిస్ గురించి పదే పదే మాట్లాడుకుంటున్నాము. ఆ జిల్లాలో సాగు నీటికి ప్రాధాన్యం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ఈ జిల్లాలో దిండి ఎత్తిపోతల పథకాన్ని శంకుస్థాపన చేశారు. కానీ 9నెలలు గడచినా కూడా ఇంతవరకు టెండర్లను పిలువలేదు. నల్గొండ జిల్లాకు సంబంధించిన ఎస్ఎల్‌బిసి పనులన్నీ కూడా నత్తనడకన జరుగుతున్నాయి. నిధుల కొరత వలన వాళ్లు పనిచేయడం లేదు. పనులన్నీ ఆగిపోయాయి, ఆగిపోయి ఉన్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలి.

మూడవ అంశం డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించినది. వీటి గురించి అధికార పక్షం వాళ్లు బ్రహ్మాండంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ పథకం పేదవారికి ఉపయోగపడేదే, కానీ, ఒక్కో నియోజకవర్గానికి 400ఇల్లు ఇచ్చారు. అవి కూడా రహదార్లలో ప్రభుత్వ భూములు ఏవైతే ఉంటాయో అలాంటి గ్రామాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఉండడం వలన అక్కడనే ఇళ్ల నిర్మాణం చేస్తామని ఒక ఆలోచనతో ప్రభుత్వం మార్గనిర్దేశకాలు ఇవ్వడం వలన ఇబ్బంది జరుగుతున్నది. నాకు తెలిసి మన రాష్ట్రంలో దాదాపుగా 20లక్షలకు పైగా డబల్‌బెడ్ రూమ్ ఇళ్లకు అర్హత కలిగిన వాళ్లు ఉన్నారు. ముఖ్యంగా హైద్రాబాద్ నగరంలో లక్షలాది మంది ఉన్నారు. మొత్తం 20లక్షల మందికి గృహాలు అవసరం ఉంటే సంవత్సరానికి 400 గృహాలు ఇస్తే, ఈ గృహ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో, డబల్‌బెడ్ రూమ్ మనం కట్టుకొని ఉండేదెప్పుడోనని ప్రజలు బాధపడుతున్నారు. దాంతోపాటు ప్రధానంగా ఆగిపోయి ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు నిధులు కేటాయించమని ప్రతిపక్షపార్టీలందరూ కూడా పదే పదే చెబుతున్నాము. గత ప్రభుత్వం వారు తప్పులు చేస్తే వాళ్ల మీద యాక్షన్ తీసుకొని జైళ్లల్లో పెట్టి ఆ మొత్తాన్ని రికవరి చేసుకోండి. సగం గృహాలు మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన వాటిని పూర్తి చేయండి. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తవడానికి అప్పుల బారిన పడి ఇబ్బందిపడుతున్నారు. ఇందిరమ్మ గృహాలు పూర్తవడానికి దాదాపుగా రూ.2వేల కోట్లకు పైగా నిధులను కేటాయిస్తే బాగుంటుంది.

మైనారిటి, ఎస్‌సి,ఎస్‌టి, బిసి సంక్షేమానికి సంబంధించి, మైనారిటీలకు 70రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం వారు చెప్పారు. కానీ, వాళ్లకు సంబంధించిన రిజర్వేషన్‌లో 12శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు. ఈ రిజర్వేషన్లను ఇప్పటి వరకు తేల్చలేదు. దీని మీద ప్రభుత్వం వెంటనే ఆలోచన చేయాలి. ఎస్‌టిలకు సంబంధించి కూడా తండాలలో గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎస్‌టిలకు మూడు ఎకరాల భూమిని ప్రవేశపెట్టి వెంటనే అందరికి భూపంపిణి చేస్తామని చెప్పారు. వాళ్లకు సంబంధించిన జనాభా దామాసా ప్రకారం

12శాతం తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రిజర్వేషన్లు ఇస్తామన్నారు. వీటన్నింటి మీద వివరణ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ఈ రిజర్వేషన్ మీద ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసి, ఇంకా ఇతర కాగిత లంబాడా, వాల్మీకి బోయ కులాలకు సంబంధించిన వాళ్లను కలిపి 12శాతం రిజర్వేషన్లు అప్పుడిస్తామని చెప్పారు. కానీ, గత రెండు సంవత్సరాల నుంచి ఈ విధంగానే ప్రభుత్వం వారు మాట్లాడడం వల్ల గిరిజన విద్యార్థులు, చదువుకున్న యువకులు, విద్యా, ఉపాధి అవకాశాల్లో అన్యాయం జరుగుతున్నది. ప్రస్తుతం ఉన్న మా జనాభా తెలంగాణ రాష్ట్రంలో 10శాతం ఉన్నది. ఆ 10శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలి. గిరిజనులకు సంబంధించిన భూమి కొనుగోలు పథకాన్ని వెంటనే అమలు చేసి, గిరిజనులను కూడా ఆదుకోవాలని కోరుతున్నాను. ఎస్‌సిల భూమి కొనుగోలు పథకాన్ని పెద్దఎత్తున ప్రచారం చేసి ప్రారంభం చేశారు. మాకు తెలిసిన లెక్కల ప్రకారం కేవలం రెండు వేల ఎకరాలు మాత్రమే వాళ్లకు ఇచ్చినట్లుగా సమాచారం ఉన్నది. రాష్ట్రంలో ఒక ఎకరం ఉన్న వాళ్లు కానీ, అసలే భూములు లేని వాళ్లు కానీ, అందరు కలసి దాదాపుగా 30,30,000 కుటుంబాలు ఉన్నాయి. వాళ్లందరూ కూడా మూడు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇవ్వాలంటే దాదాపుగా 10లక్షల భూమిని కొనుగోలు చేసినటువంటి అవసరం ఉన్నది. కానీ, రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు మూడు వేల ఎకరాలు మాత్రమే ఇచ్చింది. ఆ దళితులకు భూమిని ఎప్పుడు కొనుగోలు చేసి ఇస్తారో ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉందని మీ ద్వారా అడుగుతున్నాను.

అదేవిధంగా కాంట్రాక్టు ఉద్యోగులు గురించి చూస్తే, ఈ రాష్ట్రంలో ఉద్యోగస్తులు ఎక్కువగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. రెండు బడ్జెట్‌లు అయిపోయాయి మూడవ బడ్జెట్‌కు వచ్చాము. కాంట్రాక్టు ఉద్యోగులు దాదాపుగా 20,20,000మంది తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు. వాళ్లందరూ క్రమబద్ధీకరణ అవుతాదని ఎదురుచూస్తున్నారు. కానీ, ఈ రోజు ప్రభుత్వం మాట మార్చి ఒక జి.ఓను విడుదల చేసింది. ఆ జి.ఓ.లో మొత్తం 20,000 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారు, వారికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదని, రోస్టర్ పాయింట్ పాటించలేదని, పొరుగుసేవలలో ఉన్నారని చెప్పి, రకరకాల పద్ధతులలో సంఖ్యను తగ్గించడం సరైన పద్ధతి కాదు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి.

అదే విధంగా ఆరోగ్యానికి సంబంధించి ముఖ్యమంత్రిగారిని ఈ విషయంలో మెచ్చుకొంటున్నాము. గత బడ్జెట్‌లో ఉస్మానియాకు రూ.100కోట్లు, గాంధీకి రూ.100కోట్లు కేటాయించారు. ఇప్పుడు హైదరాబాద్ నలుమూలలా నాలుగు సూపర్‌స్పెషాలిటీ వైద్యశాలలను కడుతామని చెప్పారు. ఇది ఆచరణలోనికి వస్తే బాగుంటుంది. ప్రతి జిల్లాకి ఒక సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను నిర్మిస్తామని చెప్పారు. నియోజకవర్గాల్లో 100పడకల ఆసుపత్రిని నిర్మిస్తామన్నారు. మండలాల్లో 50పడకల వైద్యశాలలు నిర్మిస్తామన్నారు. కానీ, ఎక్కడా కూడా ఈ సదుపాయాలు లేవు. వైద్యం చాలా ఆగమ్యగోచరంగా ఉన్నది.

5.00 సా.

దీని మీద ప్రభుత్వం ఆలోచన చేయాలి. 104 వ్యాన్స్‌లో పని చేసే వారికి చాలా తక్కువ జీతం ఇస్తున్నారు. ఈరోజు ఒకతను నాకు మెసేజ్ పంపించాడు. వారికి ఐదు నెలల నుండి జీతాలు లేవని శాసనసభ సమావేశాలలో మాట్లాడమని మెసేజ్ పంపడం జరిగింది. 104లో పని చేసే వారికి రూ.3000 నుండి రూ.5000 మాత్రమే ఇస్తున్నారు. ఐదు నెలలుగా వారికి జీతాలు ఇవ్వక పోతే వారు ఎలా పని చేయగలుగుతారు.

వ్యవసాయానికి సంబంధించి చాలా ప్రధానమైంది. కరువు వచ్చింది. ఇంకొక వైపున బ్యాంకులలో అప్పుల రుణ మాఫీ ఏదైతే ఉందో దాని గురించి గత సమావేశంలో మేమందరం కూడా శాసనసభలో గట్టిగా అడిగాము. ఆ విషయమై మేమంతా సస్పెండై బయటకు వెళ్లాము. కనీసం గవర్నర్‌గారి ప్రసంగంలో దాని గురించి పొందుపరచకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కరువుతో అల్లాడుతున్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. 1600 మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి. వారిని ఆదుకోవడం కోసం ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి.

ఖాయిలా పడ్డ పరిశ్రమలను మరల తెరిపించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. విద్యకు సంబంధించి చాలా దారుణంగా ఉంది. మా తెలంగాణ యూనివర్సిటీలలో విసిలు, ప్రొఫెసర్లు, లెక్చరర్స్ లేరు. దేవరకొండ నియోజక వర్గంలో డిగ్రీ కాలేజి ఉంది. దానిలో సైన్స్ గ్రూప్ కొత్తగా ఏర్పాటు చేశారు. కాని పోస్టు మంజూరు చేయలేదు. బోటనీ, జువాలజీ సబ్జక్టుకు లెక్చరర్లు లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఆ విధంగా విద్యకు ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరం ఉంది. కేజీ టు పిజీ అన్నారు. దాని గురించి ఇంతవరకు అడ్రస్ లేకుండా ఉంది. దాని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఫీజు రీఇంబర్స్‌మెంట్ గురించి ఆలోచన చేసి విద్యార్థులను ఆదుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో సగానికి పైగా జనాభా కలిగిన బిసి కులాలకు సంబంధించిన బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలి. ఎస్‌సి, ఎస్‌టిలకు ఉన్న సబ్ ప్లాన్‌లాగానే వికలాంగులకు కూడా ఒక సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని

కోరుతున్నాను. ఎస్సి సబ్ప్లాన్కు కేటాయించిన నిధులలో రూ.5000 కోట్లు కేటాయిస్తే రూ.2000 కోట్లు కూడా ఖర్చు చేయని పరిస్థితి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో సామాజికన్యాయం గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

తెలంగాణలో ఇంటికొక ఉద్యోగమన్నారు. ప్రభుత్వం 1,07,740 ఖాళీలున్నాయని చెప్పారు. కాని మరల మాట మార్చి 56,000 మాత్రమే ఉన్నాయని అన్నారు. నిరుద్యోగులకు సంబంధించి ఉద్యోగాల నోటిఫికేషన్ వేసి నిరుద్యోగులను ఆదుకోవాలి. హైదరాబాదు గురించి మాట్లాడితే విశ్వ నగరం అంటున్నారు. విశ్వ నగరమంటే ఏమిటో మాకు అర్థం కావడం లేదు. ఎక్కడ చూసినా గుంటలు, ట్రాఫిక్ జామ్, చైన్ స్నాచింగ్లు, దొంగతనాలు రకరకాల పద్ధతులలో జరుగుతున్నాయి. కాని మనం మాత్రం మాటిమాటికి విశ్వ నగరమంటే అర్థం కాని పరిస్థితి ఉంది. వీటన్నిటి మీద గవర్నర్గారు మాట్లాడే సందర్భంలో స్పందించ లేదు. ప్రభుత్వం కూడా వీటి గురించి ఆలోచన చేసి గవర్నర్గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో నేను అడిగిన వాటిని గుర్తు పెట్టుకొని వాటి మీద స్పందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీఎస్. సంపత్ కుమార్ః అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్గారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రసంగం నిశితంగా పరిశీలించడం జరిగింది. ఇంతకుముందు రెండు సమావేశాలలో ప్రసంగించిన విధానంలో తేడా ఉంది. కాని దాదాపు రెండు దశాబ్దాలుగా రాజకీయ పరిజ్ఞానం ఉండి శాసనసభలో గవర్నర్గారు కాని అటు కేంద్రంలో రాజ్యసభ, లోక్సభలలో రాష్ట్రపతి ప్రసంగించిన విధానాన్ని చూస్తూ దీనిని చూస్తే నాకు ఆశ్చర్యం కలిగించింది. మూడవసారి గవర్నర్గారి ప్రసంగం చూస్తే నాకైతే ఆశ్చర్యాన్ని కలిగించింది. ఎందుకంటే అధికారంలోకి వచ్చిన పార్టీ ప్రధాన లక్ష్యం, కర్తవ్యం సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాలను అభ్యున్నతిలోకి తీసుకురావడం . వారిని ఉన్నత స్థాయికి తీసుకుపోవడంలో ప్రభుత్వం ముందుండవలసిన అవసరం ఉంది. ప్రసంగం ఆ వైపుగా సాగలేదు. ఆ వర్గాలను the main object of any Government should be the upliftment of weaker sections of the society. ఆ సొసైటీలోని ఆ వర్గాలను స్పృశించలేదు. ఆ వర్గాలను ఆకట్టుకోలేదేమో. వారికి స్వాంతన చేకూర్చడానికి ప్రయత్నం చేయలేదేమో గవర్నర్గారి ప్రసంగం అనే ఆవేదన నాకు కలిగింది. అలాగే మా పార్టీ తరపున మాట్లాడిన పెద్దలు కరువు, వ్యవసాయం గురించి మాట్లాడారు. It is a natural calamity. న్యాచురల్ కెలామిటీని కాదనడం లేదు. వాతావరణ పరిస్థితుల వల్ల, వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయం లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారిలో ఉన్న ఆక్రందనను నివారించడానికో లేదంటే అధిగమించడానికో ఉన్నటువంటి మిషనరీ ప్రభుత్వం దగ్గర ఉంటుంది కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం కరువు నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైతే అది నేచురల్ కెలామిటీ నుండి మ్యాన్ మేడ్ కెలామిటీగా పరిగణించవలసి వస్తుంది. ఎందుకంటే ఆ మిషన్ పూర్తిగా ప్రభుత్వం వద్ద ఉంది. ప్రభుత్వం కరువును అధిగమించలేక పోతే, కరువు నివారణ చర్యలు తీసుకోలేక పోతే ప్రభుత్వమే దానికి బాధ్యత వహించవలసి వస్తుంది. అప్పుడు దానిని గవర్నమెంట్ కెలామిటీగా భావించవలసి వస్తుంది. కాబట్టి ఆ వైపుగా అడుగులు పడవలసిన అవసరం ఉంది. దాని గురించి గవర్నర్గారు ఒక సూచన, సలహా ఇచ్చి ఉంటే బాగుండేది. ఇంతకుముందు ఎన్నో ప్రసంగాలలో చూశాము. గవర్నర్గారు పెద్ద మనిషిగా ప్రభుత్వం చేస్తున్న, ప్రతిపక్షం చేస్తున్న సభ్యుల ఆలోచన ప్రవర్తనను చూసి మంచిగా ఉంటే మెచ్చుకొని సలహాలు సూచనలు ఇస్తే బాగుండేది. అన్నీ మంచిగా ఉన్నాయని కాకుండా లోటుపాట్లను ఎత్తి చూపి ప్రభుత్వాన్ని సరైన పద్ధతిలో నడిపించవలసిన బాధ్యత ఉంది.

రాష్ట్రం విడిపోయిన తరువాత ప్రధానమైన సమస్యలలో ఖమ్మం, కోదాడ, అలంపూర్ నియోజకవర్గం, నిజామాబాద్లో రెండు మూడు నియోజకవర్గాలు తెలంగాణ రాష్ట్రబోర్డర్లో ఉన్నాయి. గవర్నర్గారికి, ముఖ్యమంత్రిగారికి అక్కడ చదివే పిల్లల స్థానికత విషయమై రిప్రజెంట్ చేశాము. కోదాడ, ఖమ్మంలో చదువుకునే పిల్లలు విద్య కోసం విజయవాడ వెళతారు. అలంపూర్ నియోజక వర్గం ప్రజలు కర్నూలు వెళతారు. స్కూల్ఎడ్యుకేషన్ ఒక రాష్ట్రంలో, కాలేజ్ఎడ్యుకేషన్ వేరే రాష్ట్రంలో చదువుతుంటారు. ఉన్నత విద్య వేరే రాష్ట్రాలలో చదువుతున్నారు. పదవ తరగతి ఎక్కడ చదివితే ఆ ఏరియాను స్థానికతగా భావిస్తున్నారు. కాని ఉద్యోగాల విషయంలో, ఉన్నత విద్య ఫీజు రీఇంబర్స్మెంట్ విషయంలో స్థానికతలో ఇబ్బంది వస్తుంది. ఆ విద్యార్థులు ఆ రాష్ట్రంలో చదివారని అక్కడ లోకల్ అవుతారా అంటే మీరు అక్కడ చదివారని, అక్కడి స్థానికత వర్తిస్తుందని, వారు మరల అక్కడికి వెళితే మీ అడ్రసు అక్కడుంది కాబట్టి మీరు ఈ రాష్ట్రానికి చెందినవారు కాదని అంటున్నారు. అలా బోర్డర్లో చదివే విద్యార్థులకు స్థానికత పెద్ద సమస్యగా తయారైంది. దాని గురించి గవర్నర్గారి ప్రసంగంలో ప్రస్తావిస్తారని అనుకున్నాను. కాని దాని గురించి ప్రస్తావించలేదు. ఆ విద్యార్థులంతా స్థానికత విషయమై చాలా ఇబ్బంది పడుతున్నారు. దీని గురించి పరిష్కరించాలని కోరుతున్నాను.

ఎస్‌సిల మైనారిటీల విషయం గురించి చాలామంది చెప్పారు. దాని గురించి మరల చెప్పను. దళితులకు మూడు ఎకరాలు భూమి విషయమై మ్యానిఫెస్టోలో పెట్టారు. మీరు అధికారంలోకి రావడానికి కారణం మీరు మ్యానిఫెస్టోలో పెట్టిన మూడెకరాల భూమి కూడా ఒక కారణం . మీ మ్యానిఫెస్టోలో పెట్టిన ఎన్నో ఆకర్షణీయ పథకాలు పెట్టడం వల్ల మీరు అటువైపు కూర్చున్నారు, మేము ఇటువైపు కూర్చోవడానికి కారణమైంది.

5.10 సా. అధ్యక్షా, ఆ మూడెకరాల భూమి గురించి మేనిఫెస్టోలో చూడమనండి. మా ప్రభుత్వం అని పదే పదే చప్పుకునే గవర్నర్ గారు, ఆయన ప్రభుత్వంలో ఉన్నటువంటి వారు, ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఏమి పెట్టారు, ఏమి చేశారు, ఏమి చేస్తామన్నారో ఒక్కసారి చూడండి. భూమి లేని ప్రతి నిరుపేద దళితునికి మూడెకరాల భూమి ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. దళితులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం నా నియోజకవర్గం. 119 నియోజకవర్గాలలో పేదవారు ఎక్కువగా ఉంది నా నియోజకవర్గంలోనే. అటువంటి నా నియోజకవర్గంలో నలుగురికి, మూడెకరాల చొప్పున 12 ఎకరాల భూమినిచ్చారు. ఈ విధంగా ఇస్తే ఎప్పటికి చేస్తారు? నా మనవుళ్లు పుట్టినా అది కాదు. కాబట్టి కొంచెం వేగంగా చర్యలు తీసుకోవాలి. దీని గురించి స్టాటిస్టిక్స్ చూపించవలసిన అవసరం ఉంది, ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పవలసిన అవసరం ఉంది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయానికి వస్తాను. సార్వత్రిక ఎన్నికల నుండీ, జరిగిన ప్రతి ఎన్నికల సమయంలో కూడా ఆ విషయం పెద్దఎత్తున ఉపయోగపడుతుంది, ఇది మీకు చాలా బాగా తెలుసు. ఎన్నికల కంటే ముందు కూడా ఆయనే గవర్నర్‌గా ఉన్నారు, ఇప్పుడు కూడా ఆయనే గవర్నర్‌గా ఉన్నారు. ఆయన కూడా చూస్తూనే ఉన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి మొన్న నాకు కూడా సంతోషం కలిగింది. ఎర్రవెల్లిలో ముఖ్యమంత్రి గారి వ్యవసాయ క్షేత్రం దగ్గర డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి ఓపెనింగ్ చేశారు. నేను కూడా టీవీలో చూశాను, పేపర్‌లో చూశాను. నా లాంటి పేద వాడికి అలాంటి ఇల్లు వస్తుందని సంతోషపడ్డాను. ముఖ్యమంత్రి గారు చాలా చక్కగా మాట్లాడారు. నాకు చాలా సంతోషం అనిపించింది. ఎంపిటీసి, ఎంపిపి మాట్లాడినట్లు గ్రామంలో నలభై ఇళ్లు ఇచ్చారు. కాని, నలభై వేల మంది వాటి కోసం ఆశిస్తున్నారు. ఇలా నలభై కట్టుకుంటే పోతే ఎప్పటికి పూర్తవుతుంది? ఎర్రవెల్లి చేసిన పుణ్యం ఏమిటి నా అలంపూర్ చేసిన పాపమేమిటి, అదే విధంగా మిగిలిన నియోజకవర్గాలు చేసిన పాపమేమిటని అని అడుగుతున్నాను. దాని గురించి గవర్నర్ గారు ప్రస్తావించలేదు. అక్కడ కట్టినట్లే అన్ని చోట్ల కడతాము అని చెబితే సంతోషించేవాడిని. ఒక్క జిల్లాలో కూడా ల్యాండ్ అక్విజిషన్, లబ్ధిదారుల ఎంపిక జరగలేదు. అటువైపు నుండి అడుగులు పడుతున్నాయి. మరొక రోజైనా ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు వస్తాయని చెప్పి ఉంటే బాగుండేది. గౌరవ ముఖ్యమంత్రి గారు, పెద్దలు అటువైపు నుండి వచ్చిన వారు, నక్సల్స్ ఎజెండానే మా ఎజెండా అని అధికారంలోకి వచ్చి, పౌర హక్కులను ఏ రకంగా కాలరాస్తున్నాయనే విషయం గవర్నర్ గారు చెప్పనందుకు చింతిస్తున్నాను. అలా చెప్పి ఉంటే బాగుండేది.

నిరుద్యోగలకు ఉద్యోగావకాశల గురించి నేను ఉదయం మాట్లాడాను. ఆ విషయం గురించి ఒక్క పేరా గాని, ఒక్క లైన్ గాని గవర్నర్ గారు చెప్పలేదు. గవర్నర్ గారు యూనివర్శిటీలకు ఛాన్సలర్‌గా ఉన్నారు. ఛాన్సలర్‌గా ఉన్నప్పటికీ వీసిలను నియమించలేదు. రిక్రూట్‌మెంట్ లేదు, విద్యార్థులు రోడ్లపాలవుతున్నారు, నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ విషయాలు గవర్నర్ గారి ప్రసంగంలో ఉంటే సంతోషించేవాడిని. కోట్ల రూపాయలు వెచ్చించి బిల్డింగ్స్ కడతామంటున్నారు, మంచిదే. సెక్రటేరియేట్, అసెంబ్లీ అన్నీ మారుస్తామంటున్నారు. మంచిగా ఉన్న భవనాలను తీసివేసి కోట్ల రూపాయలు వెచ్చించడం సరైనది కాదు. క్యాంప్ ఆఫీసుకు మళ్లీ ..... అని ఏదో అంటున్నారు. మా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ఎప్పుడు కూలిపోతుందో తెలియక ఉద్యోగులు బిక్కు బిక్కుమంటూ ఉన్నారు. అటువంటి వాటి నిర్మాణాలు చేపడితే బాగుంటుంది. అన్ని హంగులూ ఉన్న బిల్డింగ్స్‌ని కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారు కాని శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్స్ గురించి గవర్నర్ ప్రసంగంలో చెప్పి ఉంటే బాగుండేది. భారతదేశంలో ఎక్కడా జరగని సంఘటన మన రాష్ట్రంలో జరిగింది. సెంట్రల్ యూనివర్శిటీలో రోహిత్ వేముల ఆత్మహత్య జరిగింది. గవర్నర్ గారు, మనం కూడా సాక్షులమే. ఆ విషయం గురించి గవర్నర్ ప్రసంగంలో చెప్పి ఉంటే బాగుండేది. టీఆర్ఎస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న జితేందర్ రెడ్డి గారు పార్లమెంట్ సాక్షిగా చెప్పారు. బండారు దత్తాత్రేయ గారు నిందితుడని కేసు బుక్ అయి, బండారు దత్తాత్రేయను అరెస్ట్ చేయాలని మా ముఖ్యమంత్రి గారిని ఆదేశించారని జితేందర్ రెడ్డి గారు పార్లమెంట్‌లో అన్నారు. ముఖ్యమంత్రి గారిని ఆదేశించినట్లయితే ఎందుకు ఇంతవరకూ వారిని అరెస్ట్ చేయలేదని అడుగుతున్నాను. ఆ వర్గాల్లో ఇంతవరకూ ఎందుకు నమ్మకం కలిగించలేదు. కేస్ బుక్ అయినా అరెస్ట్ చేయకపోవడం ఎంతవరకూ సమంజసం? పక్షపాతం ఉందేమోనని అనుమానం వస్తుంది. గవర్నర్ గారిని, అటు మైపు ఆయన రాసి ఇచ్చింది చదవమంటారు, ఇటు మైపు ఈయన రాసిచ్చింది చదవమంటారు.

అవి అసత్యాలు, అర్థ సత్యాలో అర్థమవ్వవు. నాకు ఒక అనుమానం ఉంది. గవర్నర్ గారు, ఏ మాత్రం సమయం దొరికినా సతీసమేతంగా పుణ్యక్షేత్రాలకు వెళ్తుంటారు. పొర్లుదండాలు పెట్టి దేవుడికి మొక్కుతుంటారు. అటు ఆ ప్రభుత్వం, ఇటు ఈ ప్రభుత్వం నాచేత అసత్యాలు, అబద్ధాలు చదివిస్తున్నారు, అనైతిక పనులు చేయిస్తున్నారు నన్ను క్షమించు భగవంతుడా అని మొక్కుకుంటున్నారేమోనని నాకు అనుమానం కలుగుతుంది. గవర్నర్ ప్రసంగంలోని మొదటి వర్డ్ ఏమిటంటే, రాష్ట్రం గురించి చాలా గొప్పగా చెబుతూ, తెలంగాణ ప్రజల అవసరాలను, ఆకాంక్షలను తీర్చడానికి, దృడత్వాన్ని, స్థిరత్వాన్ని, నిబద్ధతను కనబరిచిందని అన్నారు, ఏమిటధ్యక్షా? దృడత్వం, స్థిరత్వం ఏమిటధ్యక్షా? పార్టీనిని వ్యవస్థను మీ సొంత బలాన్ని .......

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again tomorrow at 10.00 AM.

(The House then adjourned at 5.18 PM., to meet tomorrow again i.e., on Sunday, the 13th March, 2016 at 10.00 AM)

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**